RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers



## సరికొత్త చరిత్ర లిఖించిన ప్రధాని నరేంద్ర మోడీ



న్యూఢిల్లీ, న్యూఢిల్లీ అత్యధిక కాలం ఎన్నికైన ప్రధానిగా పదవిలో కొనసాగిన రికార్డు. 4,399 రోజుల పాటు పీఎంగా కొనసాగిన మోడీ. అంతకు ముందు నెహ్రూ పేరిట ఉన్న రికార్డు. నెహ్రూ రికార్డును తిరగరాసిన నరేంద్ర మోడీ.2014 మే 26న ఆయన తొలిసారిగా ప్రధానమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. అప్పటి నుంచి నిరంతరాయంగా ప్రజలచే ఎన్నుకోబడిన ప్రధానిగా అత్యధిక కాలం పనిచేసిన వ్యక్తిగా నిలిచారు.జూన్ 10, 2026 నాటికి మోదీ నిరంతరాయంగా 4,399 రోజులు పదవిలో కొనసాగి, దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న రికార్డును అధిగమించారు.ఎన్నుకోబడిన ప్రధానుల వరుస పదవీకాలం పరంగా, నెహ్రూ 4,398 రోజులు, ఇందిరా గాంధీ 4,077 రోజులు తర్వాతి స్థానాల్లో ఉన్నారు.

## సరైన సమయంలో సరైన నాయకుడు మోదీ: చంద్రబాబు ప్రశంసలు

న్యూఢిల్లీలో జరిగిన ఎన్డీయే భాగస్వామ్య పక్షాల సమావేశంలో పాల్గొన్న చంద్రబాబు
సరైన సమయంలో, సరైన స్థానంలో దేశానికి మోదీ సరైన నాయకుడని వ్యాఖ్య
అధికారం కోసం కాకుండా, దేశ ప్రయోజనాల కోసమే ఎన్డీయే ఏర్పడిందని స్పష్టం
ప్రపంచ సవాళ్ల మధ్య కూడా దేశ ఆర్థిక వ్యవస్థకు మోదీ స్థిరత్వం తెచ్చారని ప్రశంస
మోదీ నాయకత్వంలోనే 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యం సాధ్యమని ధీమా

న్యూఢిల్లీలో బుధవారం జరిగిన ఎన్డీయే భాగస్వామ్య పక్షాల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రశంసల వర్షం కురిపించారు. "సరైన సమయంలో, సరైన స్థానంలో దేశానికి లభించిన సరైన నాయకుడు నరేంద్ర మోదీ" అని చంద్రబాబు అభివర్ణించారు. ప్రధానిగా మోదీ 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని, ఆయనకు కృతజ్ఞతా తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రధాని మోదీ ఎల్లప్పుడూ 'నేషన్ ఫస్ట్' అనే నినాదంతో పనిచేస్తారని చంద్రబాబు కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలు, ఆర్థిక మందగమనం వంటి అనేక సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ, మోదీ తన సమర్థవంతమైన పాలనతో దేశ ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వాన్ని చేకూర్చారని గుర్తుచేశారు. ఆయన నాయకత్వ పటిమ వల్లే భారత్‌లో ద్రవ్యోల్బణం అదుపులో ఉందని తెలిపారు. మోదీ ఎన్నడూ అలసిపోరని, నిత్యం ఉత్సాహంగా ఉంటూ అందరిలోనూ స్ఫూర్తిని నింపుతారని ప్రశంసించారు.సాధారణంగా రాజకీయ కూటములు ఎన్నికల కోసమే ఏర్పడతాయని, కానీ ఎన్డీయే మాత్రం దేశం కోసం ఆవిర్భవించిన కూటమి అని చంద్రబాబు స్పష్టం చేశారు. కేవలం అధికారం కోసం కాకుండా దేశ ప్రయోజనాల పరమావధిగా ఎన్డీయే ప్రయాణం సాగుతోందని, వివిధ రాష్ట్రాల్లో ఈ కూటమి సాధిస్తున్న విజయాలే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలోనే 2047 నాటికి 'వికసిత్ భారత్' నిర్మాణం సాధ్యమవుతుందన్న ధీమా వ్యక్తం చేశారు.

# భారత్ ఫ్యూచర్ సిటీలో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (FCDA) భవనాన్ని ప్రారంభించిన రేవంత్ రెడ్డి



హాజరైన శాసన సభ స్పీకర్ ప్రసాద్ కుమార్,డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్,ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, వీర్లపల్లి శంకర్,నవీన్ యాదవ్,మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ ,రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి.

లోగో,వెబ్సైట్ ను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఎఫ్‌సీడీఏ కార్యాలయంలో తన ఛాంబర్ లో ఫ్యూచర్ సిటీ పరిధిలోని ప్రాంతాలకు మాస్టర్ ప్లాన్ రూపొందించడానికి ఎంపికైన కన్సల్టెంట్ సంస్థ ప్రతినిధులకు లెటర్ ఆఫ్ అవార్డు ను అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఫ్యూచర్ సిటి పరిధిలోకి కొన్ని గ్రామాలు తీసుకువస్తు సభా వేదికపైన సంతకం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఫ్యూచర్ సిటీ లో సీఎం రేవంత్ రెడ్డి గారి స్పీచ్ పాయింట్స్..

రేపటి భవిష్యత్తుకు ఈనాడే పునాదులు వేసి ప్రపంచానికి అద్భుతమైన నగరాన్ని అందించబోతున్నాం.

హైదరాబాద్ నగరానికి గొప్ప చరిత్ర ఉంది..

200 యేళ్ల క్రితం హైదరాబాద్ ను విస్తరించడం వల్ల సికింద్రాబాద్ తో కలిసి జంట నగరాలుగా విలసిల్లుతున్నాయి..

రాష్ట్రానికి 60 శాతం ఆదాయం ఇక్కడి నుంచి వస్తోంది..

బంగారానికి కంటే రంగారెడ్డి జిల్లా భూములకు విలువ ఎక్కువ ..

1908 లో తుఫాన్ వచ్చి వేలాది మంది ప్రాణాలు కోల్పోతే ఆ నాటి నిజాం నవాబు మూసీ నది పైన నిర్మాణాలు చేశారు..

సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతంలో యుద్ధ సామాగ్రిని ఉంచడం వల్ల శత్రు దుర్భేధ్యంగా మారింది..

ఆ నాటి పాలకులు సైబరాబాద్ ను నిర్మించి గొప్ప నగరాన్ని ప్రపంచానికి అందించారు..

హైటెక్ సిటీ, అవుటర్ రింగ్ రోడ్డు, అంతర్జాతీయ విమానాశ్రయం ,జీనోమ్ వ్యాలీ లాంటివి వద్దే వద్దన్నారు.

ఆ నాడు కూడా అనేక కుట్రలు , కుతంత్రాలు చేశారు.

మూసీలో మురికి కంటే ఎక్కువ విషాన్ని చిమ్మారు.

ఆ నాటి పాలకులు హైటెక్ సీటీ, అవుటర్ రింగ్, అంతర్జాతీయ ఎయిర్ పోర్టు , జీనోమ్ వ్యాలీ లాంటి తీసుకురాకపోతే ఈ నాడు 10 లక్షల మంది కి ఉపాధి లభించేదా.. ?

రావణాసురుడు, శుక్రాచార్యుడు, మారీచుడు, సుభావుడు లా ఆ నాడు అడ్డుకునే ప్రయత్నం చేశారు..

ఇప్పుడు శుక్రాచార్యుడు ఫామ్ హౌస్ లో ఉండి మారీచుడు, సుభావుడిని పంపించాడు..

భారత్ ఫ్యూచర్ సిటీ ని రద్దు చేస్తామని పెద్ద రాక్షసుడు, చిన్న రాక్షసులు అంటున్నారు..

ప్రపంచానికి ఒక దిక్సూచి గా ఫ్యూచర్ సిటీని గొప్ప నగరంగా తీర్చిద్దాలన్న సంకల్పంతో ప్రభుత్వం ఉంది..

కళ్లలో నిప్పులు పోసుకుని, కడుపులో విషం నిప్పు కొని అమెరికాలో కూడా ఫ్యూచర్ సిటీ ని రద్దు చేస్తామంటున్నారు..

వాళ్లని తెలంగాణ ప్రజలు తిరస్కరించారు..వాళ్లకు గతమే తప్ప భవిష్యత్తు లేదు..

ఫ్యూచర్ సిటీ ని రద్దు చేస్తామంటే వచ్చే సారి ప్రతి పక్ష హోదా కూడా రాదు..

ఈ ప్రాంత ప్రజలు బండకేసి కొడతారు..

సరిగా 150 రోజుల్లో ఫ్యూచర్ సిటీ అథారిటీ డెవలప్మెంట్ కార్యాలయాన్ని ప్రారంభించుకున్నాం..

2034 నాటికి వన్ ట్రిలియన్ డాలర్ల ఎకానమీకి భారత్ ఫ్యూచర్ సిటీ కీలకం కావాలి..

తొలకరి వర్షం పడితేనే హైదరాబాద్ లో రోడ్డులు ఎక్కడిక్కడ స్తంభించిపోయాయి..

కిలోమీటర్ దూరానికి రెండు నుంచి నాలుగు గంటల పట్టింది..

100 కోట్ల కు ఎకరం అమ్మినమని జబ్బలు చర్చుకున్న వాళ్లు నిన్నటి వరదలకు సమాధానం చెప్పాలి..

ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని, కుంటలను చెరపట్టడం వల్లనే చెరువుల్లో ఉండాల్సిన నీళ్లు కాలనీలు, బస్తీలకు వచ్చాయి.

ప్రభుత్వ భూములు, చెరువులను , కుంటలను ఆక్రమించుకున్న వారి కట్టడాలను నిర్ధాక్ష్యణంగా కూలుస్తున్నాం..

మేం ఎవరైనా ఇంచు భూమైనా తీసుకున్నామా..? ఆక్రమణలను తొలగించి చెరువులను పునరుద్దరిస్తున్నాం..

లేక్ ఎకనామీ ని తయారు చేస్తున్నాం..

మహిళా సంఘాలు వ్యాపారం చేసుకునేలా చేస్తున్నాం..

రాజేంద్రనగర్ లో చెరువు ఆక్రమణలను తొలగించి పునరుద్దరించాం..

కూకట్ పల్లి నల్ల చెరువు, అంబర్ పేట లో బతుకమ్మ కుంట ను పునరుద్దించాం..

బీఆర్ఎస్ నాయకుడు ఎడ్ల సుధాకర్ రెడ్డి బతుకమ్మ కుంటను ఆక్రమించి హెలికాప్టర్ లో పూలు చల్లాడని గత ప్రభుత్వం ఆయనకు రాసి ఇచ్చింది..

బతుకమ్మ కుంటను దుర్మార్గులు చెరపడితే వాళ్ల పని పట్టి పునరుద్దించాం..

గండి పేట, హిమాయత్ సాగర్ ను గొప్ప వ్యక్తులు ఆక్రమిస్తే వాళ్లను ఖాళీచేయించదానికి ప్రయత్నం చేస్తున్నాం..

ముంబయి లో వర్షం వస్తే జనం బయటకు రాని పరిస్థితి ఉంది.

చెన్నైలో వర్షం వస్తే పడవల్లో తిరుగుతున్నారు..

కొల్ కత్తాలో శాంతిభద్రతలు లేవు..

బెంగళూరులో ట్రాఫిక్ జాంలు ఉన్నాయి..

హైదరాబాద్ లో కబ్జాకోరుల పనిపడుతున్నాం,

ప్రపంచం మన వైపు చూస్తుంది..

జూన్ 10, 2026 న తేదీన సువర్ణ అధ్యాయాన్ని సృష్టించాం..

గ్రీన్ ఫార్మా, జీసీసీ, ఐటీ కంపెనీలు లతో పాటు ప్రపంచంలోని ప్రసిద్ధి గాంచిన 500 పెద్ద కంపెనీలను ఫ్యూచర్ సిటీకి రప్పించబోతున్నాం..

మరో గ్లోబల్ సమ్మిట్ పెట్టి ప్రపంచ దేశాలను ఇక్కడికి రప్పించాం..

ఫ్యూచర్ సిటీలో కొన్ని గ్రామాలను ఈ రోజు కలిపాం..

ఫ్యూచర్ సిటీ ని ప్రపంచానికి గొప్ప నగరంగా రాణిస్తుందనడంలో అనుమానం లేదు..

అడ్డుపడిన వాళ్లను అడ్డంగా తొక్కుకుంటు ఈ ప్రాంతం వాళ్లే వెళ్తారు..

ఈ నగరాన్ని ఇక్కడి వాళ్లే కాపాడుకుంటారు..

ప్రపంచానికి దిక్సూచి గా ఈ ప్రాంతం ఉంటుంది..

కాలుష్య రహిత గొప్పనగరంగా తీర్చిదిద్దతాం.

వీలైనప్పుడల్లా ఫ్యూచర్ సిటీ అథారిటీ కార్యాలయానికి వస్తాను..

డీప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు వారానికోసారి ఇక్కడికి వస్తారు..

## దేశ చరిత్రలో మహిళా సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం కొత్త దిశ నిర్దేశించింది – మంత్రి పొన్నం ప్రభాకర్



**పెద్దపల్లి, జూన్ 10, ప్రజాబలం ప్రతినిధి:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా దేశానికే ఆదర్శంగా నిలిచే కార్యక్రమాలను అమలు చేస్తోందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడమే కాకుండా, వారిని ఆర్టీసీ బస్సుల యజమానులుగా తీర్చిదిద్దిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనని మంత్రి పేర్కొన్నారు. మహిళా శక్తి పథకం కింద మండల మహిళా సమాఖ్యలు తమ సొంత నిధులైన రూ.199.08 కోట్ల పెట్టుబడితో 553 బస్సులను కొనుగోలు చేసి సంస్థకు అద్దెకు ఇవ్వడం మహిళల ఆర్థిక స్వావలంబనకు, సమిష్టి శక్తికి ప్రతీకగా నిలిచిందన్నారు. ఒకప్పుడు రుణాల కోసం ఎదురుచూసిన స్వయం సహాయక సంఘాల మహిళలు నేడు ఆస్తుల యజమానులుగా, పెట్టుబడిదారులుగా ఎదగడం తెలంగాణ ప్రభుత్వ మహిళా సాధికారత విధానాలకు నిదర్శనమని మంత్రి తెలిపారు. ఒక్కో బస్సుకు నెలకు రూ.69,468 అద్దె లభిస్తుండగా, మొత్తం 553 బస్సుల ద్వారా ప్రతి నెల రూ.3.84 కోట్ల ఆదాయం మహిళా సమాఖ్యలకు అందుతోందన్నారు. ఇప్పటివరకు రూ.20.34 కోట్ల అద్దె ఆదాయం మహిళా సంఘాలకు చేరడం ఈ పథకం విజయాన్ని స్పష్టంగా చాటుతోందని చెప్పారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మహిళా సమాఖ్యలకు మొత్తం 61 బస్సులు కేటాయించబడినట్లు మంత్రి తెలిపారు. ఇందులో కరీంనగర్ జిల్లాకు 16, రాజన్న సిరిసిల్ల జిల్లాకు 12, పెద్దపల్లి జిల్లాకు 15, జగిత్యాల జిల్లాకు 18 బస్సులు కేటాయించామని చెప్పారు. దీంతో ఆయా జిల్లాల్లో బస్సుల కొరత తగ్గి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందడంతో పాటు మహిళా సంఘాలు స్థిరమైన ఆదాయ వనరును పొందనున్నాయని మంత్రి తెలిపారు. మహిళలను లబ్ధిదారుల నుంచి యజమానులుగా, భాగస్వాములుగా తీర్చిదిద్దడం తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం. మహిళా శక్తి పథకం ఆ దిశగా దేశానికే ఆదర్శంగా నిలిచే విప్లవాత్మక కార్యక్రమం అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

## భారీ మూల్యం తప్పదన్న డొనాల్డ్: ఇరాన్‌కు ట్రంప్ తీవ్ర హెచ్చరిక

అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసారి పరాకాష్టకు చేరాయి. చర్చల ప్రక్రియలో ఇరాన్ జాప్యం వహిస్తే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా హెచ్చరించారు. "మిడిల్ ఈస్ట్ రౌడీ చనిపోయాడు" అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సంచలనం సృష్టిస్తున్నాయి. ఇరాన్‌లోని మౌలిక సదుపాయాలపై మరిన్ని దాడులు చేసే అవకాశం ఉందని సంకేతాలను ఆయన ఇచ్చారు.

బుధవారం 'ట్రూత్ సోషల్' వేదికగా స్పందించిన ట్రంప్, "ఇరాన్ సైన్యం ప్రస్తుతం తీవ్ర అస్తవ్యస్త స్థితిలో ఉంది. వారి నౌకాదళం, వాయుసేనలు దాదాపుగా ఉనికి కోల్పోయాయి. చర్చలకు రావడంలో వారు ఇప్పటికే చాలా ఆలస్యం చేశారు, ఇప్పుడు దానికి తగిన ప్రతిఫలం అనుభవించక తప్పదు" అని పేర్కొన్నారు.

అమెరికాకు చెందిన ఏహెచ్-64 అపాచీ హెలికాప్టర్‌ను కూల్చివేసిన ఘటన తర్వాత ఈ ఘర్షణ వాతావరణం నెలకొంది. దీనికి ప్రతిచర్యగా, మంగళవారం హోర్ముజ్ జలసంధి సమీపంలోని ఇరాన్ వాయు రక్షణ వ్యవస్థలు, రాడార్ కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని అమెరికా దళాలు దాడులు నిర్వహించాయి. ఇది కేవలం ఆత్మరక్షణ కోసం చేపట్టిన చర్యేనని యూఎస్ సెంట్రల్ కమాండ్ స్పష్టం చేసింది. హెలికాప్టర్‌లోని ఇద్దరు సిబ్బందిని సురక్షితంగా రక్షించినట్లు వెల్లడించింది.

అయితే, తమ డ్రోన్‌ను అమెరికా హెలికాప్టర్ ఢీకొట్టడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఇరాన్ వాదిస్తోంది. ఇందుకు ప్రతీకారంగా బహ్రెయిన్, జోర్డాన్, కువైట్‌లలోని అమెరికా సైనిక స్థావరాలపై క్షిపణి దాడులు చేసినట్లు ఇరాన్ ప్రకటించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఇరాన్ అణు, సైనిక కేంద్రాలపై అమెరికా-ఇజ్రాయెల్ దళాలు దాడులు చేసినప్పటి నుంచి ఈ వివాదం కొనసాగుతోంది. తాజా పరిణామాల ప్రభావంతో అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు పెరగగా, స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలను చవిచూశాయి.

ప్రజాబలం

11 జూన్ 2026 గురువారం

# మోదీజీ వర్ధిల్లు నూరేళ్లు:

## రైతు గుండెల్లో ‘ఎల్ నినో’ వణుకు..

ఈ వేసవిలో ఒకే ఆకాశం వైపు చూసే రెండు వేర్వేరు నగరాలు భిన్నమైన విధిని ఎదుర్కోబోతున్నాయి. ఒక నగరం చుక్క వర్షం కోసం అల్లాడిపోతుంటే, మరో నగరం జలమయమైపోనుంది. పసిఫిక్ మహాసముద్రంలో వేగంగా బలపడుతున్న ‘ఎల్ నినో’ విపత్తు ప్రపంచ వాతావరణాన్ని పూర్తిగా మార్చేస్తోందని అంతర్జాతీయ వాతావరణ సంస్థ సంచలన హెచ్చరికలు జారీ చేసింది.ప్రపంచ వాతావరణ గమనాన్ని శాసించే పసిఫిక్ మహాసముద్రం ప్రస్తుతం తీవ్రమైన ఉష్ణోగ్రతతో రగిలిపోతోంది. దీనినే శాస్త్రవేత్తలు ‘ఎల్ నినో’ లేదా ‘ఎన్సో’ ఉష్ణ దశగా పిలుస్తారు. పసిఫిక్ మధ్య, తూర్పు ప్రాంతాల్లో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరుగుతున్నాయి. ఈ వేడి కారణంగా వర్షాన్ని మోసుకెళ్లే గాలుల దిశ మారిపోతుంది. ఫలితంగా కొన్ని ప్రాంతాల నుంచి మేఘాలు పూర్తిగా దూరమైపోతుంటే, మరికొన్ని ప్రాంతాలపైనే కేంద్రీకృతమై ముంచెత్తుతున్నాయి. ‘నినో 3.4 ఇండెక్స్’ ప్రకారం ఉష్ణోగ్రత 0.5 డిగ్రీల సెల్సియస్ దాటితేనే ప్రమాదకరం. అయితే ఈ ఏడాది జూన్ నుంచి ఆగస్టు మధ్య ఇది ఏకంగా 1.8 డిగ్రీల సెల్సియస్‌కు చేరుకోనుండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.భారతదేశం ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో తీవ్రమైన పొడి వాతావరణాన్ని, కరవు పరిస్థితులను ఎదుర్కోబోతోంది. భారత వాతావరణ శాఖ ( సమాచారంతో కూడిన అంతర్జాతీయ నివేదికల ప్రకారం.. ఈసారి దేశంలో సాధారణం కంటే చాలా తక్కువగా, అంటే కేవలం 90 శాతం మాత్రమే రుతుపవన వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందిముఖ్యంగా తెలుగు రాష్ట్రాల రాజధాని హైదరాబాద్‌తో పాటు దేశ రాజధాని ఢిల్లీ, ముంబై, బెంగళూరు వంటి మహానగరాల్లో వర్షాలు ముఖం చాటేయనున్నాయి. కేవలం ఈశాన్య భారత ప్రాంతాలు మాత్రమే ఈ ముప్పు నుంచి కొంతవరకు తప్పించుకోగలవని అంచనా. కేవలం భారత్‌లోనే కాదు.. ఆఫ్రికాలోని అడిస్ అబాబా, లాగోస్, బ్రెజిల్‌లోని రెసిఫే, ఆస్ట్రేలియాలోని సిడ్నీ, మెల్‌బోర్న్ నగరాలు కూడా చుక్క వాన కోసం ఎదురుచూడక తప్పని పరిస్థితి నెలకొంది.ఎల్ నినో అంటే ప్రపంచవ్యాప్తంగా వర్షాలు ఆగిపోవడం కాదు.. వర్షం పడే ప్రాంతాలు మారిపోవడం. భూమిపై ఒకవైపు కరవు తాండవిస్తుంటే, మరోవైపు కొన్ని నగరాలు జలదిగ్బంధంలో చిక్కుకోనున్నాయి. సాధారణంగా అత్యంత పొడిగా ఉండే ఈక్వెడార్ తీర ప్రాంతాల్లో ఈసారి భారీ వర్షాలు కురవనున్నాయి. అలాగే దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్, హరారే వంటి నగరాల్లో శీతాకాలంలో ఊహించని రీతిలో రికార్డు స్థాయి కుండపోత వర్షాలు పడతాయని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.“ఎల్ నినో ప్రభావం కేవలం పసిఫిక్ సముద్రానికే పరిమితం కాదు. ఇది ప్రపంచవ్యాప్తంగా కోట్ల మంది ప్రజల ఆహార భద్రతను, తాగునీటి లభ్యతను, జీవనోపాధిని దెబ్బతీస్తుంది” అని అంతర్జాతీయ వాతావరణ సంస్థ సెక్రటరీ జనరల్ సెలెస్టే సౌలో స్పష్టం చేశారు. రాబోయే మూడు నెలలు ప్రపంచంలోని వివిధ నగరాలకు అత్యంత కీలకమైనవి. ప్రభుత్వాలు ఇప్పటి నుంచే నీటి సంరక్షణ, కరవు నివారణ చర్యలు చేపట్టకపోతే తీవ్ర ఇబ్బందులు తప్పవు.నైరుతి రుతుపవనాలు పశ్చిమ తీరం వెంబడి, అంతర్గత ద్వీపకల్పంలోకి చకచకా అడుగులు వేస్తున్నాయి. ఇప్పటికే గోవా మొత్తాన్ని చుట్టేసిన ఈ పవనాలు.. కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాలకు విస్తరించాయి. తమిళనాడులోని మెజారిటీ ప్రాంతాలతో పాటు ఈశాన్య రాష్ట్రాలైన మిజోరాం, మణిపూర్‌లలో కూడా ఇవి ప్రవేశించాయి. భారత వాతావరణ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. రుతుపవనాల ఉత్తర పరిమితి ప్రస్తుతం మహారాష్ట్రలోని దేవ్‌గఢ్, కర్ణాటకలోని కొప్పల్, ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం మీదుగా చెన్నై, ఐజ్వాల్ వరకు సాగుతోంది. రాబోయే రెండు మూడు రోజుల్లో మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని మరికొన్ని ప్రాంతాలకు ఇవి పూర్తిగా విస్తరించడానికి వాతావరణం ఎంతగానో అనుకూలంగా ఉంది. ప్రస్తుతం మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల మీదుగా దట్టమైన కారుమేఘాలు కమ్ముకున్నాయి. ఈ ప్రాంతాల్లో రుతుపవనాలు మరింత ముందుకు సాగడానికి ఇవి స్పష్టమైన సంకేతాలు ఇస్తున్నాయి. భానుడి భగభగలకు అల్లాడిన భూమి, ఈ మేఘాల రాకతో చల్లబడనుంది. తెలుగు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో ముందస్తు వర్షాలు కూడా మొదలయ్యాయి.రుతుపవనాల రాక సంతోషాన్నిస్తున్నప్పటికీ, అంతర్జాతీయ వాతావరణ సూచీలు ఇస్తున్న సంకేతాలు శాస్త్రవేత్తలను, వ్యవసాయ రంగ నిపుణులను కలవరపెడుతున్నాయి. పసిఫిక్ మహాసముద్రంలో ఎల్ నినో పరిస్థితులు రోజురోజుకూ బలపడుతున్నట్లు అంతర్జాతీయ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఎల్ నినో ప్రభావం గనుక పెరిగితే, అది రుతుపవనాల తీవ్రతను తగ్గించి, దేశంలో వర్షపాతాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉంది. ఎల్ నినో కాలంలో రుతుపవనాలు సకాలంలో వచ్చినప్పటికీ, మధ్యలో సుదీర్ఘ పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంటుంది. ఇది విత్తనాలు వేసి ఆశగా ఎదురుచూసే రైతులకు పెద్ద శాపంగా మారుతుంది. ముఖ్యంగా వర్షాధార పంటలపై ఆధారపడే మెజారిటీ భారతీయ వ్యవసాయ రంగానికి ఇది గండంగా మారే అవకాశం ఉంది.రుతుపవనాల ముందడుగు ప్రస్తుతానికి ఊరటనిస్తున్నా, ముంచుకొస్తున్న ఎల్ నినో ముప్పును తక్కువగా అంచనా వేయలేం. రాబోయే రోజుల్లో వర్షాల విస్తరణ, వాటి తీవ్రతను బట్టే ఈ ఏడాది దేశ వ్యవసాయ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. రైతాంగం వాతావరణ శాఖ సూచనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ, తదనుగుణంగా పంటల ప్రణాళికలు సిద్ధం చేసుకోవడం అత్యంత అవసరం

### నెహ్రూ రికార్డును బద్దలు కొట్టిన మోదీ!

### కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

### కరీంనగర్ భారత్ లో అత్యధిక కాలం ప్రధానిగా కొనసాగుతున్న మోదీ2047 వరకు మోదీయే ప్రధానిగా కొనసాగుతారు

### ప్రపంచంలోనే భారత్ ను విశ్వగురు స్థానంలో నిలబెట్టడం ఖాయం.

### మీనాక్షి నటరాజన్ వ్యవహారం ఎన్నికల కమిషన్ పరిధిలోనిది.

### కరీంనగర్ మీడియాతో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి.



మోదీ ఆయురారోగ్యాలతో నూరేళ్లు జీవించాలంటూ ప్రత్యేక పూజలు నిర్వహించిన కేంద్ర మంత్రి. ప్రదాన మంత్రి నరేంద్రమోదీ రాబోయే 2047 సంవత్సరం వరకు భారత ప్రధానమంత్రిగా కొనసాగుతారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ప్రపంచంలోనే భారత్ ను విశ్వగురు స్థానంలో నిలబెట్టే వరకు మోదీ విశ్రమించబోరని చెప్పారు. భారత ప్రధానిగా 4398 రోజులు పూర్తి చేసుకుని పండిట్ జవహార్ లాల్ నెహ్రూ రికార్డును మోదీ బద్దలు కొట్టిన సందర్భాన్ని పురస్కరించుకుని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లోని శ్రీమహాశక్తి ఆలయంలో స్థానిక బీజేపీ నేతలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మోదీ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని, అభివృద్ధిలో భారత్ ను ప్రపంచంలోనే నెంబర్ వన్ దేశంగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా క్రుషి చేస్తున్న మోదీకి భగవంతుడి ఆశీస్సులు అందించాలని కోరుతూ బండి సంజయ్ ఈ పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, స్థానిక బీజేపీ కార్పొరేటర్లతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ. ‘దేశ ప్రధానిగా 4,398 రోజులు ప్రధానిగా పూర్తి చేసుకుని జవహార్ లాల్ నెహ్రూ రికార్డును బద్దలు కొట్టి అత్యధిక కాలం ప్రధానిగా చేసిన మహానుభావుడు నరేంద్రమోదీ. ఈ నేపథ్యంలో నాతోపాటు ఎంతో మంది దేశవ్యాప్తంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. నెహ్రూ పాలనలో అవినీతి, అరాచకాలు, అస్తవ్యస్త, బంధుప్రీతి పాలన కొనసాగింది. కానీ మోదీ పాలనలో అందుకు భిన్నంగా అవినీతి, బంధుప్రీతికి తావు లేకుండా నిజాయితీ, నిబద్దతతో పాలనను కొనసాగిస్తున్నారని కొనియాడారు. మోదీ 12 ఏళ్ల పాలనలో దేశంలోని 25 కోట్ల మందిని పేదరికం నుండి బయట పడేశారు. రోడ్లు, రైల్వే, ఎయిర్, టెలికమ్యూనికేషన్ రంగాల్లో అనూహ్యమైన ప్రగతి సాధించారు. పట్టణాలతోపాటు గ్రామీణ ప్రాంతాలను కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తున్నారు. అవినీతికి తావులేకుండా సమాజంలోని అట్టడుగునున్న చిట్ట చివరి వ్యక్తికి కూడా సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత మోదీకే దక్కుతుంది. అలాంటి గొప్ప వ్యక్తి నిండు నూరేళ్లు వర్ధిల్లాలి. 2047 వరకు దేశ ప్రధానిగా కొనసాగాలి. మోదీకి అమ్మవారు ఆయురారోగ్యాలతోపాటు శక్తిని కూడా ప్రసాదించాలని కోరుతున్నారు. మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ పత్రాలను తిరస్కరించిన వ్యవహారం ఎన్నికల కమిషన్ పరిధిలోనిది. ఈ అంశాన్ని ఎన్నికల కమిషన్ చూసుకుంటుంది.

## మేడారం అభివృద్ధి పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి

## భక్తులకు శాశ్వత సౌకర్యాలను కల్పించాలి మంత్రి దనసరి అనసూయ సీతక్క







**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూన్ 10** మేడారంబుధవారం తాడ్వాయి మండలం మేడారం హరిత హోటల్‌లో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి మేడారం అభివృద్ధి పనుల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ మేడారం మహాజాతర ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిందని, జాతర సమయంలో మాత్రమే కాకుండా ఏడాది పొడవునా భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఆలయ ప్రాంగణం, జంపన్నవాగు పరిసర ప్రాంతాలు, ప్రధాన రహదారులు, భక్తుల రాకపోకల మార్గాలను నిరంతరం పరిశీలిస్తూ, ఆలయ ప్రాంగణంలో భద్రత, పరిశుభ్రత, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణపై సంబంధిత శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

వనదేవతల ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో శాశ్వత నిర్వహణ వ్యవస్థ ఉండేలా అన్ని శాఖల సమన్వయంతో ప్రత్యేక మెయింటెనెన్స్ కమిటీని ఏర్పాటు చేయాలని, కమిటీ నిర్వహణ కోసం ప్రత్యేక అధికారిని నియమించాలని ఆదేశించారు. భక్తుల నుంచి వచ్చే సమస్యలకు వెంటనే స్పందించే విధంగా సమన్వయ వ్యవస్థ రూపొందించాలని సూచించారు.

సమ్మక్క-సారలమ్మ ఆలయానికి గోదావరి పుష్కరాల సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశమున్నందున ముందస్తుగా మౌలిక సదుపాయాలను కల్పించాలని పేర్కొన్నారు.

శాశ్వత స్నాన ఘట్టాలు, విశ్రాంతి గదులు, ఇతర సౌకర్యాలను దశల వారీగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.

జంపన్నవాగు ప్రాంతాన్ని పర్యాటక ఆకర్షణగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని పేర్కొన్నారు.

మేడారం పరిసర ప్రాంతాల్లో భక్తుల సౌకర్యార్థం శాశ్వత ప్రాతిపదికన మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని, వనదేవతల ఆలయ పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.

మేడారం జాతర సమయంలో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ నిరంతరం పనిచేసేలా నిర్వహణ చర్యలు చేపట్టాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.

శాశ్వత ప్రాతిపదికన 30 పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం అవసరమైన స్థల సేకరణ ప్రక్రియను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.

వరదల నేపథ్యంలో ఇరిగేషన్ శాఖ అధికారులు గోదావరి నది పరివాహక ప్రాంతంలోని గ్రామాలు, లోతట్టు ప్రాంతాల పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, గ్రామాల్లోని కుంటలు, చెరువులు, కరకట్టల పరిస్థితిని అంచనా వేసి అవసరమైన మరమ్మతులు చేపట్టాలన్నారు.

అనంతరం మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తో కలిసి మన దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సమావేశంలో ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేకన్, ఐటిడిఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పో, డీఎఫ్‌వో వికాస్ మీనా, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్ జీ, సంపత్ రావు, జిల్లా అధికారులు, పూజారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## ఉత్తరాంధ్రలో లోకేష్ టీమ్

విజయనగర. జూన్ 10 ఏపీ రాజకీయాల్లో ఉత్తరాంధ్ర కీలకం. ఉత్తరాంధ్రలో ఏ పార్టీ మెజారిటీ సీట్లు దక్కించుకుంటే అదే పార్టీ అధికారంలోకి రాగలదు. ప్రధానంగా ఉత్తరాంధ్రలో బిసి వర్గాలు అధికం. మత్స్యకారులు కూడా ఉన్నారు. గిరిజనులు కూడా నివసిస్తున్నారు. అయితే ప్రతి రాజకీయ పార్టీ ఉత్తరాంధ్రను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుంది. ఇప్పుడు తెలుగుదేశం పార్టీ కూడా అదే పనిలో ఉంది. ఉత్తరాంధ్రలో యువనాయకత్వానికి ప్రోత్సాహం అందించడం ద్వారా.. వచ్చే ఎన్నికల్లో మెజారిటీ సీట్లు సాధించాలని చూస్తోంది. ఆపై తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసి.. మరో నాలుగు దశాబ్దాల పాటు అవసరమైన నాయకత్వాన్ని అందించాలని భావిస్తోంది. అందులో భాగమే చింతకాయల విజయ్ కు రాజ్యసభ పదవి. ఒక్క మాటలో చెప్పాలంటే లోకేష్ టీం ఉత్తరాంధ్రలో రంగంలోకి దిగిందన్నమాట. 2024 ఎన్నికల తరువాత తీసుకున్న నిర్ణయాలు చూస్తే టిడిపి యువతకు పెద్దపీట వేసినట్టేకచ్చితంగా తెలుగుదేశం పార్టీలో యువనేతల్లో లోకేష్ తర్వాత ఎవరు? అంటే ముందుగా గుర్తొచ్చేది కింజరాపు రామ్మోహన్ నాయుడు. పార్టీలో కూడా విపరీతమైన ఇమేజ్ సొంతం చేసుకున్నారు రామ్మోహన్ నాయుడు. కేవలం యువనేతలను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో శ్రీకాకుళం పార్లమెంటు స్థానం నుంచి మూడోసారి గెలిచిన రామ్మోహన్ నాయుడుకు కేంద్ర మంత్రివర్గంలో చోటు కల్పించారు. కీలకమైన పౌర విమానయాన శాఖను అందించారు. మరోవైపు మొన్నటి ఎన్నికల్లో గజపతినగరం నుంచి యువకుడైన కొండపల్లి శ్రీనివాస్ కు అవకాశం ఇచ్చారు. రాష్ట్ర మంత్రివర్గంలోకి తీసుకున్నారు. ఇప్పుడు ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి చింతకాయల విజయ్ ను రాజ్యసభకు పంపించారు. ఉత్తరాంధ్రలో బలోపేతం కావడంతో పాటు టిడిపికి భవిష్యత్తు నాయకత్వం అందించేందుకుగాను ఈ నిర్ణయాలు అన్నట్టు ఉన్నాయి.

## మీనాక్షి నటరాజన్ నామినేషన్ ఆమోదించాలి...

### గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి డిమాండ్

వరంగల్ జూన్ 10 ; మీనాక్షి నటరాజన్ నామినేషన్ ఆమోదించాలనిగ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి డిమాండ్ చేశారు.




మీనాక్షి నటరాజన్ రాజ్యసభ తిరస్కరించడం భారత రాజ్యాంగం తిరస్కరించడం ఒక దళిత మహిళ ఏదో ఒక మహిళపై క్రమశిక్షణ చర్య తీసుకోలేదని అది క్రిమినల్ కేసుగా వక్రీకరించి రాజ్యసభ నామినేషన్ తిరస్కరించడం బిజెపి దురదృష్ట చర్య అని రాజీనాల అన్నారు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం రావడానికి సఖ్యతతో నటరాజన్ కీలక పాత్ర పోషించింది తెలంగాణ ఇన్చార్జిగా వ్యవహరిస్తూ అన్ని రంగాలలో తనదైన శైలిలో అందర్నీ ఆకట్టుకుంటూ రేపు 2029లో భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారులకు వస్తుందని భయంతో ఇట్లాంటి చర్యలకు పూనుకున్నారు వెంటనే ఆమె యొక్క రాజ్యసభ నామినేషన్ ఆమోదించాలని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి డిమాండ్.. వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలే పాక ప్రసాద్ పాల్గొన్నారు....

## మోదీ పాలన భారతదేశ చరిత్రలో మైలు రాయి

### బిజెపి రాష్ట్ర నేత కోలన్ శంకర్ రెడ్డి





హైద్రాబాద్ జూన్ 10 : మోదీ పాలన భారతదేశ చరిత్రలో ఎక్కువ కాలం ప్రధాని గా పాలన సందర్భంగా బాలాపూర్ లో మహాహారతి, ప్రత్యేక పూజలు!! నూతన అధ్యాయం , ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి 4399 రోజుల సుదీర్ఘ ప్రజాసేవపై కొలను శంకర్ రెడ్డి హర్షమ్ , భారతదేశ చరిత్రలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికై, అత్యధిక కాలం నిరంతరంగా ప్రధానమంత్రిగా సేవలు అందిస్తున్న గౌరవనీయ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి చారిత్రాత్మక మైలురాయిపై బిజెపి నాయకులు శ్రీ కొలను శంకర్ రెడ్డి తన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. 2026 జూన్ 10 నాటికి వరుసగా 4,399 రోజుల పాటు ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూ ఈ అరుదైన రికార్డును సొంతం చేసుకోవడం దేశ ప్రజలు ఆయన నాయకత్వంపై ఉంచిన అపార విశ్వాసానికి నిదర్శనమని కొలను శంకర్ రెడ్డి పేర్కొన్నారు. "దేశం ముందుగా" (చీఫ్ఐశీఅ ఖీఐతీర్) అనే అద్భుతమైన పాలనా సిద్ధాంతంతో మోదీ గారు ముందుకు సాగుతున్నారని ఆయన కొనియాడారు. దశాబ్ద కాలపు సంస్కరణలు – దేశ ప్రగతికి బాటలు:గత 12 సంవత్సరాల మోదీ గారి పాలనలో దేశం అన్ని రంగాలలో అపూర్వమైన ప్రగతిని సాధించిందని శంకర్ రెడ్డి గుర్తుచేశారు. ఆయన ప్రస్తావించిన ముఖ్యమైన సంస్కరణలు:ఆర్థిక, డిజిటల్ విప్లవం: జన్ ధన్ యోజన ద్వారా పేదలకు ఆర్థిక సమ్మిళితం, డిజిటల్ ఇండియా మరియు యూపీఐ (ఖు×) ద్వారా ప్రపంచంలోనే అగ్రగామిగా డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ. ప్రజా సంక్షేమం: ఆయుష్మాన్ భారత్ ద్వారా కోట్లాది మందికి ఉచిత ఆరోగ్య భద్రత, పీఎం ఆవాస్ యోజన ద్వారా సొంతింటి కల, జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు. చారిత్రాత్మక నిర్ణయాలు: జీఎస్టీ అమలు, నూతన విద్యా విధానం, మరియు దేశ సార్వభౌమాధికారాన్ని చాటిచెప్పిన ఆర్టికల్ 370 రద్దు. సాధికారత: స్టార్టప్ ఇండియా ద్వారా యువతకు ఉపాధి, మహిళలు, రైతులు, పేదల ఆర్థిక, సామాజిక సాధికారతకు పెద్దపీట. వికసిత భారత్ – 2047:ప్రపంచ వేదికపై భారతీయ సంస్కృతిని, దేశ గౌరవాన్ని మోదీ గారు సరికొత్త శిఖరాలకు తీసుకెళ్లారని కొలను శంకర్ రెడ్డి అన్నారు. 2047 నాటికి "వికసిత భారత్" (అభివృద్ధి చెందిన దేశం) లక్ష్య సాధన దిశగా దేశాన్ని నడిపిస్తున్న ప్రధాని గారి అంకితభావం, దృఢ సంకల్పం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు. భారత మాతా సేవలో మోదీ గారి శక్తిమంతమైన నాయకత్వం మరింత శక్తి దేవుడు ఇవ్వాలని బిజెపి రాష్ట్ర నేత కోలన్ శంకర్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు శ్రీ గడ్డం వెంకటేష్ మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు, శ్రీ పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దొడ్డి శ్రీశైలం, జోరల ప్రభాకర్, కల్లెం లక్ష్మారెడ్డి, మునగాల ప్రభాకర్ రెడ్డి , కొంతం సంపత్ రెడ్డి, రావుల మల్లేష్, పెద్దింటి సుధాకర్ రామిడి శేఖర్ రెడ్డి , రామాచారి సిరికొండ, కల్లెం మురళి రెడ్డి, నర్రె గోపాల్, మంగపతి నాయక్, కొంతం ప్రకాష్ రెడ్డి, క్యారాగరి అరవింద్ తదితరులు పాల్గొన్నారు

## సామాజిక సేవలో జన సేవా సంఘ్








హైద్రాబాద్ జూన్ 10 మృగశిర కార్తీ పురస్కరించుకొని నాంపల్లి నుమాయిష్ మైదానంలో భేటీని సోదరులు ప్రతి ఈటా నిర్వహించే చేప ప్రసాదం పంపిణీ కి వచ్చే ప్రజలకోసం జన సేవా సంఘ్ ఆధ్వర్యంలో ఘనంగా సేవా శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంస్థ కోశాధికారి సుశీల్ శ్రీవాస్తవ మీడియా సమావేశం లో మాట్లాడుతూ ఈ నెల 8..9..తేదీల్లో తమ సంఘం మెడికల్ కమిటీ కన్వీనర్ సీతారామ్ ఠాకూర్ నేతృత్వంలో ఒక భారీ సేవా శిబిరాన్ని నిర్వహించామన్నారు.

మైదానంలో 'చేప ప్రసాదం' (చేప మందు) పంపిణీ సందర్భంగా దేశం నలుమూలల నుండి వచ్చిన భక్తులు, అతిథుల సహాయార్థం, సేవ కోసం ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

ఈ రెండు రోజుల సేవా శిబిరాన్ని జూన్ 8వ తేదీ ఉదయం ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీ (జైళ్లు) శ్రీ మహమ్మద్ అహసాన్ రెజా (ఖూా) ప్రారంభించగా, ఇది జూన్ 9వ తేదీ మధ్యాహ్నం వరకు నిరంతరాయంగా కొనసాగింది. శిబిరం నిర్వహించిన సమయంలో జన సేవా సంఘ్ సభ్యులు వచ్చిన సందర్శకులకు పెద్ద ఎత్తున పౌష్టిక ఆహార పండ్లు, కిచిడీ మరియు స్వచ్ఛమైన తాగునీటిని పంపిణీ చేశారు. దీనితో పాటు, చేప మందుకు సంబంధించిన ముఖ్యమైన సమాచారాన్ని పాంప్లెట్ల (కరపత్రాల) ద్వారా ప్రజలకు చేరవేశారు. ఈ భారీ కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం జరిగినందులకు ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇందుకు జన సేవా సంఘ్‌కు చెందిన వందలాది మంది కార్యకర్తలు గత వారం రోజులుగా రాత్రింబగళ్లు శ్రమించారు. దీని ఫలితంగా పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ శిబిరం ద్వారా లబ్ధి పొందారని తెలిపారు.

ఈ పునీత సేవలో జన సేవా సంఘ్ ప్రముఖ పదాధికారులు, సభ్యులు క్రియాశీలకంగా పాల్గొన్నారు. వారిలో ముఖ్యులు:

సీతారామ్ ఠాకూర్( (కన్వీనర్, మెడికల్ కమిటీ)
సుశీల్ శ్రీవాస్తవ (కోశాధికారి, కేంద్ర కమిటీ)
ఆర్. పి. సింగ్ (కన్వీనర్, ఛత్ పూజ మరియు ఉత్సవ కమిటీ)
శ్రీకాంత్ పాండే (కన్వీనర్, శిష్టాచార్ కమిటీ)
డి. డి. తివారీ (కన్వీనర్, నిర్వహణ మరియు సమన్వయ కమిటీ)
కే. డి. చౌబే (కన్వీనర్, డెలిగేషన్ కమిటీ)
రాధే శ్యామ్ రాయ్ యాదవ్ (ఉత్తర విభాగం అధ్యక్షుడు, కేంద్ర కమిటీ సభ్యుడు)

వీరితో పాటు ఎల్. ఎన్. చౌబే, భోలా సింగ్, శ్రవణ్ కుమార్, ఏ. కే. మిశ్రా, సురేష్ పండిట్, శ్రీ ఎల్. ఎమ్. చౌదరి, శ్యామ్ షా, మహమ్మద్ మునవ్వర్, మీడియా ఇంచార్జ్ బినీత్ సింగ్, మదన్ లాల్ రావల్, కుపారామ్ చౌదరి, రాజేష్ శర్మ, శ్రీ హరి సింగ్ మరియు జే. కే. సింగ్ సహా సంఘం యొక్క పలువురు సీనియర్ సభ్యులు హాజరై ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మాజీ కేంద్ర మంత్రి అరవింద్ సావంత్ ను కలిసిన శివసేన రాష్ట్ర కార్యదర్శి సుదర్శన్



హైద్రాబాద్ జూన్ 10 ; ముంబైలో శివసేన ఎంపీ మాజీ కేంద్ర మంత్రివర్యులు అరవింద్ సావంత్ జి ని శివసేన రాష్ట్ర కార్యదర్శి ఏ.సుదర్శన్ ముంబైలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణలో పార్టీ బులోపేతానికి భవిషత్ కార్యాచర మొదలగు అంశాల పై ప్రత్యేకంగా చర్చించినట్లు సుదర్శన్ తెలిపారు.

## ఖమ్మం నగరంలో దారుణం మైనర్ బాలికపై అత్యాచారం..

### మైనాలుగోవ అంతస్తు డాబా మీద నుండి క్రిందకు విసిరిన వైనం..

### 12 సంవత్సరాల పాప పరిస్థితి సీరియస్

ఖమ్మం జూన్ 10: ఖమ్మం నగరంలో రాపర్తి నగర్ అపార్ట్మెంట్ జీ ప్రైడ్ లో ఒక కామాంధుడు చాకలి జాతి బిడ్డ మైనర్ బాలికపై అత్యాచారం చేసి నాలుగోవ అంతస్తు డాబా మీద నుండి క్రిందకు విసిరి పడేశాడు ఆ మైనర్ బాలికకు ఒక తల తప్ప మొత్తం బాడీ విరగడం జరిగింది. 12 సంవత్సరాల పాప పరిస్థితి చాలా సీరియస్ గా ఉంది ఈ విషయం తెలుసుకున్న చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు చాకలి శ్రీ లక్ష్మక్క ఆ ఘటన స్థలానికి చేరుకొని ఖమ్మం మమత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఆ పాపను పరామర్శించి వెంటనే పోలీస్ ఏ సి పి, సి ఐ లను కలిసి ఆ నిందితుడి అరెస్టు చేసి పోక్సో, మర్డర్ కేసు మరియు ఇంకా కొన్ని సెక్షన్ల క్రింద కేసు ఎఫ్ఐఆర్ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. పోలీసులు నిందితుడిని వెంటనే అరెస్టు చేసి ఫోక్సో, అటెంప్ట్ మర్డర్ కేసు మరియు ఇంకా కొన్ని సెక్షన్ల కింద కేసు నమోదు చేయడం జరిగింది. నిందితుడికి జీవిత ఖైదు యావజ్జీవ కరగార శిక్ష పడాలని పోలీసులను హెచ్చరించి పోలీసులను హెచ్చరించడం జరిగింది. మరల జిల్లా కలెక్టర్ ను కలిసి నిందితుడిని కఠినంగా శిక్షించాలని, సీరియస్ పరిస్థితుల్లో ఉన్న ఆ బాలికను తక్షణమే హైదరాబాద్ తరలించి మెరుగైన వైద్యం ఆ బాలిక కోలుకునేంతవరకు పూర్తి బాధ్యత తీసుకొని ప్రభుత్వమే వైద్యం చేయించాలని, బాధిత కుటుంబానికి కోటి రూపాయల ఆర్థిక సహాయం చేయాలని కలెక్టర్ తో మాట్లాడటం జరిగింది. కలెక్టర్ వెంటనే స్పందించి ఆ మైనర్ బాలికను వెంటనే చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ ని ఏర్పాటు చేసి కొంత ఆర్థిక సహాయం చేసి హైదరాబాద్ లో నిమ్స్ ఆస్పత్రికి తరలించడం జరిగింది. మైనర్ బాలిక వెంట చైల్డ్ వెల్ఫేర్ అధికారులు పోలీస్ అధికారులు ప్రత్యేకంగా ఉండాలని కలెక్టర్ ని కోరగా అదేవిధంగా హైదరాబాద్ కు పంపించడం జరిగింది. ఈ దురదృష్ట ఘటనను రాష్ట్రవ్యాప్తంగా చాకలి ప్రజానీకం ఖండించాలని కోరుతున్నాము. నిమ్స్ హాస్పటల్లో వైద్యం నిర్లక్ష్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు దిగుతామని ప్రభుత్వ అధికారులకు శ్రీ లక్ష్మక్క తెలియజేయడం జరిగింది. అక్క తో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు సట్టు వెంకటేశ్వర్లు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు దుంపటి నాగేష్, చాకలి ఐలమ్మ ముని మనవరాలు చిట్యాల సంధ్యారాణి, కనకాల నరసింహారావు, వట్టికోట దర్గయ్య, తాంగేళ్లపల్లి శ్రీనివాస్, గోనెల శివప్రసాద్, గోనెల రవి, పాత రాజు కనకయ్య, పగిడిపల్లి నాగేశ్వరరావు, ముదిగొండ రాంబాబు, మంకెన కృష్ణ,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.





# సంగారెడ్డిలో సైనిక సంక్షేమ భవన నిర్మాణం చేస్తాం...

## డైరెక్టర్ బ్రిగేడియర్ యన్. ఆర్. బాబు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 10(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/తెలంగాణా సైనిక సంక్షేమ శాఖ డైరెక్టర్ బ్రిగేడియర్ యన్. ఆర్. బాబు సంగారెడ్డి ప్రాంతీయ సైనిక సంక్షేమ కార్యాలయాన్ని సందర్శించినారు శ్రీనేష్ కుమార్ నోరి ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి వారికి స్వాగతం పలికారు మరియు వారికి కార్యాలయ పనితీరు గురించి వివరించారు. సంగారెడ్డి, మెదక్ మరియు సిద్దిపేట జిల్లాలో మాజీ సైనికులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వారికి తెలిపారు,వాటిని తప్పనిసరిగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సత్వరమె పరిష్కారం చేయిద్దామని తెలియజేసినారు,తరువాత మాజీ సైనుకులు మరియు వారి కుటుంబ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి వారి నుండి నేరుగా వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు,మాజీ సైనిక అధ్యక్షులు శ్రీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సంగారెడ్డి నందు సైనిక సంక్షేమ భవనం ఏర్పాటు చేయాలని ఇది సంగారెడ్డి మాజీ సైనికుల చిరకాల కోరిక అని, అనేక సంవత్సరాల నుండి ఎదురు చూస్తున్నామని కొత్తగా బాధ్యతలు చేపట్టి మా జిల్లాకు తోలిసారిగా రావడం చాలా సంతోషం మీ ఆధ్వర్యంలో ఈ సైనిక సంక్షేమ భవనం సంగారెడ్డిలో నిర్మాణం చేస్తారని మేము ఆశిస్తున్నాము. అన్ని ఉమ్మడి జిల్లా కేంద్రాలలో ఈ సైనిక సంక్షేమ భవనాలు ఏర్పాటు చేసారని, ఒక్క సంగారెడ్డి జిల్లా కేంద్రం లోనే లేదని దానిని ఏర్పాటు చేసి మాజీ సైనికులకు సర్వీస్ లో ఉన్న సైనికులకు ఉపయోగం అవుతుందని మరియు పాలి క్లినిక్ కు కుడా సంగారెడ్డిలో ఏర్పాటు చేయాలని ఏద్దైనా అనారోగ్యం అయితే హైదరాబాద్ వరకు వెళ్లాల్సి వస్తుందని డైరెక్టర్ కి విన్నవించారు,ఇతర మాజీ సైనికులు వారి కుటుంబ సభ్యులు క్రింది సమస్యలు డైరెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు:డి జి ఆర్, వేతనాల సవరణ చేయాలని,మాజీ సైనికులకు వ్యవసాయ భూమి మరియు గృహ స్థలాల కేటాయింపు చేయాలని అసైన్డ్ భూములకు,ఎన్ ఓ సి, మంజూరు చేయాలని, టీజీ పి ఎస్ సి,నియామక పరీక్షలలో అర్హత మార్కులు మరియు ఎంపిక ప్రమాణాలలో తగిన సడలింపులు చేయాలని కోరినారు అదేవిదంగా ప్రభుత్వ నియామకాలలో 2 శాతం రిజర్వేషన్‌ను కనీసం 10 శాతం కు పెంచాలని, ఉద్యోగస్తులైన మాజీ సైనికులకు పే ప్రొటెక్షన్ అమలు సరలీకరణంగా ఉండాలని,విశ్రాంతి సైనికుల అంత్యక్రియల సందర్భంగా ఆర్మీ అధికార లాంచినాలతో జరగాలని కోరినారు,తెలంగాణా సైనిక సంక్షేమ శాఖ డైరెక్టర్ బ్రిగేడియర్ యన్. ఆర్. బాబు మాజీ సైనికులు చెప్పిన అన్ని సమస్యలను విని ముఖ్యంగా సైనిక సంక్షేమ భవనం సంగారెడ్డి లో ఎంతో అవసరం అని చెబుతూ ఈ మధ్యనే జిల్లా కలెక్టర్ వారికి భూమి ఇవ్వాలని ప్రతి పాదనలు పంపడం జరిగింది,కావున జిల్లా కలెక్టర్ భూమి ఇచ్చిన వెంటనే సైనిక సంక్షేమ భవనం నిర్మాణం కోసం గౌరవ గవర్నర్ గారి ఆధ్వర్యంలో లోని సాయుధ దళాల పతాక ఫండ్ నుండి డబ్బును మంజూరు చేయించి వెంటనే నిర్మాణ పనులు చెప్పడతా మని తెలియజేసినారు. అదేవిధంగా కాంటీన్ మరియు పాలిక్లినిక్ సంగారెడ్డిలో ఏర్పాటు కు సంబంధిత ఆర్మీ అధికారులతో మాట్లాడి వాటి ఏర్పాటుకు కృషి చేస్తాను అని చెప్పారు. ఇంకా మాజీ సైనికులు మరియు వారి కుటుంబ లేవనెత్తిన సమస్యలపైన స్పందిస్తూ కొన్ని సమస్యలు కేంద్ర ప్రభుత్వం మారియు రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సినవి ఉన్నాయని వాటి విషయం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి వాటి పరిష్కారానికి తప్పకుండ ప్రయత్నం చేస్తానని మాజీ సైనికులకు తెలియజేసారు,ఇక్కడికి పెద్ద సంఖ్యలో విచ్చేసిన మాజీ సైనికులకు వారి కుటుంబ సభ్యులకు డైరెక్టర్ బ్రిగేడియర్ యన్. ఆర్. బాబు కృతజ్ఞతలు తెలియజేసారు,ఈ సమావేశంలో ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి శ్రీనేష్ కుమార్ నోరి మాట్లాడుతూ డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన తరువాత ఈ జిల్లాను తొలిసారిగా సందర్శించి మాజీ సైనికులతో ముఖా ముఖిగా మాట్లాడి వారి సమస్యలు ఓపికగా తెలుసుకొని కొన్నిటిని అక్కడికక్కడే పరిష్కరించి మరియు ఇతర సమస్యలను ప్రభుత్వల ద్రుష్టికి ఇతర ఆర్మీ అధికారుల ద్రుష్టి కి తీసుకెళ్లి తప్పకుండ పరిష్కారిస్తామని హామీ ఇచ్చినందుకు వారికి ధన్యవాదములు తెలిపినారు,ఈ సమావేశం లో సంగారెడ్డి మాజీ సైనిక సంఘం అధ్యక్షులు శ్రీ లక్ష్మినారాయణ, జిల్లా సైనిక బోర్డు మెంబెర్స్ తోపాజి అనంత కిషన్ మరియు కూన వేణుగోపాల్ దశరథ్, వటపత్ర సాయి, సిద్దిపేట అధ్యక్షులు బందెల సురేందర్, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యం

# NVBDCPపై జిల్లా స్థాయి సమీక్ష

## కీటక జనిత వ్యాధుల నియంత్రణకు సమన్వయంతో ముందుకు సాగాలి -

## - అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం జూన్ 10:**జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ ఫైజాన్ అహ్మద్ అధ్యక్షతన జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం పై జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జిల్లా అదనపు కలెక్టర్ గారి కార్యాలయంలో నిర్వహించబడింది.

ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. ఉమా గౌరి, జిల్లాలో జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం కింద ఆరోగ్య శాఖ చేపడుతున్న నివారణ, నియంత్రణ చర్యలు మరియు కార్యాచరణ ప్రణాళిక గురించి వివరించారు.

అనంతరం జిల్లా

ఎన్ వి బి డి సి పి ప్రోగ్రాం అధికారి డా. నాగరాజు గారు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కార్యక్రమం యొక్క లక్ష్యాలు, జిల్లాలో ప్రస్తుత పరిస్థితి, కార్యాచరణ ప్రణాళిక మరియు చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు.

జిల్లా, డివిజన్ మరియు మండల స్థాయిలలో ఏర్పాటు చేసిన రాపిడ్ రెస్పాన్స్ టీమ్‌ల సభ్యుల వివరాలు, వారి విధులు మరియు బాధ్యతలను వివరించారు. అలాగే వివిధ శాఖల మధ్య సమన్వయం, ఆయా శాఖల బాధ్యతలు మరియు కీటక జనిత వ్యాధుల నియంత్రణలో వారి పాత్రను వివరించారు.

ఆరోగ్య శాఖ తరఫున జిల్లాలో అందుబాటులో ఉన్న మందుల నిల్వలు, అవసరమైన వైద్య సామగ్రి, ఫాగింగ్ కార్యక్రమాలు, లార్వా నియంత్రణ చర్యలు మరియు వ్యాధుల పర్యవేక్షణ కార్యక్రమాల గురించి వివరించారు.

ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ ఫైజాన్ అహ్మద్ గారు మాట్లాడుతూ, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, పర్యావరణ పరిశుభ్రత మరియు అవగాహన కార్యక్రమాల నిర్వహణలో సంబంధిత అన్ని శాఖలు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. అలాగే మున్సిపల్ కమిషనర్లతో సమన్వయం చేసుకొని అవగాహన, పారిశుధ్య మరియు నివారణ చర్యలను మరింత విస్తృతంగా చేపట్టాలని సూచించారు.

ఈ సమావేశంలో ఆరోగ్య శాఖతో పాటు టౌన్ ప్లానింగ్, ఫిషరీస్, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, ఎస్సీ వెల్ఫేర్, ఎస్టీ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అలాగే జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. ఉమా గౌరి, జిల్లా ప్రోగ్రాం అధికారి డా. నాగరాజు, డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ ఓలు డా. లావణ్య , డా. గీత, డిప్యూటీ డెమో శ్రీమతి వసంత రెడ్డి, ఆరోగ్య శాఖకు చెందిన డీపీఎంవోలు, ఏపీఎంవోలు, యూనిట్ ఆఫీసర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# దేవినేని, వంగవీటి కు కలిసి రాని కాలం

విజయవాడ. జూన్ 10 విజయవాడలో ఒకప్పుడు దేవినేని కుటుంబం రాజకీయాలకు పెట్టింది పేరు. దేవినేని రాజశేఖర్ జీవించి ఉన్న సమయంలో ఆయన నగర రాజకీయాలను తన గుప్పిట్లో పెట్టుకునేవారు. ఆయన ఏ పార్టీలో ఉన్నప్పటికీ బెజవాడలో ఆయనదే పై చేయి అయ్యేది. కొన్ని దశాబ్దాల కాలం పాటు దేవినేని కుటుంబం బెజవాడ రాజకీయాలను శాసించిందనే చెప్పాలి. కానీ దేవినేని నెహ్రూ మరణించిన తర్వాత మాత్రం ఆ కుటుంబానికి రాజకీయంగా కలసి రావడం లేదు. ఆయన కుమారుడు దేవినేని అవినాష్ ఎన్నిసార్లు పోటీ చేసినా ఇప్పటి వరకూ ఎన్నికల్లో విజయం సాధించలేదు. నెహ్రూ కు గెలుపులు పలకరిస్తే అవినాష్ ను ఓటములు కౌగలించుకుంటున్నాయి.నిజానికి దేవినేని అవినాష్ తెలుగుదేశం పార్టీ, వైసీపీ అంటూ పార్టీలు మార్చారు. ఏ పార్టీలో ఉన్నప్పటికీ దేవినేని అవినాష్ కష్టపడతారన్న పేరుంది. నిత్యం ప్రజల్లో ఉండేందుకే ప్రయత్నిస్తారంటారు. కానీ ఆయనకు పొలిటికల్ గా లక్కు కలసి రావడం లేదు. తన తండ్రి నెహ్రూ జీవించి ఉన్న సమయంలో కాంగ్రెస్ అభ్యర్థిగా విజయవాడ ఎంపీగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత దేవినేని అవినాష్ టీడీపీలో చేరారు. 2019 ఎన్నికల్లో గుడివాడలో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అనంతరం తిరిగి వైసీపీలోకి మారారు. 2024 ఎన్నికల్లో విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి పోటీ చేసి మరోసారి అపజయాన్ని మూటగట్టుకున్నారు.దేవినేని అవినాష్ ఈసారి కూడా నియోజకవర్గం మార్చబోతున్నారు. దేవినేని నెహ్రూ కుమారుడిగా రాజకీయాల్లోకి వచ్చిన దేవినేని అవినాష్ ఇప్పటి వరకూ చట్టసభల్లో అడుగు పెట్టలేదు. దీంతో తన తండ్రి గతంలో ప్రాతినిధ్యం వహించిన కంకిపాడు (అప్పట్లో) నియోజకవర్గం, ఇప్పుడు పెనమలూరు నియోజకవర్గంపై ఆయన దృష్టి పెట్టినట్లు తెలిసింది. తూర్పు నియోజకవర్గం కంటే తనకు పెనమలూరు నియోజకవర్గం బెటర్ అని దేవినేని అవినాష్ భావిస్తున్నారు. పెనమలూరు అయితే తన గెలుపు గ్యారంటీ అన్న నమ్మకంతో ఉన్నా? పెనమలూరు నియోజకవర్గం నుంచి పోటీ చేసేలా ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నారు. తన తండ్రి దేవినేని నెహ్రూ గతంలో కంకిపాడు నియోజకవర్గం నుంచి పోటీ చేయడంతో అక్కడ తనకు బలమైన ఓటు బ్యాంకు ఉందనినమ్ముతున్నారు. మరి ఈసారైనా గెలుపు దేవినేని అవినాష్ ను పలకరిస్తుందా? లేదా? అన్నది చూడాలి.

పాపం వంగవీటి

బెజవాడ రాజకీయాలను వంగవీటి కుటుంబాన్ని వేరు చేసి చూడలేం. వంగవీటి రంగాకు ఇప్పటికీ విజయవాడ నగరంలో అభిమానులు, ప్రత్యేక అభిమానులు ఉన్నారు. కానీ ఆయన మరణానంతరం మాత్రం వంగవీటి కుటుంబానికి రాజకీయాలు అచ్చిరావడం లేదు. రంగా లెగసీని వారసులు అందిపుచ్చుకోలేకపోతున్నారు. ఒకరకంగా రంగా అభిమానులకు ఆవేదన కలిగించే విషయం. వంగవీటి రంగా హత్య తర్వాత ఆ కుటుంబంలో ఎవరికీ రాజకీయాలు పెద్దగా కలసి వచ్చినట్లు కన్పించడం లేదు. ఒకసారి రంగా సతీమణి రత్నకుమారి, మరొకసారి కుమారుడు వంగవీటి రాధా ఎమ్మెల్యేగా గెలవడం తప్పించి తర్వాత గెలుపు దక్కలేదు. ఎన్ని పార్టీలు మారి ప్రయత్నించినా ఫలితం కనిపించలేదు.దశాబ్దాల కాలం నుంచి రాజకీయ పదవులకు వంగవీటి కుటుంబం దూరంగానే ఉంటుంది. 2019 ఎన్నికలకు ముందు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన వంగవీటి రాధాకు నాడు టిక్కెట్ కూడా దొరకలేదు. 2024 ఎన్నికల్లోనూ ఆయనకు ఎక్కడా టిక్కెట్ కేటాయించలేదు.తాజాగా రాజ్యసభ ఎన్నికల్లోనూ ఛాన్స్ దొరుకుతుందని భావిస్తే ఆ పేరు కనిపించలేదు. వంగవీటి రాధాను సామాజిక కోణంలోనూ ఖచ్చితంగా పదవి లభిస్తుందని భావించినప్పటికీ ఆయనకు మాత్రం తిరిగి నిరాశ ఎదురయింది. ఇప్పటికే రెండు ఎన్నికలకు దూరంగా ఉన్న వంగవీటి రాధా ఈసారి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నదిమాత్రం ఆసక్తికరంగా మారింది. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో బొండా ఉమామహేశ్వరరావుఉండటంతో ఆయనను కాదని రాధాకు టిక్కెట్ ఇచ్చే అవకాశాలు లేవు.ఇక ఒకే ఒక ఆశ ఉంది. 2029 ఎన్నికల్లో నియోజకవర్గాల పునర్విభజన జరిగితే బెజవాడలో ఒక సీటును ఏద్దైనా సీటును ఇస్తారేమోనన్న ఆశ మిణుకుమిణుకులా కనిపిస్తుంది. అదేసమయంలో రానున్నకాలంలో ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అయితే వంగవీటి రాధాకు ఇస్తారన్న ప్రచారం కూడా ఉంది. కానీ పోస్టులు భర్తీ చేసే సమయానికి రాధా పేరు ఉంటుందో? లేదో? అన్న టెన్షన్ వంగవీటి అభిమానుల్లో ఉంది. వంగవీటి రాధా 2009లో ప్రజారాజ్యం పార్టీలో చేరి ఓటమిపాలయ్యారు. 2014లో వైసీపీలో చేరారు. అప్పుడూ ఓటమి పాలయ్యారు.2019 ఎన్నికలకు ముందు ఆయన టీడీపీలో చేరినా ఫలితం కనిపించలేదు. మొత్తం మీద బెజవాడ రాజకీయాల నుంచి వంగవీటి కుటుంబం ఇలా ఎగ్జిట్ కావడం రంగా అభిమానులను ఆవేదనకు గురిచేస్తుంది.

# ఏపీకి 30 వేల కోట్ల ప్రాజెక్టు...

విజయవాడ. జూన్ 10 ఏపీకి మరో భారీ ప్రాజెక్టు రానుందా అంటే అవుననే వినిపిస్తోంది. తమిళనాడులోని తూత్తుకుడిలో మెగా షిప్ బిల్డింగ్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని భావించిన మజ్‌గావ్ డాక్ లిమిటెడ్ ఇప్పుడు ఏపీవైపు దృష్టి సారించినట్లు సమాచారం. తూత్తుకుడి ప్రాజెక్టు కోసం తమిళనాడు ప్రభుత్వంతో ఒప్పందం కూడా కుదుర్చుకుంది. అయితే ఆ తర్వాత తమిళనాడు సర్కారు నుంచి సరైన స్పందన లేకపోవటంతో ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.ఏపీలో రూ.29 వేల కోట్లు పెట్టుబడులు పెట్టే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టు రాబోతోందా అంటే అవుననే సమాధానాలు వినిపిస్తున్నాయి. మనదేశంలోనే ప్రముఖ నౌకా నిర్మాణ సంస్థ మజ్‌గావ్ డాక్ లిమిటెడ్ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రణాళికలు రచిస్తోంది. తమిళనాడులోని తూత్తుకుడిలో మెగా షిప్ బిల్డింగ్ క్లస్టర్ ఏర్పాటు కోసం ఆ రాష్ట్రానికి గతంలో ప్రతిపాదనలు చేసింది ఎండీఎల్. అయితే దీనిపై తమిళనాడు ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవటంతో.. ఇప్పుడు ఏపీవైపు దృష్టి సారించినట్లు వార్తలు వస్తున్నాయి. తూత్తుకుడిలో మెగా షిప్ బిల్డింగ్ క్లస్టర్ ప్రాజెక్టు కోసం 2025 సెప్టెంబర్ నెలలో మజ్‌గావ్ డాక్ లిమిటెడ్ తమిళనాడు ప్రభుత్వంతో ఒక ఒప్పందం చేసుకుంది.అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసిక ఫలితాల సమీక్షా సమావేశంలో బోర్డు ఆమోదం తర్వాత, ఈ ప్రాజెక్ట్ కోసం రూ.15 వేలకోట్ల నుంచి రూ.18 వేలకోట్ల వరకూ పెట్టుబడులు పెడతామని ఎండీఎల్ సంస్థ ప్రకటించింది.3,00,000 ఆచి సామర్థ్యంతో.. అతిపెద్ద ముడి చమురు రవాణా నౌకల అవసరాలను తీర్చే ఉద్దేశంతో.. 1,050 ఎకరాల విస్తీర్ణంలో గ్రీన్ ఫీల్డ్ షిప్ యార్డ్‌ను పది నుంచి 12 ఏళ్లలో అభివృద్ధి చేసే ప్రణాళికకు ఆమోదం తెలిపింది.అయితే వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైన ఈ క్లస్టర్ ప్రాజెక్టు కోసం తమిళనాడు ప్రభుత్వం ఒక విదేశీ కంపెనీని తీసుకువచ్చిందని వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో మజ్‌గావ్ డాక్ లిమిటెడ్ తనకు ఉన్న ప్రత్యా?మ్నాయ మార్గాలపై దృష్టి పెట్టినట్లు సమాచారం. ఈ క్రమంలోనేఆంధ్రప్రదేశ్‌లో భారీ నౌకా నిర్మాణ క్లస్టర్ ఏర్పాటు కోసం రూ.29,000 కోట్లకు పైగా పెట్టుబడి పెట్టాలని ఎండీఎల్ యోచిస్తోంది. ఇందులో భాగంగా సాధ్యాసాధ్యాలపై అధ్యయనం జరిపేందుకు ఎండీఎల్ బృందం త్వరలోనే ఏపీలో పర్యటించనున్నట్లు సమాచారం.

ఏం జరిగిందంటే..

2025 సెప్టెంబర్ 19న.. తూర్పు తీర ప్రాంతంలో గ్రీన్‌ఫీల్డ్ షిప్ యార్డ్ ఏర్పాటు చేసేందుకు మజ్‌గావ్ డాక్ షిప్ బిల్డర్స్ లిమిటెడ్ ఎంవోయూ చేసుకుంది. తూత్తుకుడిలో గ్రీన్ ఫీల్డ్ షిప్ యార్డులు ఏర్పాటు చేసేందుకు ఎండీఎల్‌తో పాటుగా కొచ్చిన్ షిప్ యార్డు కూడా తమిళనాడు ప్రభుత్వంతో ఎంవోయూ కుదుర్చుకుంది. రెండూ కలిసి రూ.30 వేలకోట్లు పెట్టుబడులు పెట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేశాయి. ఇక గతేడాది నవంబర్ నెలలో జరిగిన బోర్డు సమావేశంలో తూత్తుకుడిలో రూ.15000 వేలకోట్లు నుంచి రూ.18 వేలకోట్లు పెట్టుబడులు పెట్టనున్నట్లు ఎండీఎల్ ప్రకటించింది. అప్పటి నుంచి స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటు చేసేందుకు తమిళనాడు ప్రభుత్వం నుంచి ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రస్ట్ కోసం ఎదురుచూస్తోంద గతేడాది ఆఖర్లో జరిగిన తమిళనాడు రైజింగ్ ఇన్‌వెస్ట్‌మెంట్ కాంక్లేవ్‌లోతి అనే విదేశీ కంపెనీ తూత్తుకుడిలో షిప్ యార్డ్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. అలాగే తమిళనాడు ప్రభుత్వంతో ఎక్స్ క్లూజివ్ బిజినెస్ కోపరేషన్ అగ్రిమెంట్ కూడా కుదుర్చుకుంది. దీంతో మజ్‌గావ్ డాక్ ప్రత్యామ్నాయంగా ఏపీవైపు దృష్టి సారించినట్లు సమాచారం.

# మారిన నియోజకవర్గాల లెక్కేంటీ

విజయవాడ,జూన్ 10 గత ఎన్నికల సమయంలో కొందరు నాయకులు పోటీ చేసిన నియోజకవర్గాల్లో వారు ఓడిపోయారు. అయితే.. ఆ తర్వాత పలువురు నేతలు.. పార్టీ మారారు. అలాంటి నియోజకవర్గాల్లో ఇప్పటికీ వైసీపీ రాజకీయాలు ఒకదారికి రాకపోవడం గమనార్హం. ఆయా నియోజకవర్గాల్లో పరిస్థితిని సరిదిద్దాలన్న సూచనలు వస్తున్నా.. ఇప్పటికీ.. పార్టీ అధిష్టానం పట్టించుకోకపోవడం గమనార్హం. దీంతో ఇప్పుడు వాటి పరిస్థితి ఏంటనేది వైసీపీలో చర్చనీయాంశంగా మారింది.జగ్గయ్యపేట.. ఈ నియోజకవర్గంలో పోటీ చేసిన సామినేని ఉదయభాను.. గత ఎన్నికల తర్వాత జనసేన తీర్థం పుచ్చుకున్నారు. దీంతో ఇక్కడ వైసీపీ తరఫున పెద్దగా పట్టించుకునే నాయకులు కనిపించడం లేదు. ఇది పార్టీకి.. స్థానిక కేడర్‌కు కూడా ఇబ్బందిగానే మారింది. తూర్పుగోదావరి జిల్లా రాజోలు నియోజకవర్గం నుంచి పోటీ చేసిన గొల్లపల్లి సూర్యారావు కూడా ఓడిపోయారు. ఆ తర్వాత ఆయన నియోజకవర్గాన్ని వదిలేశారు. ఇక్కడ కూడా పార్టీ ఇబ్బందులు పడుతోంది.గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో కూడా వైసీపీకి ఎదురు గాలి వీస్తోంది. మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి.. మేకతోటి సుచరిత గత ఎన్నికల్లో తాడికొండ నుంచి పోటీ చేసి పరాజయం పాలయ్యారు. ఆ తర్వాత.. ఆమె.. తిరిగి ప్రత్తిపాడుకు వెళ్లిపోయారు. కానీ, దూకుడుగా వ్యవహరించలేక పోతున్నారన్న వాదన బలంగా వినిపిస్తోంది. పైగా.. ఆమె పార్టీ మార్పుపై కొన్నాళ్ల కిందటే చర్చ వచ్చినా.. మౌనంగా ఉన్నారు. ప్రస్తుతం పార్టీ కార్యక్రమాలకు కూడా దూరంగా ఉంటున్నారు.విజయవాడ సెంట్రల్‌లోనూ.. ఇదే పరిస్థితి నెలకొంది.

# ప్రమాదంలోనూ... రాజకీయమా

విశాఖపట్టణం,జూన్ 10 స్వతంత్ర దేశంలో చావు కూడా పెళ్లిలాంటిదే అన్నట్టుగా వైసీపీ నాయకులకు ఎక్కడ ఎలా వ్యవహరించాలో తెలియడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఘోర ప్రమాదం జరిగి 8 మంది మృతి చెందిన విషయం రాష్ట్ర వ్యాప్తంగా అందరినీ కలిచి వేస్తోంది. ఈ నేపథ్యంలో ఆయా కుటుంబాలను పరామర్శించేందుకు వెళ్లిన మంత్రి నారా లోకేష్.. వారిలో భరోసా నింపే ప్రయత్నం చేశారు. ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.కానీ.. దీనిని కూడా వైసీపీ నాయకులు రాజకీయాలకు వాడేసుకునే ప్రయత్నం చేయడం గమనార్హం. వాస్తవానికి ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు అందరూ కలివిడిగా వ్యవహరించి..బాధితులకు అండగా.. వారికి భరోసా కల్పించేలా వ్యవహరించాలి. కానీ, దీనికి భిన్నంగా వైసీపీ నాయకులు నారా లోకేష్ పర్యటనపై విమర్శలు చేశారు. బాధిత కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం ప్రకటించాలన్న కార్మిక సంఘాలను నారా లోకేష్ ఏదో అన్నారని.. లోకేష్ నియంతలా వ్యవహరిస్తున్నారని వైసీపీ మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ వ్యాఖ్యానించారు.వాస్తవానికి కార్మికుల పక్షాన, ఉద్యోగుల పక్షాన, మరీ ముఖ్యంగా బాధితుల పక్షాన నిలబడడాన్ని ఎవరూ తప్పు బట్టరు. ప్రభుత్వాన్ని ప్రశ్నించవద్దని కూడా ఎవరూ అనరు. అంతేకాదు.. బాధితులకు సాధ్యమైనంత ఎక్కువ మొత్తంలో పరిహారం ఇప్పించే ప్రయత్నం చేయడాన్ని కూడా ఎవరూ తప్పుగా చూడరు. వైసీపీ స్థానంలో టీడీపీ ఉన్నా.. బాధితుల పక్షానే నిలబడుతుంది. కానీ.. దీనికి కూడా సమయం, సందర్భం అంటూ ఒకటి ఉంటుంది. విశాఖ ప్లాంట్ ఘటనలో తప్పు ప్రభుత్వానిదా? అంటే కాదు.ఇది ప్రమాదవశాత్తు జరిగిందని సాక్షాత్తూ కేంద్ర మంత్రే చెప్పారు. పోనీ.. ఈఘటన.. ప్రభుత్వ నిబంధనల ఉల్లంఘనల కారణంగా జరిగిందా? అంటే.. దీనికి రాష్ట్ర సర్కారుకు సంబంధం లేదు. అయినప్పటికీ.. ఈ ఘటనను ప్రభుత్వానికి, ముఖ్యంగా మంత్రి లోకేష్‌కు ముడిపెట్టి.. గుడివాడ అమర్నాథ్ వ్యాఖ్యలు చేయడం.. బాధితులను పరామర్శించడాన్ని కూడా తప్పుపట్టేలా మాట్లాడడం వంటివి సరికాదని అంటున్నారుఏదైనా ఉంటే.. సమయం చూసుకుని ప్రభుత్వానికి సూచనలు చేయొచ్చని.. ప్రతిపక్ష(ప్రధానకాదు) పార్టీగా వైసీపీ తరఫున కూడా బాధితులను ఆదుకునేందుకు ప్రయత్నించవచ్చని చెబుతున్నారు. కానీ, ఈ బాధ్యతలను మరిచిన గుడివాడ.. మీడియా సమావేశాలు పెట్టి మంత్రిని విమర్శించడమే పనిగా పెట్టుకోవడంపై విశాఖ వాసులే.. నవ్విపోతున్నారు

టీడీపీ, జనసేన

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌లు.. కూటమి ప్రభుత్వంలో కీలక రోల్ పోషిస్తున్న విషయం తెలిసిందే. జనసేన పార్టీ అధినేతగా పవన్ కల్యాణ్, టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేష్ వ్యవహరిస్తున్నారు. తాజాగా తొలిసారి ఒకే సమయంలో ఇద్దరు నేతలుకూడా విశాఖలో పర్యటించారు. సోమవారం సాయంత్రం విశాఖలోని స్టీల్‌ప్లాంట్ జరిగిన ఘోర ప్రమాదంలో 8 మంది మృతి చెందడం తో పాటుపలువురు గాయపడ్డారు. వీరిని పరామర్శించేందుకు ఇరువురు నాయకులు విశాఖలో పర్యటించారు.రష్యా పర్యటనకు వెళ్లిన.. మంత్రి నారా లోకేష్.. ఈ రోజు ఉదయమే.. హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఈ క్రమంలో ఆయన విదేశీ పర్యటన బడలికతో మంగళవారం రెస్ట్ తీసుకోవాలని, కుటుంబ సభ్యులతో గడపాలని అనుకున్నారు. కానీ, విశాఖలో జరిగిన దుర్ఘటనతో ఆయన ఉదయం 10 గంటలకే హైదరాబాద్ నుంచి నేరుగా విశాఖకు చేరుకున్నారు. ఇక, జనసేన అధినేత పవన్ కల్యాణ్.. కూడా మంగళగిరి నుంచి నేరుగా విశాఖకు చేరుకుని.. బాధితులను పరామర్శించారు.విశాఖ స్టీల్ ప్లాంట్ బాధితుల పరామర్శకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌లు వచ్చినా.. ఇద్దరూ ఎలాంటి గందరగోళానికి తావివ్వకుండా.. పనిని పంచుకున్నట్టు స్పష్టమైంది. మంత్రి లోకేష్.. నేరుగా ఈ ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించేందుకు వెళ్లారు. వారితో మాట్లాడి.. ఓదార్చారు. వారితో కలిసి కూర్చుని వారి బాధను పంచుకున్నారు. బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం నూరిపోశారు.ఇక, పవన్ కల్యాణ్.. మంగళగిరి నుంచి నేరుగా విశాఖకు చేరుకున్నా.. అక్కడి నుంచి ప్రమాదంలో తీవ్రంగా గాయపడి వైద్యశాలలో చికిత్స పొందుతున్న వారి వద్దకు వెళ్లారు. వారిని పరామర్శించారు. వారికి అందుతున్న వైద్యాన్ని, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితులతో నేరుగా మాట్లాడి వారి నుంచి కొంత సమాచారం తెలుసుకున్నారు. వారికి ధైర్యం చెప్పారు.ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. కాగా.. ఇరువురు నేతలు.. వేర్వేరుగా మీడియాతో మాట్లాడారు. నిజానికి ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు నాన్ ప్లాన్‌గా వ్యవహరించే పరిస్థితి ఉంటుంది. కానీ, పవన్, లోకేష్‌లు బాధితుల పరామర్శలో భాగం అయ్యే విషయంలో జాగ్రత్తలు తీసుకుని విమర్శలకు తావులేకుండా వ్యవహరించారు.

## మధ్యప్రదేశ్ బీజేపీ నాయకులకు సమాచారం ఇచ్చింది తెలంగాణ కాంగ్రెస్ నాయకులే

### బాంబ్ పేల్చిన మధ్యప్రదేశ్ బీజేపీ మంత్రి

భోపాల్ మీనాక్షి నటరాజన్ మీద కేసు గురించి మాకు తెలంగాణ కాంగ్రెస్ నాయకుల నుండే రిపోర్ట్ వచ్చిందని ఆ రాష్ట్ర మంత్రి కైలాష్ వెల్లడించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉంది.. అంటే అర్థం చేసుకోండి. కాంగ్రెస్ పార్టీలో వాళ్ళే మాకు ఈ సమాచారం ఇచ్చారని అయనఅన్నారు.

## కాళ్ల బేరానికి టర్కీ...

న్యూఢిల్లీ, జూన్ 10, టర్కీ మొన్నటి దాకా పాకిస్తాన్ కు వంత పాడింది. అంతటి భూకంపం లో కూడా భారత్ సహాయం చేస్తే ఆ విషయాన్ని కూడా మర్చిపోయి.. జమ్ము కాశ్మీర్ విషయంలో పాకిస్తాన్ ను విపరీతంగా సపోర్ట్ చేసింది. అంతర్జాతీయ వేదికలలో పాకిస్థాన్ దేశాన్ని వెనకేసుకొచ్చింది. మన దేశం మీద లేనిపోని విమర్శలు చేసింది. వీటన్నిటినీ కూడా భారత్ నిశ్శబ్దంగా చూస్తూ ఉండిపోయింది. టర్కీ మాదిరిగా అరవలేదు.. అంతర్జాతీయ వేదికల మీద మాట్లాడలేదు.భారత్ మీద ఇష్టానుసారంగా మాట్లాడి.. పాకిస్తాన్ దేశానికి వంత పాడిన టర్కీకి ఇప్పుడు అసలు విషయం అర్థమవుతోంది. మధ్య ఆసియాలో యుద్ధాలు.. ఆర్థికంగా ఒత్తిడి.. పర్యాటక రంగంపై తీవ్రమైన ప్రభావం.. ఇవన్నీ కూడా టర్కీ దేశాన్ని తీవ్రమైన ఆలోచనలో పడేశాయి. ఇన్నాళ్లపాటు భారతదేశంతో విరోధం కొనసాగించిన టర్కీ ఇప్పుడు ఆకస్మాత్తుగా స్నేహం గుర్తుకొచ్చింది. అందువల్లే భారతదేశంతో మిత్రమా రా.. నాతో చేతులు కలుపు అన్నట్టుగా సంకేతాలు ఇస్తుంది. అయితే దీనిని భారత్ సరిగా పట్టించుకోవడం లేదు. టర్కీ బుద్ధి వచ్చేలా చేసేందుకు భారతదేశం గట్టిగా అరవలేదు.. ప్రపంచ వేదికల ముందు పిచ్చిపిచ్చిగా మాట్లాడలేదు. కేవలం లెక్కలు మాత్రమే వేసింది. ఆ లెక్కలు టర్కీ మొత్తాన్ని కదిలించాయి. లేని భూకంపాన్ని తెప్పించాయి. దీంతో టర్కీ కి ఇండియా అంటే ఏంటి.. నరేంద్ర మోడీ అంటే ఏంటో తెలిసింది. అందువల్లే కాళ్ళ బేరానికి వచ్చింది.చైనాలో యుగర్ ముస్లింల మీద దాడి చేస్తుంటే టర్కీ మాట్లాడలేదు. ఇరాన్, యోమన్, ఇరాక్ దేశాలలో ముస్లింలు చనిపోతుంటే టర్కీ మాట్లాడలేదు. కానీ కాశ్మీర్ విషయంలో మాత్రం గొంతు సవరించుకుంది. భారతదేశం మీద విష ప్రచారం చేసింది. భారత్ సైలెంట్ గా ఆర్మీనియా వైపు నడిచింది. సైప్రస్ మీద దృష్టి సారించింది. అంతేకాదు అత్యంత ఆధునికమైన ఆయుధాలను ఈ రెండు దేశాలకు ఇచ్చేందుకు సిద్ధమైంది. దీంతో భారత్ తనకు తెలియకుండానే తనకింద మంట పెడుతుందని టర్కీ కి అర్థమైంది. అందువల్లే ఇన్నాళ్లపాటు సాగించిన విరోధాన్ని.. శత్రుత్వాన్ని మర్చిపోయింది. స్నేహ హస్తాన్ని చాచింది.టర్కీని భారత్ నమ్మదు. అంతటి భూకంపం వచ్చినప్పుడు ప్రపంచ దేశాలు నిశ్శబ్దంగా ఉన్నప్పుడు భారత్ మాత్రమే టర్కీలో సహాయం చేసింది. మందుల నుంచి మొదలుపెడితే ఆహారం వరకు సరఫరా చేసింది. ఇవన్నీ మర్చిపోయి టర్కీ పాకిస్తాన్ దేశానికి జై కొట్టింది. దీనిని మనసులో పెట్టుకున్న భారత్ ఆర్మీనియా, గ్రీస్, సైప్రస్ దేశాలతో మాట్లాడింది. డిఫెన్స్ సహకారం పెంచింది.. ఫలితంగా టర్కీకి దిమ్మతిరిగే షాక్ ఇచ్చింది.ఆకాష్ యాంటీ మిస్సైల్ సిస్టమ్స్.. ఫినాక రాకెట్ లాంచర్స్.. స్వాతి రాడార్లు.. బ్రహ్మోస్.. ప్రళయ్ మిస్సైల్స్.. ఇవన్నీ కూడా ఇచ్చేస్తోంది. దీంతో టర్కీ అన్ని మూసుకుంది. నాతో కలువు అంటూ భారతదేశానికి సంకేతాలు పంపిస్తోంది. టర్కీ మాటలు భారత్ వింటుందా నెవర్.. ఎందుకంటే ఆ దేశం పాము లాంటిది.. పాలు పోసినా సరే విషమే చిమ్ముతుంది.

## భార్యను అనుమానంతో కాల్చి చంపిన భర్త

మల్కాజిగిరిలో దారుణ ఘటన చోటుచేసుకుంది. భార్యపై అనుమానంతో భర్త రివాల్వర్‌తో కాల్పులు జరిపి హత్య చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. మృతురాలు నిషా రాణిగా గుర్తించారు. నిందితుడు అరుణ్ గతంలో అక్రమంగా రివాల్వర్ కలిగి ఉన్న కేసులో అరెస్టై జైలు శిక్ష అనుభవించి, ఇటీవలే బెయిల్‌పై విడుదలైనట్లు సమాచారం.తన మొదటి భార్యకు విడాకులు ఇచ్చిన అరుణ్, ఆమె సొంత చెల్లెలైన నిషా రాణిని ఐదేళ్ల క్రితం వివాహం చేసుకున్నాడు. అయితే కొంతకాలంగా భార్యపై అనుమానం పెంచుకున్న అతడు, అదే కారణంతో ఈ ఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. హత్య అనంతరం పరారీలో ఉన్న నిందితుడి కోసం మల్కాజిగిరి పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## మైనర్ పై అత్యాచార కేసు రాయాలంటే రూ.10 వేలు లంచం డిమాండ్ చేసిన పోలీసులు



కలబుర్గి చెత్త ఏరుకునే మహిళ కుమార్తె (మైనర్)పై అత్యాచారం జరిగింది. ఈ కేసులో చార్జీషీట్ వేయాలని, మీకు అనుకూలంగా రాయాలంటే రూ.10 వేలు లంచం ఇవ్వాలని స్టేషన్ అధికారిణి జ్యోతి, ఏఎస్సై శివశరణప్ప బాలిక తల్లిని డిమాండ్ చేశారు.కూతురిపై అఘాయిత్యం జరిగి బాధపడుతుంటే, కర్ణాటకలోని కలబురగిలోని స్టేషన్ బజార్ పోలీసులు డబ్బుల కోసం వేధించడంతో ఆమె వేదనకు గురైంది. దీంతో కొందరు సామాజిక కార్యకర్తల సాయంతో లోకాయుక్తను ఆశ్రయించింది. ఆమె నుంచి జ్యోతి లంచం తీసుకుంటుండగా లోకాయుక్త పోలీసులు దా..డి చేశారు. లంచం తీసుకుంటూ మహిళా కానిస్టేబుల్ జ్యోతి లోకాయుక్తకు చిక్కగా, ఏఎస్సై శివశరణప్ప పరారయ్యాడు

## ప్రధాని గా మోదీ రికార్డు పూజలు జరిపిన బీజేపీ నేతలు



హైదరాబాద్ భారత ప్రజాస్వామ్య ప్రయాణంలో నేడు ఒక చారిత్రాత్మక మైలురాయి అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్ర రావు అన్నారు.ప్రధానమంత్రి నరేంద్రమోడీ భారతదేశంలో అత్యధిక కాలం సేవలందించిన ఎన్నికైన ప్రధానమంత్రిగా చరిత్ర సృష్టించడం ప్రతి భారతీయుడికి అపార గర్వకారణం.ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు తార్నాకలో పరమశివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మోదీ గారికి దీర్ఘాయుష్షు, సంపూర్ణ ఆరోగ్యం, అలాగే మాతృభూమి సేవలో మరింత శక్తి కలగాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 4,399 రోజుల ఈ సేవా ప్రయాణం కేవలం పదవీకాల రికార్డు మాత్రమే కాదు. శక్తివంతమైన, సమృద్ధిశాలి, అభివృద్ధి చెందిన, ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణంలో ఇది ఒక స్వర్ణిమ అధ్యాయం.మోదీ నాయకత్వంలో దేశం సేవ, సుశాసన్, గరీబ్ కల్యాణ్, వికసిత్ భారత్ సంకల్పంతో ముందుకు సాగుతోంది. ఆయన ప్రజా జీవితంలోని ప్రతి రోజు మా భారతి సేవకు, 140 కోట్ల భారతీయుల సంక్షేమానికి అంకితమైంది తెలిపారు.

## తమిళనాడులో మహిళలకు రక్షణగా శివంగులు

చెన్నై, జూన్ 10, (న్యూస్ పల్స్) తమిళనాడు సీఎంగా బాధ్యతలు చేపట్టిన నెల రోజులకు విజయ్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. మహిళల రక్షణ కోసం సింగప్పెన్ స్పెషల్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో కానిస్టేబుల్ మొదలు ఐజీ స్థాయి అధికారి వరకు అందరూ మహిళా పోలీసులే ఉంటారు. గతంలో ఆంధ్రప్రదేశ్‌లో జగన్ సర్కారు మహిళల కోసం ప్రత్యేకంగా దిశ పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేసిన తరహాలోనే.. దానికి మరింత అప్డేట్‌గా ఈ టాస్క్‌ఫోర్స్ పని చేస్తుందని భావిస్తున్నారు.తమిళనాడులో శాంతి భద్రతలపై తీవ్ర చర్చ జరుగుతున్న వేళ.. మహిళలకు రక్షణ కల్పించడమే లక్ష్యంగా సీఎం విజయ్ కీలక ముందడుగు వేశారు. సెంగప్పెన్ స్పెషల్ టాస్క్ ఫోర్స్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. తమిళనాడు సీఎంగా ప్రమాణం చేసిన సరిగ్గా నెల రోజులకు విజయ్ ఈ స్పెషల్ టాస్క్‌ఫోర్స్‌ను ప్రారంభించడం విశేషం. స్త్రీలు, బాలికల భద్రత కోసం ఈ స్పెషల్ టాస్క్‌ఫోర్స్ విభాగం పని చేస్తుంది. సింగప్పెన్ అంటే తమిళంలో సింహం లాంటి అమ్మాయి అని అర్థం. ఈ టాస్క్‌ఫోర్స్ విభాగంలో కానిస్టేబుల్ నుంచి ఐజీ స్థాయి వరకు అందరూ మహిళా పోలీసులే ఉంటారు. ఈ విభాగంలో పని చేసే వారికి మార్షల్ ఆర్ట్స్‌తోపాటు ఆయుధాల వినియోగం, బైక్ నడపడంపై శిక్షణ ఇస్తారుమహిళలపై వేధింపులు జరిగే కాలేజీలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు లాంటి రద్దీ ప్రాంతాల్లో పెట్రోలింగ్ నిర్వహించడం ద్వారా నేరాలు జరగకుండా ఈ టాస్క్‌ఫోర్స్ చూస్తుంది. ప్రత్యేకమైన యూనిఫామ్‌లో సింగప్పెన్ మహిళా పోలీసులు బైకులపై రోడ్ల మీద తిరుగుతుంటారు. దీని వల్ల ఆకతాయిలు భయపడతారు. మహిళలు స్వేచ్ఛగా సంచరించడానికి అవకాశం ఉంటుంది. కొన్ని సందర్భాల్లో వీరు మఫ్టీలో సాధారణ మహిళల్లా తిరుగుతూ ఆకతాయిల ఆట కట్టిస్తారు. ఈ టాస్క్‌ఫోర్స్‌లో పని చేసే వారికి బాడీ కెమెరాలు, జీపీఎస్ ట్రాకింగ్ వాహనాలను అందిస్తారు. మహిళా హెల్ప్ లైన్ నంబర్లు లేదా అత్యవసర కాల్ నంబర్‌కు వచ్చే కాల్స్‌ను ఈ టాస్కోఫోర్స్ కంట్రోల్ రూమ్ నిరంతరం పర్యవేక్షిస్తుంది.సింగప్పెన్ టాస్క్‌ఫోర్స్‌ను ప్రారంభించిన సందర్భంగా విజయ్ మాట్లాడుతూ.. 'ఈ టాస్క్‌ఫోర్స్ నా హృదయానికి ఎంతో దగ్గరగా ఉంటుంది. తమిళనాడులోని ప్రతి కుటుంబాన్ని రక్షించాలనే ప్రభుత్వ నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుంది. మహిళల రక్షణకు, మన కుటుంబాల భద్రతకు కట్టుబడి ఉన్నాం. ఇది కేవలం ఎన్నికల హామీ కాదు.. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే సింగప్పెన్ స్పెషల్ టాస్క్‌ఫోర్స్‌ను ప్రారంభించడం ద్వారా కీలక ముందడుగు వేశాం. డ్రగ్స్ నిర్మూలన, మహిళల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ అనే మూడు అంశాలపై మా ప్రభుత్వం దృష్టి సారిస్తుంది. తమిళనాడును పూర్తిగా డ్రగ్స్ రహితంగా మార్చాలి. గతాన్ని తవ్వుకుంటూ కూర్చోవాలని మేం అనుకోవడం లేదు. సురక్షిత భవిష్యత్తును అందించడంపైనేమాఫోకస్‌ఉంది. మహిళలపై నేరాలనుఏమాత్రంసహిం చబోం.నిందితులకు కఠిన శిక్షలుపడేలాచూస్తాం. ఆశిక్షలుచూశాక, నేరాలు చేయాలంటే ఇతరులు భయపడేలా చేస్తాం'అనివిజయ్ వ్యాఖ్యానించారు. హైదరాబాద్ శివార్లలో 'దిశ' ఘటన జరిగిన తర్వాత ఏపీలో ఆ సమయంలో అధికారంలో ఉన్న జగన్ సర్కారు మహిళల రక్షణ కోసం దిశ చట్టం తీసుకొచ్చి.. రాష్ట్రవ్యాప్తంగా దిశ పేరిట మహిళా పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. దిశ యాప్‌ను సైతం నాటి ప్రభుత్వం తీసుకొచ్చింది. ఈ యాప్‌లోని ఎస్ఓఎస్ బటన్ నొక్కితే లేదా ఫోన్‌ను గట్టిగా ఊపితే బాధితురాలి లైవ్ లొకేషన్ సమీపంలోని దిశ పోలీసు స్టేషన్‌కు, కంట్రోల్ రూమ్‌కు చేరేలా రూపకల్పన చేశారు. తమిళనాడులోని విజయ్ సర్కారు తీసుకొచ్చిన సింగప్పెన్ స్పెషల్ టాస్క్‌ఫోర్స్ కూడా ఇదే తరహాలో ఉంటుంది. మహిళలపై నేరాలు జరగకుండా చూసే విషయంలో దిశతో పోలిస్తే ఈ టాస్క్‌ఫోర్స్‌ను కొంత మెరుగుపర్చారు.

## అంబులెన్స్లోనే సుఖప్రసవం..

### 108 సిబ్బంది సమయస్ఫూర్తితో తల్లీబిడ్డలు క్షేమం

మేడ్చల్ ఉప్పల్ నియోజకవర్గంలోని నాచారం ప్రాంతానికి చెందిన నిషా భాను (27), రెండో కాన్పు సమయం రావడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఉప్పల్ 108 అంబులెన్స్ సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నాగరాజు, పైలట్ ఉపేందర్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని గర్భిణిని ఆస్పత్రికి తరలించడం ప్రారంభించారు. అయితే మార్గమధ్యలో పురిటి నొప్పులు తీవ్రం కావడంతో డాక్టర్ల సూచనలతో, అంబులెన్స్లోనే ప్రసవం నిర్వహించారు. సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో నిషా భాను పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు. అనంతరం తల్లి, శిశువును సురక్షితంగా ఉప్పల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స కోసం చేర్పించారు. ప్రస్తుతం తల్లీబిడ్డలు ఇద్దరూ క్షేమంగా ఉన్నారు. అత్యవసర పరిస్థితిలో చాకచక్యంగా స్పందించి సురక్షిత ప్రసవం జరిపిన ఉప్పల్ 108 అంబులెన్స్ సిబ్బంది నాగరాజు, ఉపేందర్ల సేవలను కుటుంబ సభ్యులు, స్థానికులు ప్రశంసించారు. వారి సమయస్ఫూర్తి కారణంగా తల్లీబిడ్డలు సురక్షితంగా ఉండటంతో అందరూ హర్షం వ్యక్తం చేశారు.

# కిషన్ వర్సెస్ రేవంత్



హైదరాబాద్, జూన్ 10, (తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల కాలంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని టార్గెట్ చేశారు. బీజేపీపై పదే పదే విమర్శలు చేస్తున్నారు. గత రెండేళ్లలో బీజేపీపై ఇలాంటి, ఈ స్థాయిలో రేవంత్ రెడ్డి విమర్శలు చేయలేదు. కానీ గత కొన్ని రోజుల నుంచి బీజేపీ కేంద్ర నాయకత్వం, మోదీ, కిషన్ రెడ్డిలతో సహా అందరిపైనా విమర్శలు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం సహాయ నిరాకరణ చేస్తుందన్నది రేవంత్ రెడ్డి ఆరోపణ. అయితే బీజేపీ నేతలు మాత్రం పాలన చేతకాక కేంద్ర ప్రభుత్వం పై రేవంత్ రెడ్డి విమర్శలు చేస్తున్నారంటున్నారు. గత కొద్ది రోజులుగా జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే రేవంత్ రెడ్డి తనకు ప్రధాన ప్రత్యర్థి బీఆర్ఎస్ కాదని, బీజేపీ మాత్రమేనని ఫిక్సయినట్లు తెలిసింది.తెలంగాణలో ధాన్యం కొనుగోలు చేయడం లేదని అన్నదాతలు ఆందోళనకు దిగుతున్నారు. అయితే ఇందుకు కేంద్ర ప్రభుత్వం సహకరించడం లేదని రేవంత్ రెడ్డి చెబుతున్నారు. మరో వారం రోజుల్లో 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తమ ప్రభుత్వం సేకరిస్తుందని, దానిని కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు. అందుకు కిషన్ రెడ్డి కూడా కేంద్రంతో సహకరించాలని కోరుతున్నారు. కేంద్ర ప్రభుత్వంలో రాష్ట్రానికి రావాల్సిన అనుమతులను కిషన్ రెడ్డి కావాలని అడ్డుకుంటున్నారంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. మెట్రో రైలు విస్తరణ, మూసీ సుందరీకరణ పనులకు కేంద్రం సహకరించకపోవడానికి కిషన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం పెద్దలతో మాట్లాడినందునేనని రేవంత్ ఆరోపిస్తున్నారు.అలాగే తుమ్మడి హట్టి ప్రాజెక్టుకు సంబంధించి అవసరమైన స్థలం కోసం మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ తో చర్చించాలనుకున్నప్పటికీ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాత్రం అందుకు సహకరించడం లేదని చెబుతున్నారు. ఇలా దాదాపు అన్ని అంశాల్లోనూ కేంద్ర ప్రభుత్వంతో పాటు కిషన్ రెడ్డిని కూడా రేవంత్ రెడ్డి టార్గెట్ చేయడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల కోసమే ఈ విమర్శలు చేస్తున్నారని బీజేపీ ఆరోపిస్తుంది. బీజేపీ తెలంగాణలో పుంజుకుంటుందని భావించి రేవంత్ రెడ్డి డైవర్షన్ డ్రామాలకు తెరలేపుతున్నారంటూ బీజేపీ చీఫ్ రామచంద్రరావు లాంటి నేతలు ఆరోపిస్తున్నారు. మొత్తం మీద తెలంగాణ రాజకీయాల్లో రేవంత్ వర్సెస్ కిషన్ రెడ్డి మధ్య మాటల యుద్ధం వాడి వేడిగా జరుగుతుంది.

# టార్గెట్ బీఆర్ఎస్

హైదరాబాద్, జూన్ 10, తెలంగాణ రాజకీయాల్లో ఇటీవల ఒక స్పష్టమైన మార్పు గమనించవచ్చు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన రాజకీయ విమర్శల పంథాను పూర్తిగా మార్చేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీకి ప్రధాన శత్రువుగా ఉన్న బీఆర్ఎస్, దాని అధినేత కేసీఆర్‌లను టార్గెట్ గా చేసుకుని ఆయన విరుచుకుపడేవారు. కానీ ఇప్పుడాయన రూట్ మార్చారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై విమర్శల బాణాలు ఎక్కుపెట్టారు. ఎక్కడ బహిరంగ సభ జరిగినా కిషన్ రెడ్డి లక్ష్యంగా ఆయన ఘాటు వ్యాఖ్యలు చేస్తున్నారు. “ఈ నెల 15వ తేదీ తర్వాత కిషన్ రెడ్డి సంగతి చూస్తాం” అంటూ సీఎం రేవంత్ రెడ్డి విసిరిన తాజా సవాల్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.అసలు రేవంత్ రెడ్డి కేసీఆర్‌ను కాదని, కిషన్ రెడ్డిని ఎందుకు టార్గెట్ చేసుకుంటున్నారనేదానిపై ఆరా తీస్తే.. దీని వెనుక అనేక వ్యూహాలు దాగి ఉన్నట్టు అర్థమవుతోంది. తెలంగాణలో ప్రాంతీయ పార్టీగా ఉన్న బీఆర్ఎస్‌ను పూర్తిగా నిస్తేజం చేసి మూడో స్థానానికి పరిమితం చేయడమే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యం. రాష్ట్రంలో ప్రధాన పోటీ కేవలం జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీల మధ్యే ఉందనే వాతావరణాన్ని కల్పించడం ద్వారా, రాబోయే ఎన్నికల నాటికి ద్విముఖ పోరు జరిగేలా రేవంత్ రెడ్డి పావులు కదుపుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోవడం, ఆ తర్వాత పార్లమెంట్ ఎన్నికల్లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోవడంతో బీఆర్ఎస్ క్యాడర్, ఓటు బ్యాంక్ బలహీనపడింది. ఈ తరుణంలో బీఆర్ఎస్‌ను ఇంకా టార్గెట్ చేయడం వల్ల ఆ పార్టీకి అనవసర మైలేజ్ ఇచ్చినట్లవుతుందని రేవంత్ భావిస్తున్నారు. అందుకే బీజేపీని ప్రధాన ప్రత్యర్థిగా నిలబెడుతున్నారు.క్షేత్రస్థాయిలో బలపడుతున్నట్లు కనిపిస్తున్న బీజేపీని ప్రధాన శత్రువుగా చూపించడం వెనుక పెద్ద ఓటు బ్యాంక్ వ్యూహం ఉంది. రాష్ట్రంలో బీజేపీని వీలైనంతగా టార్గెట్ చేయడం ద్వారా యాంటీ బీజేపీ ఓట్లన్నీ ముఖ్యంగా మైనారిటీలు, దళితులు, వెనుకబడిన వర్గాల ఓట్లు చీలిపోకుండా ఏకపక్షంగా కాంగ్రెస్ వైపు ఏకీకృతం అవుతాయని రేవంత్ రెడ్డి అంచనా వేస్తున్నారు. మైనారిటీ ఓటర్లలో బీఆర్ఎస్‌పై నమ్మకం తగ్గితే, ఆ ఓట్లు కాంగ్రెస్‌కే పడాలంటే బీజేపీని పెద్ద శత్రువుగా చూపించడం రేవంత్‌కు అత్యంత అవసరం.కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని టార్గెట్ చేయడం ద్వారా రేవంత్ రెడ్డి తెలంగాణ సెంటిమెంట్‌ను మళ్లీ తెరపైకి తెస్తున్నారు. మోదీ గుజరాత్‌లో సబర్మతి నదిని అభివృద్ధి చేసుకుంటే ఆహా ఓహో అనే కిషన్ రెడ్డి, తాము మూసీ నదిని ప్రక్షాళన చేస్తామంటే ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించడం వెనుక ప్రాంతీయ సెంటిమెంట్‌ను రచ్చకెక్కించే వ్యూహం ఉంది. చేవెళ్ల, మెదక్, మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్ ఎంపీలుగా బీజేపీ నేతలే ఉన్నా.. కేంద్రం నుండి రాష్ట్రానికి నిధులు తేవడంలో వారు విఫలమయ్యారని ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా, బీజేపీని బలహీనపరచాలని రేవంత్ చూస్తున్నారు.దీనికి కౌంటర్‌గా బీజేపీ సైతం రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నేరుగా ఢీకొట్టడానికే మొగ్గు చూపుతోంది. రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలను, కేంద్ర పెద్దలతో ఆయన జరిపే భేటీలను కిషన్ రెడ్డి క్షుణ్ణంగా గమనిస్తూ విమర్శలు గుప్పిస్తున్నారు. తాము కూడా బీఆర్ఎస్‌ను పక్కన పెట్టి, కేవలం కాంగ్రెస్ వైఫల్యాలనే ఎండగట్టడం ద్వారా తెలంగాణలో తామే ప్రత్యామ్నాయ శక్తి అని నిరూపించుకోవాలని బీజేపీ భావిస్తోంది. అంటే, ఉభయ పక్షాలు పరస్పరం లబ్ధి పొందేలా, బీఆర్ఎస్ ఉనికిని క్రమంగా తుడిచిపెట్టేలా ఈ ద్విముఖ పోరు వ్యూహానికి ఇరు పార్టీలూ సహకరించుకుంటున్నాయనే భావన వ్యక్తమవుతోంది.సీఎం రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న ఈ సరికొత్త రాజకీయ వ్యూహం తెలంగాణను భవిష్యత్తులో కేవలం రెండు జాతీయ పార్టీల రణరంగంగా మార్చబోతోంది. రాబోయే 24 నెలల కాలం అభివృద్ధిపైనే దృష్టి పెడతామని చెబుతూనే, రాజకీయంగా ప్రత్యర్థులను కోలుకోకుండా చేయడం రేవంత్ మార్క్ పాలిటిక్స్ కు నిదర్శనం.

# సంక్షేమ హాస్టల్స్

## డైట్ ఛార్జీలు, కాస్మెటిక్ రుసుములు పెంపు

హైదరాబాద్, జూన్ 10, దళిత, గిరిజన, వెనుకబడిన వర్గాల విద్యా సాధికారత కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక చర్యలు చేపడుతోందని డిప్యూటీ సీఎం భట్టి వ్యాఖ్యానించారు. ఇందులో భాగంగా హైదరాబాద్ లోయర్ ట్యాంక్‌బండ్‌లో రూ.110 కోట్లతో పది అంతస్తుల అంబేద్కర్ నాలెడ్జ్ టవర్‌ను నిర్మించనున్నట్లు చెప్పారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో నాలెడ్జ్ సెంటర్లను ఏర్పాటు చేయడంతో పాటు, సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు భోజన రుసుములను 40 శాతం, కాస్మెటిక్ ఛార్జీలను 200 శాతం పెంచుతూ ప్రతి నెలా నిధులు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు.తెలంగాణ రాష్ట్రంలోని దళిత, గిరిజన, బడుగు, బలహీనవర్గాల విద్యార్థులను ప్రపంచస్థాయి పోటీకి సన్నద్ధం చేసేలా విద్యా సాధికారత కోసం ప్రభుత్వం చరిత్రాత్మక చర్యలు చేపడుతోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. హైదరాబాద్ లోయర్ ట్యాంక్‌బండ్‌లోని అంబేద్కర్ భవన్ ప్రాంగణంలో రూ.110 కోట్ల భారీ అంచనా వ్యయంతో నిర్మించతలపెట్టిన ప్రతిష్టాత్మక అంబేద్కర్ నాలెడ్జ్ టవర్ నిర్మాణ స్థలాన్ని సోమవారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. అంబేద్కర్ నాలెడ్జ్ టవర్ అనేది కేవలం ఇటుకలు, సిమెంట్‌తో కట్టే సాధారణ భవనం కాదని, కోట్ల మంది దళిత, గిరిజన, వెనుకబడినవర్గాల యువత భవిష్యత్తును సరికొత్తగా తీర్చిదిద్దే ఒక విజ్ఞాన క్షేత్రమని అభివర్ణించారు. అధునాతన హంగులతో సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు పది అంతస్తుల భారీ నిర్మాణంగా ఈ టవర్‌ను రూపుదిద్దనున్నట్లు వెల్లడించారు. ఈ భవనంలో అంతర్జాతీయ స్థాయి డిజిటల్ లైబ్రరీలు, అత్యాధునిక ఈ-లెర్నింగ్ సెంటర్లు, ఉన్నత విద్యా పరిశోధన విభాగాలు, సివిల్స్, ఇతర పోటీ పరీక్షల ఉచిత శిక్షణ కేంద్రాలు, అంతర్జాతీయ సెమినార్ల కోసం కాన్ఫరెన్స్ హాళ్లు, నిపుణులతో కెరీర్ గైడెన్స్ యూనిట్లను అందుబాటులోకి తీసుకురానున్నట్లు వివరించారు. పేద విద్యార్థులు ఖరీదైన కోచింగ్‌ల కోసం హైదరాబాద్‌కు వచ్చి ఇబ్బంది పడకుండా తమ సొంత జిల్లాల పరిధిలోనే శిక్షణ పొందేలా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు.రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లలో చదువుకుంటున్న విద్యార్థుల ఇబ్బందులను తొలగించేందుకు ఇక నుంచి ప్రతి నెలా డైట్, కాస్మెటిక్ రుసుములను బకాయిలు లేకుండా సకాలంలో విడుదల చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి హామీ ఇచ్చారు. గత పదేళ్ల భారాస పాలనలో విద్యార్థుల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేశారని విమర్శించిన ఆయన.. ప్రస్తుత మార్కెట్ ధరలకు అనుగుణంగా తమ ప్రభుత్వం భోజన రుసుములను 40 శాతం, కాస్మెటిక్ ఛార్జీలను ఏకంగా 200 శాతం పెంచి ఇస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా శిథిలావస్థకు చేరిన సంక్షేమ హాస్టళ్ల పునర్నిర్మాణాన్ని అత్యంత ప్రాధాన్యతతో చేపట్టామని ఇందులో భాగంగానే నింబోలిఅడ్డాలోని చారిత్రాత్మక ఎస్సీ హాస్టల్‌కు నూతన భవనాన్ని యుద్ధప్రాతిపదికన నిర్మిస్తున్నట్లు తెలిపారు

# అమ్మకాలలో విస్కీదే టాప్

హైదరాబాద్, జూన్ 10, తెలంగాణ మద్యం విక్రయాల్లో అత్యధిక వాటా విస్కీదేనని గణాంకాలు చెబుతున్నాయి. దక్షిణాది రాష్ట్రాలతో పోలిస్తే.. తెలంగాణలో మద్యం ప్రియులు.. విస్కీకే ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నారు. ఇక త్వరలోనే తెలంగాణలో మద్యం ధరలు పెంచేందుకు సర్కార్ ప్రయత్నాలు చేస్తుండటంతో.. విస్కీ లవర్స్‌కు షాక్ తప్పదనే వాదనలు వినిపిస్తున్నాయి. మద్యం ధరల పెంపు ప్రతిపాదనలతో మందుబాబుల్లో తెలియని ఆందోళన నెలకొంది.తెలంగాణలోని ఏ వైన్స్, ఏ బార్‌లోకి వెళ్లినా విస్కీ అమ్మకాలే ఎక్కువగా ఉంటాయి. ప్రస్తుతం వేసవి కాలం సందర్భంగా ఎండవేడిమిని తట్టుకునేందుకు మద్యం ప్రియులు.. చల్లని బీర్లు తాగుతున్నా.. విస్కీ అమ్మకాలే అత్యధికంగా ఉంటాయని లెక్కలు చెబుతున్నాయి. తెలంగాణ మద్యం మార్కెట్‌లో విస్కీదే సింహభాగం ఉంటుంది. తక్కువ ధర బ్రాండ్ల మద్యం దగ్గరి నుంచి ఖరీదైన బ్రాండ్ల వరకు మందుబాబులు విస్కీకే ఓటేస్తున్నారు. మరీ ముఖ్యంగా దక్షిణ భారతదేశ రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో విస్కీ వినియోగం అత్యధికంగా ఉంది. ఇదే సమయంలో.. తొందర్లోనే రాష్ట్రంలో మద్యం ధరలు పెంచేందుకు అధికారులు కసరత్తులు చేస్తున్న నేపథ్యంలో విస్కీ ప్రియుల జేబుకు చిల్లు తప్పదనే ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి.2026లో మద్యం మార్కెట్ గణాంకాల ప్రకారం.. తెలంగాణలో అమ్ముడు అవుతున్న ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్‌లో విస్కీ వాటా ఏకంగా 84.89 శాతం ఉన్నట్లు వెల్లడైంది. దీంతో దేశంలోనే అత్యంత ఎక్కువ విస్కీ విక్రయించే రాష్ట్రాల్లో తెలంగాణ కూడా ఒకటిగా నిలిచింది. ఇది కర్ణాటకలో 76.50 శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 55 శాతం మాత్రమే ఉంది. మరోవైపు.. తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాల్లో ఇప్పటికీ బ్రాండీ వినియోగమే ఎక్కువగా ఉండటం గమనార్హం. హైదరాబాద్‌లోని ఐటీ, సర్వీస్ సెక్టార్ ఉద్యోగుల్లో పెరుగుతున్న డిమాండ్ కారణంగా బ్రీజర్ల వాటా 3.32 శాతంగా నమోదైనట్లు గణాంకాలు పేర్కొంటున్నాయి.తెలంగాణలో విస్కీ అంటే కేవలం మద్యం మాత్రమే కాదని.. సామాజిక జీవనంలో ఒక భాగమైపోయిన అలవాటు అని హైదరాబాద్‌కు చెందిన లిక్కర్ మార్కెట్ విశ్లేషకుడు ఒకరు చెప్పారు. అందుకే మద్యం ధరలు పెరిగితే.. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలోని కుటుంబాలు, రిటైల్ వ్యాపారులు, హాస్పిటాలిటీ రంగంపై ప్రభావం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు.తెలంగాణలో మీడియం, ప్రీమియం విస్కీ బ్రాండ్లకు క్రమంగా డిమాండ్ పెరుగుతోంది. మొత్తం విస్కీ అమ్మకాల్లో 45.9 శాతం క్వార్టర్ రూ.170 నుంచి రూ.260 మధ్య ధర కలిగిన బాటిళ్లే ఉండటం గమనార్హం. ఇక రూ.110 ధర కలిగిన క్వార్టర్ల వాటా 22.69 శాతం ఉండగా.. రూ.140-160 ధరల విస్కీలు 21.07 శాతం అమ్మకాలు అయినట్లు లెక్కలు చెబుతున్నాయి. అదే సమయంలో రూ.270-రూ.350 ధరల ప్రీమియం విస్కీల వాటా 6.54 శాతం కాగా.. రూ.350 కంటే ఎక్కువ ధర కలిగిన ప్రీమియం బ్రాండ్ల వాటా 3.8 శాతంగా ఉంది. తెలంగాణలో అమ్ముడయ్యే ప్రతీ 10 ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్ బాటిళ్లలో దాదాపు 9 బాటిళ్లు విస్కీయే కావడం విశేషం.ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్‌లో విస్కీ తర్వాత బ్రాండీ నిలిచింది. బ్రాండీ వాటా కేవలం 9.21 శాతం మాత్రమే ఉంది. ఆ తర్వాత వోడ్కా 1.24 శాతం, వైన్ 0.88 శాతం, రమ్ 0.32 శాతం, జిన్ 0.09 శాతం, లిక్యూర్ 0.04 శాతం, టెకిలా కేవలం 0.01 శాతం మాత్రమే వాటాను కలిగి ఉన్నాయి. ఒకప్పుడు దక్షిణ భారత రాష్ట్రాల్లో బ్రాండీకి భారీగా డిమాండ్ ఉండేది. అయితే తెలంగాణలో ప్రస్తుతం అది భారీగా తగ్గిపోయింది. బ్రాండీ విభాగంలో కూడా రూ.150 నుంచి రూ.200 మధ్య ధరల ఉత్పత్తులే 63.99 శాతం అమ్మకాలను సాధిస్తున్నాయి.మరోవైపు.. తెలంగాణలో బీర్ అమ్మకాల్లో కూడా కీలక మార్పులు కనిపిస్తున్నాయి. ఇప్పటివరకు స్ట్రాంగ్ బీర్‌కు ఎక్కువ ఆదరణ ఉండగా.. ప్రస్తుతం లైట్ బీర్ వైపు మందుబాబులు ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు. మొత్తం బీర్ అమ్మకాలలో లైట్ బీర్లు 55.97 శాతం ఉండగా.. 44.03 శాతం స్ట్రాంగ్ బీర్ల వాటా నమోదైంది. మార్కెట్ వర్గాల ప్రకారం.. తక్కువ ఆల్కహాల్ ఉన్న పానీయాల వైపు యువత మొగ్గు చూపుతున్నారని తెలుస్తోంది.

# పెట్రోల్ ఎఫెక్ట్...

## పిల్లల పై ట్రాన్స్ పోర్టు చార్జీల భారం

హైదరాబాద్, జూన్ 10, పశ్చిమాసియా యుద్ధ ప్రభావం స్కూల్ విద్యార్థులపైనా పడుతోంది. యుద్ధం కారణంగా ముడి చమురు ధరలు భారీగా పెరగడంతో.. కేంద్ర ప్రభుత్వం కూడా దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 3 సార్లు పెట్రోల్, డీజిల్ ధరలను పెంచింది. ఈ నేపథ్యంలోనే పెట్రోల్, డీజిల్‌తో నడిచే ఆటోలు, ప్రైవేటు కార్లు కూడా ధరలు పెంచేస్తున్నాయి. ఇక త్వరలోనే స్కూళు ప్రారంభం కానుండగా.. విద్యార్థుల ట్రాన్స్‌పోర్ట్ ఫీజులను ఆయా వాహనదారులు పెంచేస్తున్నారు. దీంతో స్కూల్ పిల్లల తల్లిదండ్రులకు ఈ పెంపు కూడా అదనపు ఆర్థిక భారంగా మారుతోంది. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందు హైదరాబాద్‌లో స్కూల్ ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలు పెరిగినట్లు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ ధరలు పెరగడంతో.. ఆటో డ్రైవర్లు, ప్రైవేటు కార్లు ఒక్కో విద్యార్థిపై రూ.1000 నుంచి రూ.1200 వరకు ట్రాన్స్‌పోర్టు ఛార్జీలను పెంచినట్లు తల్లిదండ్రులు చెబుతున్నారు. ఇది తమకు అదనపు ఆర్థిక భారంగా మారుతోందని వాపోతున్నారు. గతేడాదితో పోలిస్తే రవాణా ఖర్చులు గణనీయంగా పెరిగినట్లు పేర్కొంటున్నారు. అయితే ఇంధన ధరలు పెరగడం వల్లే తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు వాహనదారులు తమ గోడు వెళ్లబోసుకుంటున్నారు. చమురు ధరలు ఒక్కసారిగా పెరగాయని.. తప్పనిసరి పరిస్థితుల్లో ట్రాన్స్‌పోర్టు ఛార్జీలు పెంచాల్సి వచ్చిందని చెబుతున్నారు.గతేడాది తమ ఇద్దరు పిల్లలకు కలిసి రూ.6 వేలు ట్రాన్స్‌పోర్టు ఛార్జీలు చెల్లించామని చెప్పిన ఓ మహిళ.. ఈ ఏడాది అది ఏకంగా రూ.7,500కి పెరిగినట్లు తెలిపారు. ఇక గత సంవత్సరం తమ ఒక్కగానొక్క పిల్లాడిని స్కూల్‌కు పంపించేందుకు ఆటోకు రూ.3,500 చెల్లించగా.. ఈ ఏడాది రూ.4,500కి పెంచారని మరో వ్యక్తి ఆవేదన వ్యక్తం చేశాడు. చమురు ధరలు పెరగకముందు హైదరాబాద్‌లో లీటరు పెట్రోల్ ధర రూ. 107.39.. డీజిల్ రూ. 95.64గా ఉండేది. పెంచిన తర్వాత.. పెట్రోల్ రూ. 115.73, డీజిల్ రూ.103.82గా కొనసాగుతున్నాయి. దీంతో లీటర్ పెట్రోల్, డీజిల్‌పై దాదాపు రూ.8 పెరుగుదల కనిపించింది.నగర వ్యాప్తంగా తమ పిల్లలను మంచి స్కూల్‌లో చదివించాలని భావిస్తున్న తల్లిదండ్రులు.. తమ ఇంటికి దూరంగా ఉన్న స్కూళ్లకు పిల్లలను పంపించేందుకు ఆటోలు, ప్రైవేటు కార్లను ఆశ్రయిస్తున్నారు. ఉదయం ఇంటి నుంచి స్కూల్‌కు తీసుకెళ్లి.. సాయంత్రం స్కూల్ నుంచి ఇంటికి తీసుకువచ్చేందుకు వాహనదారులు ట్రాన్స్‌పోర్టు ఫీజులు వసూలు చేస్తున్నారు. అయితే ఇలాంటి పరిస్థితి కేవలం హైదరాబాద్ నగరంలో మాత్రమే కాకుండా.. రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, పట్టణ ప్రాంతాల్లోనూ ఇలాగే ట్రాన్స్‌పోర్టు ఫీజులు పెంచేశారని సోషల్ మీడియాలో నెటిజన్లు పోస్టులు, కామెంట్లు పెడుతున్నారు.

# మెట్రో ప్రాజెక్ట్...

## 820 కోట్ల నష్టపరిహారం...

హైదరాబాద్, జూన్ 10, హైదరాబాద్ పాతబస్తీలో మెట్రో రైలు ప్రాజెక్టు పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. ఈ ప్రాజెక్టు కోసం చేపట్టాల్సిన భూసేకరణ ప్రక్రియ తుది దశకు చేరుకుంది. మొత్తం 888 ఆస్తులకు గాను 825 ఆస్తుల సేకరణ పూర్తయిందని, ఇది దాదాపు 93 శాతానికి సమానమని మెట్రో రైలు అధికారులు వెల్లడించారు.మిగిలిన ఆస్తులలో మూడు పురాతన కట్టడాలు వారసత్వ కట్టడాల పరిరక్షణ కమిటీ పరిశీలనలో ఉన్నాయి. 10 కోర్టు కేసులతో పాటు, మరికొన్ని ఆస్తుల వివాదాలు భూసేకరణ, పునరావాసం, రీసెటిల్‌మెంట్ అథారిటీ (ఎల్ఏఆర్ఆర్) పరిధిలో ఉన్నాయి. కొన్ని ఆస్తులు వక్ఫ్ బోర్డుకు చెందినవని తెలియక గతంలోనే కొనుగోలు చేశామని, ఇప్పుడు నోటీసులు ఇవ్వడంతో వివాదాలు మొదలయ్యాయని కొందరు పేర్కొంటున్నారు.బాధితులకు ఇప్పటికే సుమారు రూ. 820 కోట్ల పరిహారం చెల్లించినట్లు అధికారులు తెలిపారు. ఎంజీబీఎస్ నుంచి చంద్రాయణగుట్ట వరకు 7.5 కి.మీ. మార్గంలో దారుల్‌షిఫా, పాత హవేలీ, హరిబౌలి, అలీజా కోట, శాలిబండ, పంషీర్‌గంజ్, ఫలక్‌నుమా మీదుగా ఈ ప్రాజెక్టు వెళ్తుంది. చారిత్రక కట్టడాలకు హాని కలగకుండా పనులు చేపడుతున్నామని, అలీయాబాద్ వంటి ప్రాంతాల్లో త్వరలో కూల్చివేతలు జరిపి రోడ్డు విస్తరణ చేస్తామని అధికారులు వివరించారు. దీని పర్యవేక్షణ కోసం జనరల్ కన్సల్టెన్సీకి టెండర్లు పిలిచారు.

# ఆగని నీటి యుద్ధం

హైదరాబాద్, జూన్ 10, నీళ్లు, నిధులు, నియామకాలు.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షకు ఊపిరిలూదిన ప్రాథమిక నినాదాం. కానీ, ఆ నినాదాలు నినాదాలుగానే మిగిలిపోతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పుష్కర కాలం (12 ఏళ్లు) గడిచినా ఉమ్మడి ప్రాజెక్టుల నీటి వినియోగంలో నదీ జలాల వాటాల పంపకంలో ఆంధ్రప్రదేశ్ ఇప్పటి కీ తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తూనే ఉంది. కృష్ణా జలాల్లో ఇరు రాష్ట్రాలకు వాటాల కేటాయింపులో అప్పటి ప్రభుత్వం సరిగ్గా వ్యవహరించకపోవడంతో నష్టపోయామని మేధావులు, ఇంజినీర్లు, తెలంగాణ వాదులు అంటున్నారుకనీసం నిర్ణయించిన వాటాను సైతం ఉపయోగించుకో కుండా.. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌కు వత్తా సు పలుకుతుండటాన్ని వారు ఎత్తిచూపుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పరిస్థితి ఇంకా దిగజారిందని, పక్క రాష్ట్రానికి గేట్లు బార్లా తెరవ డంతో.. వాటాను మించి ఉపయోగించుకుంటుందని తెలంగాణ ఇంజినీర్లు చెబు తున్నారు. స్వరాష్ట్రంలోనూ జరుగుతున్న ఏపీ జల దోపిడీని పాలకులు చూసీ చూడనట్టుగా వ్యవహరించడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన మొదట్లో ఇరు రాష్ట్రాల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు కృష్ణా జలాలను 66:34 నిష్పత్తిలో వినియోగించుకోవాలి. అయితే ఈ ఒప్పందమే సరికాదని అందరూ అం టుంటే.. అసలు చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారమైనా కృష్ణా జలాలను వినియోగించుకున్నారా అంటే.. అదీ లేదని అధికారిక గణాంకాలను చూస్తే అర్థం అవుతుంది. గడిచిన 12 ఏళ్లలో కృష్ణా జలాల్లో ఆంధ్రప్రదేశ్ వినియోగించిన మొత్తం శాతం 826.64 కాగా.. ప్రతి సంవత్సరం సగటున 68.88 శాతం (ఏపీకి 66 శాతం వాటా) తరలిస్తోంది. అంటే సగటున ప్రతి సంవత్సరం సుమారు 3 శాతం నీటిని అదనంగా వాడుకుంటున్నట్టుగా చెప్పవచ్చు. తెలంగా ణ విషయానికి వచ్చేసరికి.. 12 ఏళ్లలో 374.36 శాతం.. అంటే ఏటా సగటున 31.19 శాతం జలాలను మాత్రమే వాడుకున్నది.ఈ లెక్కన ప్రతి సంవత్సరం సగటున సుమారు 3 శాతం వరకు (తెలంగాణ వాటా 34 శాతం) కృష్ణా జలాలను తెలంగాణ నష్టపోయిందనే చెప్పవచ్చు. అంటే ఒక సంవత్సరంలో ఎంతమేర తెలంగాణ కృష్ణా నదీ జలాలను వాడుకోవాలో గడిచిన 12 ఏండ్ల లో అంతమేర నష్టపోయినట్టే. ఇది వందల టీఎంసీలలో ఉంటుంది. నిజానికి ప్రత్యేక తెలంగాణ వచ్చిందే.. నీళ్లు, నిధులు, నియామకాలలో దోపిడీ జరుతుందనే. అందుకే దశాబ్దాలుగా పోరాటం చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని తెచ్చుకున్నారు. కానీ,ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడినప్పటికీ.. ఇంకా జల దోపిడీ కొనసాగుతూనే ఉందని మేధావులు, ఇంజనీర్లు, తెలంగాణీయులు భగ్గుమంటున్నారు. రాష్ట్రం ఏర్పడిన సంవత్సరం (2014-15)లో తెలంగాణ తనకు కేటాయించిన వాటా (34 శాతం)లో కేవలం 30 శాతం మాత్రమే ఉపయోగించుకుంది.కానీ, ఏపీ తనకు కేటాయించిన (66 శాతం) వాటాను మించి 69.92 శాతం జలాలను వినయోగించుకుంది. 2015-17 వరకు ఒకటి.. అర శాతం వరకు తగ్గింది. 2023-24లో ఎన్నికల ప్రభావం కారణంగా 34 శాతానికి మించి చరిత్రలో మొదటిసారిగా తెలంగాణ 36.34 శాతం జలాలను వియోగించుకోవడం ఇక రికార్డు. ఆ తరువాత కూడా కేటాయింపుల దరిదాపుల్లోకి కూడా తెలంగాణ రాలేదు. పుష్కర కాలంలో కేవలం ఒకే ఒకసారి వాటాను మించి కృష్ణా నదీ జలాలను తెలంగాణ ఉపయోగించుకుంది. ఇక మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపొంది.. పాలనా పగ్గాలు చేపట్టిన తరువాత.. పరిస్థితి మరింత దారుణంగా తయారయ్యింది. 2024-25లో 28.27 శాతం జలాలను మాత్రమే తెలంగాణ వినియోగించుకోగా.. ఏపీ మాత్రం 72.73 శాతం తరలించుకుపోయింది. ఇక ఎన్నడూ లేని విధంగా 2025-26లో ఇప్పటి వరకు కేవలం 25.10 శాతం మాత్రమే జలాలను తెలంగాణ వినయోగించుకుంటే.. పుష్కర కాలంలోనే అత్యధికంగా ఏపీ 74.90 శాతం జలాలను తరలించుకుపోవడం గమనార్హం. అంటే ఈ సంతవ్సరం వాటా (66శాతం) కంటే సుమారు 10 శాతం జలాలను అదనంగా తరలించుకుపోవడాన్ని తెలంగాణ మేధావులు, ఇంజనీర్లు, తెలంగాణీయులు తీవ్రంగా ఆక్షేపిస్తున్నారు.ఈ ఏడు ఎల్‌నినో ప్రభావం కారణంగా సాధారణ వర్షాలు సరిగ్గా కురవవని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇ ప్పటికే రిజర్వాయర్లలో జలాలు అడుగంటాయి. ఈ నేపథ్యంలో ఏపీ జలచౌర్యానికి అడ్డుకట్ట వేయాల్సిన కాంగ్రెస్ పార్టీ అలసత్వం వహిస్తుంద న్న విమర్శలున్నాయి. కాంగ్రెస్ పార్టీ పాలనా పగ్గాలు చేపట్టిన తరువాతనే ఏపీ అధ్యధికంగా జల దోపిడీ చేస్తుండటాన్ని తెలంగాణీయులు ఎత్తిచూపుతున్నారు.

# నిబంధనలకు నీళ్లు

నల్గోండ, జూన్ 10, ఏదైనా పరిశ్రమలకు అనుమతులు రావాలంటే ఖచ్చితంగా ప్రభుత్వ నిబంధనలు పాటించాల్సిందే. అయితే కొన్ని పరిశ్రమలు అనుమతులు వచ్చిన తర్వాత ఆ నిబంధనలకు నీళ్ళొదులుతూ తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ కేవలం లాభాల కోసం నడుపుతుంటారు. సరిగ్గా ఇదే విధానం నేడు జిల్లాలోని మేళ్లచెరువులో మైహోమ్ (మహా) సిమెంట్ పరిశ్రమ యాజమాన్యం అవలంబిస్తున్నట్లు తెలుస్తుందిపర్యావరణ, మైనింగ్ నిబంధనల మేరకే తమ సంస్థ పనిచేస్తుందని చెప్పుకునే యాజమాన్యం అక్రమాలకు పాల్పడుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. వాస్తవికంగా సున్నపురాయి మైనింగ్ కోసం ప్రభుత్వ భూమిని లీజుకు తీసుకొన్న మైహోమ్ సిమెంట్స్ పరిశ్రమ ఏకంగా మైనింగ్ లీజు భూమిలో ప్రైవేట్ రైల్వే లైన్ నిర్మించుకుందనేధి స్థానికులందరూ చర్చించుకుంటున్న మాట. ఇంతటితోనే ఆగకుండా మైనింగ్ లీజు భూమిని కబ్జా చేసి భారీ నిర్మాణాలకు పాల్పడుతున్నారనే అభియోగాలు ఉన్నాయి.అక్రమంగా క్రయ, విక్రయాలు జరుపుతున్నట్లు స్థానికుల ద్వారానే తెలుస్తుంది .చెట్టు పేరు చెప్పి కాయలు అమ్మిన చందంగా మైహోం సిమెంట్ సంస్థ పేరు చెప్పి కొందరు భూకబ్జాదారులు మైహోమ్ సిమెంట్స్ మైనింగ్ లీజు భూమిని విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారనీ కొందరు స్థానికుల ద్వారా తెలుస్తుంది. ప్రస్తుత టెక్నాలజీ ప్రకారం మైనింగ్ భూమిలో నిబంధనలకు మించి సెంటు భూమి కబ్జా చేసిన చర్యలు దిగుతున్న ప్రభుత్వాలు మైహోమ్ సిమెంట్స్ పరిశ్రమ యాజమాన్యం ఏకంగా ప్రైవేట్ రైల్వే లైన్ నిర్మించినా అడ్డుకోకపోగా భూకబ్జాలను ప్రోత్సహిస్తున్నారంటూ అటు కేంద్ర, ఇటు రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.మేళ్లచెరువు మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 874లో 567 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూమిలోనే 30ఎకరాల్లో తాసిల్దార్ ఆఫీస్, పోలీస్ స్టేషన్, ఎంపిడిఓ ఆఫీస్, జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ సహా ఎస్సీ కాలనీ ఇండ్లు ఉన్నాయి. ఇదే సర్వే నెంబర్ గల భూమిలో 141.644 హెక్టార్ల భూమిని సున్నపురాయి మైనింగ్ కోసం మైహోమ్ సిమెంట్ పరిశ్రమకు 1983లో ప్రభుత్వం లీజుకు ఇచ్చింది. అప్పటి దేవి సిమెంట్స్ పర్యావరణ అనుమతులు తీసుకొని కేంద్ర ప్రభుత్వ అనుమతుల మేరకు మైనింగ్ కార్యకలాపాలు మాత్రమే నిర్వహిస్తుంది. ఇటీవల 2023లో మైహోమ్ సిమెంట్స్ పర్యావరణ అనుమతులను రెన్యువల్ చేసుకుంది. షరతులతో కూడిన అనుమతులను పర్యావరణ శాఖ జారీ చేసింది.కేంద్ర అటవీ, పర్యావరణ, వాతావరణ మార్పు శాఖ జారీ చేసిన పర్యావరణ అనుమతులకు విరుద్ధంగా మైహోం సిమెంట్స్ పరిశ్రమ మైనింగ్ భూమిలో రైల్వే లైన్ నిర్మాణం చేపట్టిందనేధి అందరికి కనిపిస్తున్న విషయమే. మైనింగ్ లీజు అగ్రిమెంట్ ప్రకారం భూమిని మైనింగ్ కోసమే వినియోగించాలి. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన పర్యావరణ అనుమతులు విరుద్ధంగా ఎటువంటి నిర్మాణాలు, ఇతర కార్యకలాపాలు చేపట్టరాదు. ఒకవేళ ఏమైనా నిర్మాణాలు, ఇతర కార్యక్రమాలు చేపట్టినా ఖచ్చితంగా పర్యావరణ శాఖ అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ మైహోమ్ సిమెంట్ పరిశ్రమ పర్యావరణ , మైనింగ్ శాఖ కల్లుగప్పి ఏకంగా ప్రైవేట్ రైల్వే ట్రాక్ నిర్మించుకుందనేది స్థానికంగా పెద్ద ఎత్తున వినిపిస్తున్న విమర్శ.2009లో ఈ మైనింగ్ భూమిని అనుకొని ప్రభుత్వం రైల్వేలైన్ నిర్మించింది. ప్రభుత్వం నిర్మించిన రైల్వేలైన్ కింద మైహోమ్ సిమెంట్స్ మైనింగ్ భూమి కొంతమేర కోల్పోయింది. మైహోమ్ సిమెంట్స్ సైతం మైనింగ్ భూమిలో ఏకంగా తమ అవసరార్థం రైల్వే లైన్ నిర్మించింది. ఇది కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖ జారీచేసిన ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పరచారనేది ప్రధాన అభియోగం. ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ పత్రంలో కేంద్ర ప్రభుత్వం విధించిన నిబంధన ప్రకారం మాత్రమే మైనింగ్ నిర్వహించాల్సి ఉన్నా అందుకు భిన్నంగా మైహోమ్ సిమెంట్స్ వ్యవహరిస్తుందనీ కొందరు బాహాటంగానే విమర్శిస్తున్నారు.మై హోమ్ సిమెంట్స్ తమ కంపెనీ అవసరార్థం రైల్వే ట్రాక్ నిర్మించుకోవాల్సి వస్తే తన సొంత భూమిలో నిర్మించుకోవాల్సి ఉన్న నిబంధనలకు విరుద్ధంగా సున్నపురాయి మైనింగ్ కోసం కేటాయించిన భూమిలో పర్యావరణాన్ని అనుమతులకు విరుద్ధంగా రైల్వే ట్రాక్ నిర్మించిందనీ ప్రధానంగా వినిపిస్తున్న విమర్శ. ఈ మైనింగ్ భూమి కాకుండా సర్వేనెంబర్ 1057లోని పట్టా భూముల్లో రైల్వే ట్రాక్, లోడింగ్ అన్లోడింగ్ పాయింట్ నిర్మించినప్పటికీ కనీసం గ్రామపంచాయతీ నుండి కూడా ఎటువంటి అనుమతులు తీసుకోలేదనేధి కొందరు స్థానికుల వాదన. .2015లో నిర్మించిన ఈ రైల్వే లోడింగ్ పాయింట్ కి ఇప్పటివరకు కనీసం ఇటువంటి పన్నులు కూడా చెల్లించలేదని విశ్వసనీయంగా తెలిసింది. ఈ రైల్వే ట్రాక్, లోడింగ్ పాయింట్ 12 హెక్టార్లలో మైహోమ్ సిమెంట్ నిర్మించగా, రైల్వే ట్రాక్ కోసం 6 హెక్టార్ల మైనింగ్ లీజు భూమిని వాడుకున్నట్లు తెలిసింది.ఆరు నెలలకు ఒకసారి సున్నపురాయి మైనింగ్ కోసం మైహోమ్ సిమెంట్స్ పర్యావరణ అనుమతులు కొనసాగిస్తుండగా, అదేవిధంగా ఎప్పటికప్పుడు మైనింగ్ కార్యకలాపాలపై ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ కేంద్ర ప్రభుత్వ సంస్థ లెక్కలు కడుతున్నప్పటికీ మైనింగ్ భూమిలో మైహోమ్ సిమెంట్ నిర్మించిన రైల్వేట్రాక్ పై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. బహిరంగంగా పర్యావరణ అనుమతులకు ఉల్లంఘించినప్పటికీ పర్యావరణ శాఖ ఇటువైపున కన్నెత్తి చూడదంలేదు అని పలువురు విమర్శిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కన్నుసన్నల్లో నడిచే సున్నపురాయి మైనింగ్ పై మిన్ను కుండటం పట్ల సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం అక్రమ నిర్మాణపై విచారణ జరిపి మైహోం సంస్థ పై చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## మరణం తర్వాత కూడా జీవించండి..

## నేత్ర దానంతో ఇద్దరికి చూపునివ్వండి.”.. డా అడ్డాల

కాకినాడ స్థానిక రమణయ్య పేట వద్ద ఉన్న అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ నేత్రదాన దినోత్సవం సందర్భంగా డా అడ్డాల ఆధ్వర్యంలో ఆడబాల ట్రస్ట్ సభ్యులు మరియు మహిళలు నేత్ర దాన సంకల్ప పత్రాల పైన సంతకాలు చేశారు. ఈ సందర్భంగా డా అడ్డాల మాట్లాడుతూ “ప్రతి సంవత్సరం జూన్ 10వ తేదీన ప్రపంచ నేత్రదాన దినోత్సవం జరుపుకుంటామని, అంధత్వ నివారణపై అవగాహన పెంచడం మరియు మరణానంతరం నేత్రదానం చేసేలా ప్రజలను ప్రోత్సహించడం ఈ రోజు యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని,కార్నియా (కంటి నల్లగుడ్డు పై పొర) దెబ్బతినడం వల్ల చూపు కోల్పోయిన వారికి నేత్ర మార్పిడి ద్వారా పూర్తిగా నయం చేయవచ్చని,మరణించిన ఒక వ్యక్తి నుంచి సేకరించిన రెండు కళ్ల ద్వారా, ఇద్దరు అంధులకు తిరిగి చూపు ప్రసాదించవచ్చని, యువకులు నుంచి వృద్ధుల ?వరకు ఎవరైనా నేత్ర దానం చేయవచ్చని, ?కంటి అద్దాలు వాడుతున్నవారు, శుక్లాల సర్జరీ అయినవారు కూడా నేత్రదానానికి అర్హులే అని ,?మధుమేహం రక్తపోటు , ఆస్తమా ఉన్నవారు కూడా కళ్లను దానం చేయవచ్చని అన్నారు. ?వ్యక్తి మరణించిన వెంటనే వీలైనంత త్వరగా (గరిష్టంగా 6 గంటల లోపు) సమీపంలోని ఐ బ్యాంక్ కు సమాచారం అందించాలని ,ఐ బ్యాంక్ టీమ్ వచ్చే లోపుమరణించిన వ్యక్తి కనురెప్పలను మూసి ఉంచి, ఫ్యాన్ ఆపేసి, కళ్లపై తడి దూది లేదా తడి గుడ్డను ఉంచడం ద్వారా కార్నియా ఎండిపోకుండా కాపాడవచ్చని ,తల కింద ఐదు ఇంచుల ఎత్తు ఉండేలా దిండు పెట్టాలని, వైద్య బృందం వచ్చి కేవలం 15-20 నిమిషాల్లో కంటి పొరను సేకరిస్తారని ,మనం జీవించి ఉన్నప్పుడే నేత్రదాన సంకల్ప పత్రం పై సంతకం చేయడం మరియు మన నిర్ణయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేయడం ద్వారా ఈ మహత్కార్యంలో భాగస్వాములం కావచ్చని తెలిపారు. మనం మరణించిన తర్వాత కూడా ఇద్దరి జీవితాలలో వెలుగు నింపవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, ప్రసాద్ నాయుడు, నమఃశివాయ, మహిళలు పాల్గొన్నారు.

## పోలీసుల కళ్లుగప్పి పారిపోయిన “భీముడు” చివరకు చిక్కాడు



గుంటూరు ప్రభుత్వాసుపత్రి నుంచి పోలీసులను మోసం చేసి పారిపోయిన మోస్ట్ వాంటెడ్ నిందితుడు భీముడు అలియాస్ అజిత్ కుమార్ చివరకు తమిళనాడులో పోలీసులకు చిక్కాడు. గత నెల 28వ తేదీన ఆసుపత్రి నుంచి తప్పించుకుని పరారైన ఈ గజదొంగ కోసం పోలీసులు నాలుగు రాష్ట్రాల్లో గాలింపు చేపట్టారు.ఓఎల్ఎక్స్ మోసాల పేరుతో ప్రజలను లక్ష్యంగా చేసుకుని భారీగా మోసాలు చేసిన భీముడు ఇప్పటికే పలుచోట్ల కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. టెక్నాలజీని ఉపయోగించి అమాయకులను మభ్యపెట్టడంలో ఇతడు నైపుణ్యం సంపాదించుకున్నాడని పోలీసులు చెబుతున్నారు.తమిళనాడులో నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు ప్రస్తుతం అతడిని గుంటూరుకు తరలించే ప్రక్రియలో ఉన్నారు. భీముడు అరెస్టుతో మరిన్ని మోసాల వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు.

## భువనగిరిలో ఉపముఖ్యమంత్రి పర్యటన



భువనగిరి నియోజకవర్గంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంగళవారం పర్యటించి, రూ.11 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు విద్యుత్ శాఖ అభివృద్ధి పనులను ప్రారంభించి, శంకుస్థాపనలు చేసారు. భువనగిరిలో నూతనంగా నిర్మించిన విద్యుత్ శాఖ (ాఖఆఅఇ) యాదాద్రి ఎస్ఈ సర్కిల్ కార్యాలయ భవనాన్ని, అలాగే భూదాన్ పోచంపల్లి మండలం వంకమామిడి గ్రామంలో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. భువనగిరి సర్కిల్ ఆఫీస్ స్టోర్స్ కాంప్లెక్స్ (గోడౌన్) నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. భట్టి మాట్లాడుతూ రాష్ట్రంలో నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పాటు ఆధునిక మౌలిక వసతుల కల్పనకు మన ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది. విద్యుత్ రంగాన్ని మరింత బలోపేతం చేస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తామని అన్నారు.

## టైర్ పేలి అదుపుతప్పిన కారు.. ఐదుగురికి స్వల్ప గాయాలు



చిలకలూరిపేట: హైదరాబాద్ నుండి సూర్యలంక బీచ్‌కు వెళ్తున్న షిఫ్ట్ డిజైర్ కారు (ంఖ 09ఃఎ 1251) పసుమర్రు గ్రామ మలుపు వద్ద టైర్ పేలడంతో అదుపుతప్పి పక్కకు పడింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ఐదుగురికి స్వల్ప గాయాలు కాగా, పేట రూరల్ పోలీసులు వెంటనే స్పందించి బాధితులను 108 ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రయాణికులందరూ క్షేమంగా ఉన్నారని ప్రాథమికంగా తెలిసింది. ప్రమాదానికి సంబంధించి మరిన్ని పూర్తి వివరాలు తెలియాల్సి ఉంటుంది

## జేబులోనే పేలిన మొబైల్...

రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో ఒక షాకింగ్ ఘటన వెలుగుచూసింది. 39 ఏళ్ల కిరాణా వ్యాపారి ప్యాంట్ జేబులో ఉన్న మొబైల్ ఫోన్ హఠాత్తుగా పేలిపోయింది. ఈ ప్రమాదంలో అతని తొడ భాగం, చేతి వేళ్లు తీవ్రంగా కాలిపోయాయి. దీనికి సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ వీడియోలో మొబైల్ పేలిన వెంటనే దుకాణమంతా తీవ్రమైన పొగతో నిండిపోవడం కనిపించింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు బాధితుడిని ఆసుపత్రికి తరలించారు.

## తెనాలిలో మంత్రి నాదెండ్ల మనోహర్ ఆకస్మిక తనిఖీ

## చెత్త తొలగించే వరకు కదలనంటూ రోడ్డుపైనే బైఠాయింపు

తెనాలి పట్టణంలోని తూర్పు కాలువకట్ట రోడ్డులో పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలను పరిశీలించేందుకు రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ ఆకస్మికంగా పర్యటించారు. రహదారి పక్కన భారీగా వ్యర్థాలు పేరుకుపోయి ఉండటాన్ని గమనించిన మంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.పరిసరాల్లో పారిశుధ్య పరిస్థితులు అధ్వాన్నంగా ఉండటంతో మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి, చెత్త పూర్తిగా తొలగించే వరకు తాను అక్కడి నుంచి కదిలేది లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు రోడ్డుపక్కనే బైఠాయించి అధికారులను ప్రశ్నించారు.ఈ సందర్భంగా అక్కడ ఉన్న సిబ్బంది, అధికారులు సమావేశాల్లో ఉన్నారని మంత్రికి వివరించగా, వెంటనే స్పందించిన మంత్రి, “అందరినీ ఇక్కడికే పిలవండి... అవసరమైతే ఇక్కడే సమావేశం పెట్టుకోండి” అంటూ ఆదేశించారు.మంత్రి ఆకస్మిక తనిఖీ నేపథ్యంలో మున్సిపల్ యంత్రాంగం హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకుని చెత్త తొలగింపు చర్యలు చేపట్టింది. ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం అధికారుల బాధ్యత అని, పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం సహించబోమని మంత్రి హెచ్చరించినట్లు సమాచారం.మంత్రి చర్యపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ, సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు

## ఏపీ ఏఐ ఎంఎస్ యాప్ ద్వారానే ఎరువులు పంపిణీ

## మండల వ్యవసాయ అధికారి శేషాద్రి




కౌతాళం మండలంలోని రైతులకు రాబోయే ఖరీఫ్ సీజన్ నందు ఎరువుల పంపిణీ విధానంలో ఏ పి ఏ ఐ ఎం ఎస్ యాప్ ద్వారా ఎరువుల డీలర్లు రైతులకు పంపిణీ చేస్తారని మండల వ్యవసాయ అధికారి శేషాద్రి తెలిపారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిదో తేదీ నుంచి మొదలు పెట్టడం జరిగిందని , ఈ విధానంలో ప్రతి రైతుకు ఎన్ని ఎకరాలు పొలం ఉన్నదో దాని బట్టి పంటకు ఇచ్చిన రికమండేషన్ ప్రకారము పత్తి, మిరప,వరి మరియు ఇతర పంటలకు పంటలకు రేఖమెండేషన్స్ ప్రకారము యాప్ నందు మొదటి విడత, రెండో విడత, మూడో విడత ప్రకారము యాప్ నందు పొందుపరిచిన విధంగా. రైతులకు కావాల్సిన ఎరువులు వారి ఆధార్ కార్డు తీసుకుని ఎరువుల డీలర్లకు చూపించి యాప్ నందు సూచించిన మోతాదులో యూరియా మరియు డిఏపి విడతలవారీగా రైతులు తీసుకోవలసిందిగా కోరారు. ప్రతి వీడతకు 20 రోజుల వ్యవధిలో పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.ఈరోజు హాల్వి గ్రామం నందు వీరభద్రేశ్వర ఫర్టిలైజర్ లో విరుపాక్షి రెడ్డి చూడి రైతుకు మొదటి విడతలోని మూడు బస్తాల యూరియాని పంపిణీ చేశారు.

## టీడీపీ కార్యాలయంలో ఎస్ఐఆర్ వర్క్‌షాప్ సమావేశం




నందవరం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షుడు కాసీంవలి, ఆధ్వర్యంలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ సర్ వర్క్‌షాప్ మరియు కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బీఎల్ఏల బాధ్యతలు, ఓటర్ల ధృవీకరణ విధానం, మైటీడీపీ యాప్‌లో వివరాల నమోదు మరియు నవీకరణ అంశాలను వివరించారు.దీని ద్వారా ఓటరు జాబితాల్లో మరింత పారదర్శకత మరియు ఖచ్చితత్వం తీసుకురావచ్చని పేర్కొన్నారు.జూన్ 14వ తేదీ నుండి ఓటరు ధృవీకరణ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ప్రారంభించాలని బీఎల్ఏలకు పిలుపునిచ్చారు. టిడిపి కార్యాలయం నందు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా మండల టిడిపి నాయకులు కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ఇ నాయకులు క్లస్టర్, యూనిట్ ఇన్ ఛార్జ్ లు, బూత్ లెవల్ ఏజెంట్లు వార్డు/గ్రామ నాయకులు మరియు కుటుంబ సాధికార సారథులు పాల్గొన్నారు.

## బాగ్ లింగంపల్లిలో పలు గుడిసెలు నేలమట్టం

హైదరాబాద్ మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి – సుందరయ్య విజ్ఞాన కేంద్రం పక్కనే ఉన్న భగత్ సింగ్ నగర్ బస్తీలో పలు గుడిసెలు నెలమట్టామయ్యాయి. బుధవారం మధ్యాహ్నం వరకు అధికారులు ఎవరూ పరమార్శించలేదని బాధితులు వాపోయారు. రాత్రి నుండి నడిరోడ్డుపై పడిగాపులు కాస్తున్నాం. మేము బ్రతికున్నామా, సచ్చిపోయామా అని చూడడానికి కూడా ఒక్కరు రాలేదని అన్నారు.
ఓట్ల కోసం అయితే ఇండ్ల చుట్టూ తిరుగుతారు కానీ ఇప్పుడు ఒక్క నాధుడు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.

ఫోన్ ట్యాపింగ్ కేసు

## కుద్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హనుమంత రెడ్డి నుంచి స్టేట్మెంట్ తీసుకున్న పోలీసులు

ఫోన్ ట్యాపింగ్ కేసు లో పోలీసులు కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి హనుమంత రెడ్డి నుంచి స్టేట్మెంట్ రికార్డ్ చేశారు. బంజారా హిల్స్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ కు హనుమంత రెడ్డి ని పిలిపించిన పోలీసులు సుమారు గంటపాటు వివరాలు సేకరించారు. అనంతరం ఆయన వీడియోతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తన ఫోన్ పాటు తన భార్య, బామ్మర్ది ఇతర ముఖ్య కార్యకర్తల ఫోన్లు సైతం టాపింగ్ చేశారని వాపోయారు. ఫోన్ టాపింగ్ వల్లే తాను ఎన్నికల్లో విజయం సాధించలేకపోయానని చెప్పారు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని పోలీసులకు విజ్ఞప్తి చేసినట్టు చెప్పారు.

## ప్రీ కిడ్స్ స్కూలు ప్రారంభించిన ఎంపి ఈటల



ఎల్బీ నగర్ చంపాపేట్ డివిజన్లో నిర్వహించిన 9 లండన్ ప్రీ కిడ్స్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపి ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఎంపి మాట్లాడుతూ చిన్నారులకు నాణ్యమైన విద్య అందించడంలో ప్లే -స్కూల్స్ కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సమా రంగారెడ్డి, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్, చంపాపేట్ డివిజన్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, సిద్ధాంత్, నూతి శ్రీనివాస్ , పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిఘానేత్రంలో ఆదిలాబాద్ జిల్లా

## 300 నూతన సీసీటీవీ కెమెరాలను ప్రారంభించిన రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్

ఆదిలాబాద్ ఆదిలాబాద్ జిల్లాలో ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడం, నేరాల నియంత్రణ మరియు విచారణను సమర్థవంతంగా నిర్వహించడం కోసం ఏర్పాటు చేసిన 300 నూతన సీసీటీవీ కెమెరాలను రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ స్థానిక కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ప్రారంభించారు. మొదటగా స్థానిక పోలీస్ గెస్ట్ హౌస్ నందు జిల్లా సాయుధ సిబ్బంది గౌరవ వందనాన్ని సమర్పించడం జరిగింది. తదుపరి ప్రాంగణంలో ఒక మొక్కను నాటి పచ్చదనం ప్రాముఖ్యతను తెలియజేశారు.జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఈ కెమెరాలలో 220 సీసీటీవీ కెమెరాలు గ్రామీణ ప్రాంతాలలో, 80 సీసీటీవీ కెమెరాలు పట్టణ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కెమెరాల ద్వారా ప్రజల రక్షణ, ట్రాఫిక్ పర్యవేక్షణ, నేరాల నివారణ, నిందితుల గుర్తింపు వంటి అంశాలలో పోలీసు శాఖకు మరింత సహకారం అందనుంది.ఈ సందర్భంగా రాష్ట్ర డీజీపీ మాట్లాడుతూ.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ప్రజలకు మరింత మెరుగైన భద్రతా సేవలు అందించేందుకు తెలంగాణ పోలీస్ శాఖ కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమెన్ సేఫ్టీ, సీఐడీ, ఏసీబీ డీజీ చారు సిన్హా,మల్టీజోన్-1 ఐజీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు ఎస్పీ అడ్మిన్ పి. మౌనిక, ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే, ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, పట్టణ సీఐ బి. సునీల్ కుమార్, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## దేశ చరిత్రలో మహిళా సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం:

## కొత్త దిశ నిర్దేశించింది మంత్రి పొన్నం ప్రభాకర్






సిద్దిపేట ప్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా దేశానికే ఆదర్శంగా నిలిచే కార్యక్రమాలను అమలు చేస్తోందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడమే కాకుండా, వారిని ఆర్టీసీ బస్సుల యజమానులుగా తీర్చిదిద్దిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనని మంత్రి పేర్కొన్నారు. మహిళా శక్తి పథకం కింద మండల మహిళా సమాఖ్యలు తమ సొంత నిధులైన రూ.199.08 కోట్ల పెట్టుబడితో 553 టిజి ఎస్ఆర్ టిసి బస్సులను కొనుగోలు చేసి సంస్థకు అద్దెకు ఇవ్వడం మహిళల ఆర్థిక స్వావలంబనకు, సమిష్టి శక్తికి ప్రతీకగా నిలిచిందన్నారు.ఒకప్పుడు రుణాల కోసం ఎదురుచూసిన స్వయం సహాయక సంఘాల మహిళలు నేడు ఆస్తుల యజమానులుగా, పెట్టుబడిదారులుగా ఎదగడం తెలంగాణ ప్రభుత్వ మహిళా సాధికారత విధానాలకు నిదర్శనమని మంత్రి తెలిపారు. ఒక్కో బస్సుకు నెలకు రూ.69,468 అద్దె లభిస్తుండగా, మొత్తం 553 బస్సుల ద్వారా ప్రతి నెల రూ.3.84 కోట్ల ఆదాయం మహిళా సమాఖ్యలకు అందుతోందన్నారు. ఇప్పటివరకు రూ.20.34 కోట్ల అద్దె ఆదాయం మహిళా సంఘాలకు చేరడం ఈ పథకం విజయాన్ని స్పష్టంగా చాటుతోందని చెప్పారు.ఈ కార్యక్రమం ద్వారా మహిళలు కేవలం లబ్ధిదారులుగా కాకుండా ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములు, ఆస్తుల యజమానులు, ఆదాయ సృష్టికర్తలుగా మారుతున్నారని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కూడా ఈ పథకం ఎంతో దోహదపడుతోందన్నారు.అదేవిధంగా మహాలక్ష్మి పథకం విజయవంతమైన అమలులో ఈ బస్సులు కీలక పాత్ర పోషిస్తున్నాయని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఇప్పటివరకు 315 కోట్లకు పైగా మహిళా ప్రయాణికులు లబ్ధి పొందారని చెప్పారు. ఈ పథకం ద్వారా మహిళలు సుమారు రూ.10,950 కోట్ల ప్రయాణ వ్యయాన్ని ఆదా చేసుకోగలిగారని పేర్కొన్నారు.

## బడి బాట కార్యక్రమం నిర్వహించిన విద్యార్థులు



ఈ నెల 15 నుండి పాఠశాలలు తెరువనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేనుసారం స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు బుధవారం రోజు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల,కాచిగూడ ప్రాంతంలో పాఠశాల హెడ్మాస్టర్ విజయలక్ష్మి మరియు ఫిజికల్ డైరెక్టర్ వి. లక్ష్మణ్ నాయక్ గారి పర్యవేక్షణలో స్టాఫ్ మెంబెర్స్ మరియు విద్యారులశీదరూ పాల్గొని విజయవంతంగా నిర్వహించారు ,విద్యార్థులు ప్ల కార్డ్స్ పట్టుకొని విధుల్లో చదువు గురించి అవగాహన స్లోగన్ చెప్పుకుంటూ తిరిగారు, పాఠశాల బాలభటులతో , బాండ్ మేళాలతో సందడి చేశారు ,
బడి బయట విద్యార్థులను ఆకర్షించడానికి పెద్ద ఎత్తున ర్యాలీని నిర్వహించారు ,
గతంలో కలెక్టర్ గా పనిచేసిన చందన దాసరి చెప్పినట్టుగా స్కౌట్స్ అండ్ గైడ్స్ ను ఇందులో భాగస్వాములను చేసి కొత్తగా బడిలో చేరే వారి పేర్లను నమోదు చేసుకున్నారు..

## సింగీతం శ్రీనివాసరావు-నాగ్ అశ్విన్ మోస్ట్ అవైటెడ్ మూవీ 'సింగ్ గీతం' విడుదల తేదీలో ఒక రోజు మార్పు: జూన్ 12న రిలీజ్- సెన్సార్ పూర్తి- క్లీన్ 'యూ' సర్టిఫికేట్ ఇచ్చిన సెన్సార్ బోర్డ్



చాలా మంది ఫిల్మ్ మేకర్స్ సినిమా విడుదల అనేది ఒక ముగింపు ఘట్టం. అయితే లెజెండరీ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు, క్రియేటివ్ ఫిల్మ్‌మేకర్ నాగ్ అశ్విన్ లకు మాత్రం తాము ఊహించిన ప్రతి క్రియేటివ్ ఎలిమెంట్ తెరపై అత్యుత్తమంగా ఆవిష్కృతమయ్యేలా చూసుకోవడమే ముఖ్యం. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'సింగ్ గీతం' చిత్రం తొలుత జూన్ 11న విడుదల కావాల్సి ఉండగా, ఇప్పుడు జూన్ 12కి వాయిదా పడింది. కథలో కీలక పాత్ర పోషించే కొన్ని ముఖ్యమైన సీజీఐ, విజువల్ ఎఫెక్ట్స్ పనులను మరింత మెరుగుపరచడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది.

'సింగ్ గీతం' ఒక ఫాంటసీ, సూపర్‌నేచురల్ ప్రపంచాన్ని ఆవిష్కరించే చిత్రం. ఇందులో సంగీతంతో పాటు విజువల్స్ కూడా కథనంలో అత్యంత కీలక పాత్ర పోషిస్తాయి. ప్రేక్షకులను ఆ ప్రపంచంలో పూర్తిగా లీనం చేసే అనుభూతిని కలిగించాలనే ఉద్దేశంతో, చిత్ర బృందం ఫైనల్ అవుట్‌పుట్‌ను మరింత పర్ఫెక్ట్ చేయడానికి అదనపు సమయం కేటాయిస్తోంది. థియేటర్లలోకి తొందరపడి తీసుకురావడం కంటే అత్యుత్తమ నాణ్యతతో అందించాలనే ఆలోచనతోనే ఈ ఒకరోజు వాయిదా నిర్ణయం తీసుకున్నారు.

తాజాగా సినిమా సెన్సార్ పూర్తి చేసుకుంది. 'సింగ్ గీతం'కు క్లీన్ 'యూ' సర్టిఫికేట్ లభించింది. అందరూ ఫ్యామిలీతో కలసి బిగ్ స్క్రీన్‌పై ఆస్వాదించదగిన అద్భుతమైన అనుభూతిని అందించేందుకు జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

వైజయంతి మూవీస్, స్వప్న సినిమా సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఆయాన్, అహల్యా ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, శాలిని కొండెపూడి కీలక పాత్ర పోషిస్తున్నారు. రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించిన ఈ చిత్రంలో పాటలు, నేపథ్య సంగీతం మెయిన్ హైలెట్స్ గా నిలవనున్నాయి.

ఇప్పటివరకు విడుదలైన పాటలు, టైటిల్ గ్లింప్స్ ప్రేక్షకులకు మంచి అనుభూతిని ఇచ్చి సినిమాపై అంచనాలు పెంచాయి. విభిన్నమైన కాన్సెప్ట్, సింగీతం శ్రీనివాసరావు మార్క్ సృజనాత్మకత, దేవిశ్రీ ప్రసాద్ సంగీతం కలిసి 'సింగ్ గీతం' ను ఈ ఏడాది అత్యంత ప్రత్యేకమైన చిత్రాలలో ఒకటిగా నిలబెడుతున్నాయి.

# టాప్ సెలబ్రిటీ లిస్ట్ లో విరాట్




ముంబై, జూన్ 10 దేశంలో ఎంతో మంది సెలబ్రిటీలు ఉన్నారు. క్రీడలు, సినిమాలు, వ్యాపారం, వ్యవసాయం, కళలు ఇలా అనేక రంగాల నుంచి అనేక మంది ప్రముఖ స్థానాల్లో ఉన్నారు. అయితే దేశంలో విలువైన సెలబ్రిటీ ఎవరు అన్నది వారి ఆదాయం ఆధారంగా ఉంటుంది. దీనిని గుర్తించేందుకు ఫార్చ్యూన్ ఇండియా ఇంటర్‌బ్రాండ్‌తో కలిసి తొలిసారిగా చేపట్టిన 'ఇండియా'స్ మోస్ట్ వాల్యూబుల్ సెలబ్రిటీస్' స్టడీలో విరాట్ కోహ్లీ అగ్రస్థానం సాధించారు. అతని బ్రాండ్ వాల్యూ రూ.3,542 కోట్లుగా నిర్ధారణ అయింది. ఇది ఎంతగా అనుసరిస్తారు, ఏ స్టార్ బ్రాండ్లకు నిజమైన విలువనిస్తారు అనేది స్పష్టంగా చెప్పే ఒక మైలురాయి.

కోహ్లీ టాప్..

క్రికెటర్ విరాట్ కోహ్లీ సాధించిన ఈ స్థానం ఆయన క్రికెట్ ప్రదర్శన మాత్రమే కాదు. అతని ఫిట్‌నెస్ జీవనశైలి, స్థిరత్వం, గ్లోబల్ అప్పీల్, సోషల్ మీడియా ప్రభావం (270 మిలియన్ ఫాలోవర్లు), ప్రీమియం బ్రాండ్లతో దీర్ఘకాలిక సంబంధాలు ఇవన్నీ కలిసి అతన్ని భారతదేశ అత్యంత శక్తివంతమైన బ్రాండ్‌గా నిలిపాయి. ఇంటర్‌బ్రాండ్ పద్ధతిలో బ్రాండ్ వాల్యూను నిర్ణయించేటప్పుడు కేవలం పాపులారిటీ లేదా ఆదాయం మాత్రమే కాకుండా డిస్టినెక్టివ్‌నెస్, రిలెవెన్స్, ఎంగేజ్‌మెంట్, ట్రస్ట్, రెస్పాన్సిబిలిటీ వంటి అంశాలను కూడా పరిగణించారు. ఈ అన్ని పారామిటర్లలోనూ కోహ్లీ టాప్‌లో నిలిచారు.

1. విరాట్ కోహ్లీ
2. షారుఖ్ ఖాన్
3. ప్రియాంక చోప్రా జోనాస్
4. మహేంద్ర సింగ్ ధోనీ
5. రణవీర్ సింగ్
6. అక్షయ్ కుమార్
7. అమితాబ్ బచ్చన్
8. సచిన్ తెండుల్కర్
9. ఆలియా భట్
10. అల్లు అర్జున్
11. దీపికా పదుకొణె
17. రష్మిక మందన్న

టాప్‌లో క్రికెటర్లు?

టాప్?10లో మూడు స్థానాలు (కోహ్లీ, ధోనీ, సచిన్) క్రికెటర్లది కావడం భారతదేశంలో క్రికెట్‌పై ఉన్న అపారమైన ఆధారణ, సామాజిక?ఆర్థిక ప్రభావాన్ని మరోసారి నిరూపిస్తోంది. బాలీవుడ్ సూపర్‌స్టార్ల కంటే క్రికెట్ ఐకాన్లు బ్రాండ్‌గా ఎక్కువ విలువనిస్తున్నారు.

బలంగా బాలీవుడ్

బాలీవుడ్ ఇంకా బలంగానే ఉంది, కానీ సవాళ్లు ఎదుర్కొంటోంది. షారుఖ్, ప్రియాంక, రణవీర్, అక్షయ్, అమితాబ్, ఆలియా వంటి స్టార్లు టాప్?10లో స్థానం సంపాదించడం బాలీవుడ్ ఇప్పటికీ బలమైన బ్రాండ్ శక్తిని కలిగి ఉందని చెబుతోంది. ముఖ్యంగా ప్రియాంక గ్లోబల్ ఇమేజ్ ఆమెను మూడో స్థానానికి చేర్చింది. అల్లు అర్జున్ 10వ స్థానం, రష్మిక మందన్న 17వ స్థానం సాధించడం దక్షిణ భారత సినిమా (ముఖ్యంగా తెలుగు?కన్నడ) జాతీయ స్థాయి ప్రభావాన్ని సూచిస్తోంది. ఇది భారతదేశ ఎంటర్‌టైన్‌మెంట్ ల్యాండ్‌స్కేప్ మారుతోందని తెలియజేస్తుంది. ఫార్చ్యూన్?ఇంటర్‌బ్రాండ్ స్టడీ భారతదేశంలో సెలబ్రిటీ బ్రాండ్ వాల్యూ ఎలా కొలవాలో ఒక ప్రమాణాన్ని నిర్దేశించింది. విరాట్ కోహ్లీ ఈ జాబితాలో అగ్రస్థానం సాధించడం ద్వారా ఒక విషయం స్పష్టమవుతోంది. ఇక్కడ నిజమైన బ్రాండ్ వాల్యూ కేవలం పాపులారిటీ లేదా ఫాలోవర్ల సంఖ్యపై మాత్రమే ఆధారపడదు. అది స్థిరత్వం, విశ్వసనీయత, సామాజిక ప్రభావం, ఆధునిక భారతీయ యువత ఆశించే విలువలపై ఆధారపడి ఉంటుంది.

## ఎల్‌బీ స్టేడియంలో ఘనంగా ప్రారంభమైన టీజీఐఐసీ (TGIIC) ఉద్యోగుల స్పోర్ట్స్ మీట్

**ముఖ్య అతిథిగా హాజరై స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, హాజరైన ఎం.డి శశాంక**

హైద్రాబాద్ జూన్ 10 ; తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (TGIIC) ఉద్యోగుల వార్షిక క్రీడా పోటీలు (రాజూశీటీం వీవవ్ 2026) హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడా సంబరాలకు టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, నిరంతరం విధుల్లో బిజీగా ఉండే ఉద్యోగులకు ఈ క్రీడలు ఎంతో ఉపశమనాన్ని ఇస్తాయని చెప్పారు. క్రీడల ప్రధాన ఉద్దేశం కేవలం గెలవడం మాత్రమే కాదని, అందరూ కలిసికట్టుగా పాల్గొనడమే అసలైన విజయమని ఆమె పేర్కొన్నారు. ఉద్యోగుల మధ్య ఐక్యత పెంచడానికి, స్నేహభావం చాటడానికిఆరోగ్యకరమైన పోటీ తత్వం పెంపొందించడానికి ఈ పోటీలు తోడ్పడతాయని వివరించారు. క్రీడాకారులందరూ జట్టు స్ఫూర్తితో ఆడాలని సూచించారు. ఈ క్రీడా వేడుకల్లో భాగంగా సంస్థకు చెందిన పురుష, మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం తో స్టేడియం లో సందడి వాతావరణం నెలకొంది. రెండు రోజుల పాటు సాగే ఈ మీట్‌లో అథ్లెటిక్స్, క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్ మరియు లెమన్ స్పూన్ , స్విమ్మింగ్ వంటి పలు రకాల పోటీలలో పాటు చెస్ , క్యారమ్స్ వంటి ఇండోర్ గేమ్స్ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ ఉన్నతాధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణకు చర్యలుతీసుకోవాలి
## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ డిమాండ్




హైద్రాబాద్ జూన్10; అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ABVP) సికింద్రాబాద్ జిల్లా ఆధ్వర్యంలో ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, అలాగే ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల విద్యాధికారి (వీజూ)కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది...

ఈ సందర్భంగా ఏబీవీపీ సికింద్రాబాద్ జిల్లా కన్వీనర్ చేర్క బాలకృష్ణ మాట్లాడుతూ,




కార్పొరేట్ మరియు ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన ఫీజు నియంత్రణ నిబంధనలను కఠినంగా అమలు చేసి, వాటిని ఉల్లంఘిస్తున్న విద్యాసంస్థలపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు...

అదేవిధంగా, కొన్ని ప్రైవేట్ పాఠశాలలు తమ పాఠశాల పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ మరియు ఇతర విద్యా సామగ్రిని తప్పనిసరిగా కొనుగోలు చేయాలని తల్లిదండ్రులను బలవంతం చేస్తున్నాయని ఆరోపించారు. ఈ విధానం విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధమని, తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం మోపుతోందని పేర్కొంటూ, అటువంటి పాఠశాలలపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు...

విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన అన్ని మౌలిక వసతులు, విద్యా సదుపాయాలు కల్పించడంతో పాటు, ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించేలా పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలని డిమాండ్ చేశారు...

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గౌతమ్, మేడివిషన్ నేషనల్ టోలి మెంబర్ అశోక్,హర్షవర్ధన్, అభినయ్, హర్షవికాస్, రామ్, రాకేష్ పాల్గొన్నారు.

## సంస్కారంతో కూడిన విద్యే భావితరాలకు దిక్సూచి..బండారి లక్ష్మారెడ్డి
## 250 మంది విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ...



**కూకట్పల్లి (ప్రజాబలం ) జూన్ 10:** భగవద్గీత పారాయణంతో ఆధ్యాత్మిక వాతావరణంసమాజ అభివృద్ధికి విద్య ఎంత అవసరమో, వ్యక్తిత్వ వికాసానికి సంస్కారం అంతే అవసరం. ఆధునిక విద్యతో పాటు భారతీయ సంస్కృతి, సనాతన ధర్మం, నైతిక విలువలను చిన్నారులకు పరిచయం చేయాల్సిన అవసరం రోజురోజుకూ పెరుగుతోంది. ఈ దిశగా సామాజిక సంస్థలు చేపడుతున్న కార్యక్రమాలు భావితరాల నిర్మాణానికి దోహదపడుతున్నాయి.

కాప్రా డివిజన్ దుర్గానగర్ కాలనీలో కాప్రా భావ్‌సార్ క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం ఈ ఆలోచనకు ప్రతిబింబంగా నిలిచింది. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు ఉమేష్ జైతనే ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 250 మంది విద్యార్థులకు నోట్‌బుక్స్, స్కూల్ బ్యాగులు, స్టేషనరీ సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను కూడా తెలుసుకోవాలని సూచించారు. సనాతన ధర్మం మన జీవన విధానానికి మూలాధారమని, కుటుంబ బంధాలు, పెద్దల పట్ల గౌరవం, సమాజం పట్ల బాధ్యత వంటి విలువలను చిన్ననాటి నుంచే అలవర్చుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో చిన్నారులు, పెద్దలు కలిసి భగవద్గీత పారాయణం చేయడం విశేషంగా నిలిచింది. సాంకేతికత ప్రభావం పెరుగుతున్న ప్రస్తుత తరుణంలో పిల్లలకు సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడం అవసరమనే సందేశం ఈ కార్యక్రమం ద్వారా ప్రతిధ్వనించింది. విద్యా సామగ్రి పంపిణీ కేవలం సహాయ కార్యక్రమం మాత్రమే కాకుండా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే ప్రయత్నమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఈ సహాయం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సమాజ సేవలో భాగంగా ప్రతి ఏడాది విద్యార్థులకు అండగా నిలుస్తున్న క్షత్రియ సమాజ్ సేవలను ఎమ్మెల్యే అభినందించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించడంతో పాటు మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.

విద్య,విలువలు, సంస్కృతి, సేవ అనే నాలుగు అంశాలను ఒకే వేదికపై ఆవిష్కరించిన ఈ కార్యక్రమం స్థానికంగా ప్రశంసలు అందుకుంది. చదువుకు చేయూతనిస్తూ, సంస్కారానికి బాటలు వేస్తున్న ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కిషోర్ తాండ్లే, నర్సింగ్‌రావు గోజే, విజయ్ పరాంకర్, అశ్విని అమర్‌నాథ్, మధు, సత్యనారాయణ, నవీన్ గౌడ్, బద్రుద్దీన్, పిల్లి సాయిరామ్, కార్యవర్గ సభ్యులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విశాఖలో కార్డేలియా క్రూయిజ్ విహారం

విశాఖపట్టణం. జూన్ 10 పర్యాటకులకు పండగ లాంటి వార్త. విశాఖలో కార్డేలియా క్రూయిజ్ విహారానికి సిద్ధమైంది. జూన్ 22 నుంచి జూలై 15వ తేదీ వరకూ సముద్రంలో విహరించే అవకాశం మీ ముందు ఉంది. ఈ వివరాలను ఏపీ టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ వెల్లడించింది. ఇక ఈసారి విశాఖ నుంచి చెన్నైకు నాలుగుసార్లు, చెన్నై నుంచి విశాఖకు నాలుగుసార్లు కార్డేలియా క్రూయిజ్ షిప్ విహరించనుంది. తెల్లారి లేచింది మొదలు ఉరుకుల పరుగుల జీవితం.. ఈ కాంక్రీట్ జంగిల్‌లో మనిషన్నవాడు కాస్తా మెషీన్‌గా మారిపోతున్నాడు. రూపాయి వెంట పరుగులతో లైఫ్ స్టైల్ మారి.. అసలైన జీవితాన్ని మర్చిపోతున్నాడు. ఉన్నది ఒకటే జిందగీనని మరిచి.. ప్రతిక్షణాన్ని ఆస్వాదించాలనే విషయాన్ని విస్మరిస్తున్నాడు. మీరు కూడా ఇలాంటి రొటీన్ బోరింగ్ లైఫ్ స్టైయిల్‌తో అలసి పోయారా.. వెనక్కి తిరిగి చూస్తే ఉద్యోగం, జీతం తప్ప జీవితం లేదని భావిస్తున్నారా.. అలాంటి వారికో అద్భుత అవకాశం.. రోజువారీ పనులను పక్కనబెట్టి, సరదాగా విహరించాలనుకునేవారికి మంచి ఛాన్స్. విలాసవంతమైన భారీ క్రూయిజ్ షిప్‌లో సముద్రంలో విహరించే అవకాశం ఇప్పుడు మీముందు ఉంది. విశాఖపట్నంలో కార్డేలియా క్రూయిజ్ షిప్ విహారం ఈ నెల నుంచి మొదలుకానుంది. ఈ విషయాన్ని ఏపీ టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.విజయమోహన్ వెల్లడించారు. ఏపీ టూర్స్ అండ్ ట్రావెల్స్ అధ్యక్షుడు.. కార్డేలియా క్రూయిజ్ షిప్ విహారం వివరాలను వెల్లడించారు. జూన్ 22 నుంచి జులై 15 వరకూ ఈ అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. జూన్ 22వ తేదీన కార్డేలియా క్రూయిజ్ చెన్నై నుంచి బయల్దేరుతుంది. జూన్ 24వ తేదీ విశాఖపట్నానికి చేరుకుంటుంది. ఇక ఈ సంవత్సరం విశాఖపట్నం నుంచి చెన్నైకు నాలుగు సార్లు, చెన్నై నుంచి విశాఖకు నాలుగుసార్లు ప్రయాణించనుంది కార్డేలియా క్రూయిజ్ షిప్. ఈ క్రూయిజ్ షిప్ టూర్ కోసం ఎంత ఛార్జీలను వసూలు చేస్తారనే వివరాలను టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ వెల్లడించింది. ఈ భారీ నౌకలో ఇద్దరు, రెండు రాత్రుళ్లు ప్రయాణించేందుకు రూ.48 వేల వరకూ ఖర్చు అవుతుందని తెలిపారు. అలాగే మూడు రాత్రులు ప్రయాణించేందుకు ఇద్దరికి రూ.70 వేలు ఖర్చు అవుతుందని వివరించారు.

# పట్లూరు గ్రామంలో బడిబాట కార్యక్రమం పాల్గొన్న గ్రామ సర్పంచ్ పరుశరామ్




**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి జూన్ 10(ప్రజా బలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలంపట్లూరుగ్రామపంచాయతీ పరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గ్రామంలోని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలనే లక్ష్యంతో గ్రామంలో ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పరుశరామ్ , ఉప సర్పంచ్ అఖిల్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ఏ. వేదవ్రత్ , ఉపాధ్యాయ బృందం, గ్రామ యువకులు, నాయకులు మరియు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోటు పుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకం, ఉదయపు అల్పాహార కార్యక్రమం వంటి సౌకర్యాల గురించి తల్లిదండ్రులకు వివరించారు. అలాగే పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం బోధన అందుబాటులో ఉందని తెలియజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీ పరుశరామ్ గారు మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి విద్యార్థి నాణ్యమైన విద్యను పొందేందుకు ప్రభుత్వ పాఠశాలలో చేరాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ బడిబాట కార్యక్రమం గ్రామ ప్రజల నుండి మంచి స్పందన పొందింది. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్ శ్రేయస్సు కోసం అందరూ సహకరించాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు కోరారు.

# గంజాయి నిర్మూలించాలననే ఉద్దేశంతో కొత్త ప్రయోగాన్ని ప్రయోగించిన ములుగు జిల్లా ఎస్పీ




**ప్రజాబలం ప్రతినిధి ములుగు జూన్ 10** సూపర్డెంట్ కార్యాలయం ములుగు జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామ్నాథ్. ఐపీఎస్ ములుగులో కొత్త ప్రయోగాన్ని ప్రవేశపెట్టాడు ముఖ్యంగా యువత చెడు మార్గాలలో ప్రయాణిస్తున్నారని ఉద్దేశంతో యువతకు చెడు అలవాట్లకు లోను కాకుండా ఉండాలని దేశంతో గంజాయి విక్రయించే వారి సమాచారం తెలియజేస్తే 5116 బహుమతిగా నగతు రూపాయలు అందజేస్తామని వారి సమాచారం గోప్యంగా ఉంచుతామని ఎస్పీ ప్రకటన చేశారు

ఈ కాలంలో యువత చెడు మార్గాలకు మందు గంజాయికి అలవాటు పడి నూరేళ్ల జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని వారు మరల కొత్త జీవితాన్ని ప్రసాదించాలనే కోణంలో పోలీస్ అధికారులు తల్లిదండ్రులు బిడ్డలపై ప్రేమను చంపుకోలేక ఇలాంటి కార్యక్రమాలు చేయవలసిన పరిస్థితి ములుగు జిల్లాలో కనబడుతుంది

ముఖ్యంగా చదువుకున్న యువత 14 సంవత్సరాల నుంచి 30 సంవత్సరాల వరకు వారి ఇష్టానుసారంగా వారికి నచ్చిన విధంగా జీవితాన్ని అలవాటు చేసుకుని చెడు మార్గాలకు లోన్ అవుతున్నారు తల్లిదండ్రులు పలుమార్లు వాళ్ల జీవితం గురించి తెలియజేసిన ఇటు తల్లిదండ్రుల పట్ల పోలీసు అధికారుల పట్ల భయం లేకుండా నిరంతరం మిత్రులతో కలిసి ధూమపానాలు గంజాయి సేవిస్తూ అడ్డదారులు తొక్కుతున్నారని అలాంటి వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలివేయమని వారిపై చట్టరీత్యా కేసు నమోదు చేస్తామని వారు అన్నారు

పిల్లల తల్లిదండ్రులు విద్యార్థుల భవిష్యత్తును ఆలోచించి వారి గురించి ఎప్పుడు ఏం చేస్తున్నారు ఏక్కడికి వెళ్తున్నారు ఎలాంటి చెడు పనులు చేస్తున్నారు నిఘా ఏర్పాటు చేసుకొని పిల్లలను సక్రమమైన మార్గంలో నడిచే విధంగా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అన్నారు

పిల్లల భవిష్యత్తు నాశనమైన తర్వాత తల్లిదండ్రులు బాధలు పడిన ఫలితం లేదని వారు అన్నారు

# ఖేతీ బచావో అభియాన్‌లో రైతులకు అవగాహన



**జహీరాబాద్, జూన్ 10 ప్రజా బలం ప్రతినిధి:** కేంద్ర వ్యవసాయ , రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జూన్ 1 నుండి 30 వరకు నిర్వహిస్తున్న ఖేతీ బచావో అభియాన్ కార్యక్రమంలో డీడీఎస్ కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే), మెదక్-1 ఆధ్వర్యంలో జహీరాబాద్ మండలంలోని కాశింపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో రైతు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా డీడీఎస్-కేవీకే వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త డా. సాయి ప్రియాంక పగడాల మాట్లాడుతూ శాస్త్రీయ పద్ధతిలో మట్టి నమూనాల సేకరణ, నేల పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం, ఎల్-నినో ప్రభావం నేపథ్యంలో ఖరీఫ్ పంటల ప్రణాళిక, అంతర పంటలు, పంటల మార్పిడి, సీడ్ బాల్ పద్ధతి మరియు పంటల వైవిధ్యీకరణపై రైతులకు అవగాహన కల్పించారు.కేవీకే ఫామ్ మేనేజర్ శ్రీ పి. శ్రీకాంత్ సూక్ష్మజీవ ద్రావణాలు, ద్రవ ఎరువులు మరియు సమీకృత పోషక యాజమాన్య పద్ధతుల ప్రాముఖ్యతను వివరించారు. వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీ రాజు రైతు రిజిస్ట్రీ, ఎరువుల బుకింగ్ విధానం మరియు వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న కార్యక్రమాలపై రైతులకు సమాచారం అందించారు.కార్యక్రమంలో రైతులు ఎదుర్కొంటున్న నేల సార సమస్యలు, సాగు వ్యయాల పెరుగుదల, ఇన్‌పుట్ నిర్వహణ మరియు మార్కెటింగ్ అంశాలపై చర్చించారు. గ్రామంలో మట్టి నమూనాలు సేకరించి డీడీఎస్-కేవీకే ద్వారా సాయిల్ హెల్త్ కార్డులు అందించాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీ బి. రవి, పంచాయతీ కార్యదర్శి శ్రీ మక్సూద్, ఏఈఓ శ్రీ రాజు, రైతులు, గ్రామస్థులు మరియు మల్లారెడ్డి విశ్వవిద్యాలయం వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ఎదుట సిపిఐ ధర్నా

మేడ్చల్ కలెక్టరేట్ ఎదుట సీపీఐ నేతలు ధర్నా నిర్వహించారు. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాలు పూర్తయినా సామాన్య ప్రజల సమస్యలు పరిష్కారం కాలేదని విమర్శించారు. పెరుగుతున్న ధరల భారం కారణంగా మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇండ్లలో వేగం పెంచాలి :: జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూన్ 10** కలెక్టరేట్ బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులతో ఉపాధి హామీ పథకం, వీవో భవనాల నిర్మాణ పురోగతి, ఇందిరమ్మ ఇండ్లు, ప్లాంటేషన్, సామాజిక భద్రతా పెన్షన్లు, ఇందిరా మహిళా శక్తి కేంద్రం, పెట్రోల్ బంక్ ఏర్పాటు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్య గణనీయంగా పెంచి, ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.వీవో భవనాల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి, యుద్ధ ప్రాతిపదికన నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేసేలా చూడాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందిస్తూ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, ప్రతి దశలో పురోగతి సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని చేపడుతున్న మొక్కల నాటే కార్యక్రమంలో నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా చేరుకోవాలని ఆదేశించారు. నాటిన మొక్కల సంరక్షణపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. జిల్లాలో అమలవుతున్న వివిధ కేటగిరీల సామాజిక భద్రతా పెన్షన్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో అందిన పెన్షన్ దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి అర్హులైన వారి ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సూచించారు.

జిల్లా ఇందిరా మహిళా శక్తి కేంద్రం భవనం ప్రారంభోత్సవానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయనున్న పెట్రోల్ బంక్‌కు సంబంధించి అవసరమైన అన్ని అనుమతులు త్వరితగతిన పొందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మిర్చి--పసుపు ప్రాసెసింగ్ యూనిట్, ఇప్పపూల లడ్డు తయారీ యూనిట్ కార్యకలాపాలు, ఉత్పత్తుల క్రయవిక్రయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గిరిజన మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులకు విస్తృత ప్రచారం కల్పించి, మార్కెట్ అవకాశాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్థానిక ఉత్పత్తులకు బ్రాండింగ్, ప్యాకేజింగ్, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించి ఆదాయాన్ని పెంచే దిశగా కృషి చేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు,డీఆర్‌డీఏ పిడి చంద్రశేఖర్, అదనపు పీడి శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ఏటూరునాగారం కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ నమస్కారాలు

**కిసాన్ మేళాకు విచ్చేస్తున్న మంత్రులు" గౌరవ" పెద్దలు దనసరి సీతక్క మరియు "గౌరవ" పెద్దలు తుమ్మల నాగేశ్వర్ రావు పర్యటనను విజయవంతం చేయాలని కోరుతూ.**

**ములుగు జిల్లా ప్రజా బలం ప్రతినిధి** : 11.06.2026 గురువారం అనగా రేపు ఉదయం 09:00 గంటలకు గోవిందరావుపేట మండల కేంద్రంలోని సోమలగడ్డ క్రాస్ రోడ్ ఎదుట ఉన్న పి.ఎస్.ఆర్. గార్డెన్స్ యందు ములుగు జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతుల కొరకు కిసాన్ మేళా నిర్వహించబడును. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖా మాత్యులు శ్రీ తుమ్మల నాగేశ్వర్ రావు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి పారుదల, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖా మాత్యులు శ్రీమతి గౌరవ డాక్టర్ దనసరి అనసూయ సీతక్క విచ్చేస్తున్నారు. కావున ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచ్ లు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు రైతులు భారీ సంఖ్యలో హాజరయి మంత్రులకు ఘన స్వాగతం పలకాలని కోరుతూ.



మీ చిటమట రఘు
కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు
ఏటూరునాగారం

# గంజాయి నిర్మూలనలో ప్రజల సహకారం అవసరం : పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి



**పెద్దపల్లి, జూన్ 10, ప్రజాబలం ప్రతినిధి :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్‌లో గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలకు బానిసలైన వారిలో మార్పు తీసుకురావడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డి-అడిక్షన్ సెంటర్‌ను పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి సందర్శించారు.గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డి-అడిక్షన్ సెంటర్‌లో చికిత్స పొందుతున్న యువకులతో డీసీపీ మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి,చికిత్స విధానం గురించి వివరాలు తెలుసుకున్నారు.



ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, మత్తు పదార్థాలకు బానిసలైన వారిని గుర్తించి నార్కోటిక్ పరీక్షలు నిర్వహిస్తున్నామని, పరీక్షల్లో పాజిటివ్‌గా తేలిన వారిని న్యాయస్థానం ఆదేశాల మేరకు 15 రోజుల పాటు డి-అడిక్షన్ సెంటర్‌కు పంపిస్తున్నామని తెలిపారు. అక్కడ వారికి వైద్య చికిత్సతో పాటు మానసికంగా మార్పు తీసుకురావడానికి ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. గంజాయి సరఫరా చేసే వారిపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, అలాగే గంజాయి సేవించే వారిని గుర్తించి వారిని ఆ అలవాటు నుంచి దూరం చేస్తే సరఫరా కూడా తగ్గే అవకాశముందని డీసీపీ అన్నారు.తల్లిదండ్రులు,పెద్దలు తమ పరిసరాల్లో ఎవరైనా గంజాయి విక్రయిస్తున్నా లేదా సేవిస్తున్నా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. పోలీసులు స్పందించి నిందితులపై కేసులు నమోదు చేసి నార్కోటిక్ పరీక్షలు నిర్వహిస్తారని, పాజిటివ్‌గా తేలిన వారిని డి-అడిక్షన్ సెంటర్లకు పంపించి చికిత్స అందిస్తామని తెలిపారు. నిపుణులైన వైద్యుల సహాయంతో మత్తు బారిన పడిన వ్యక్తులు తిరిగి సాధారణ జీవితంలోకి వచ్చే అవకాశం ఉందని, డ్రగ్స్ రహిత పెద్దపల్లి జిల్లాను నిర్మించడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని డీసీపీ రామ్ రెడ్డి కోరారు. ఈగల్ డైరెక్టర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, నార్కోటిక్ పెద్దపల్లి ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు,వైద్య అధికారులు,సిబ్బంది, గంజాయికి బానిసై డి-అడిక్షన్ సెంటర్‌లో చికిత్స పొందుతున్న వారితో కలిసి గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా మొక్కలు నాటారు.

# పేద విద్యార్థుల భవిష్యత్తును మార్చేది విద్యే: మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**తిప్పర్తిలో రూ.6 కోట్లతో నూతన కళాశాల భవన నిర్మాణం చదువు ఒక్కటే కుటుంబాల భవిష్యత్తును మార్చగలదని, ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించాలని మంత్రి పిలుపు.**



జూలై 1న 100 డబుల్ బెడ్‌రూం ఇళ్ల గృహప్రవేశాలు.. ప్రతి లబ్ధిదారునికి రూ.25 వేల ఆర్థిక సహాయం అందజేస్తానని మంత్రి హామీ.

మహిళల ఆర్థిక సాధికారత కోసం స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో రైస్ మిల్లుల ఏర్పాటు దిశగా చర్యలు.

వడ్డీలేని రుణాలకు రూ.500 కోట్లు విడుదల చేసి మహిళా సంఘాలకు అండగా నిలుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.

తిప్పర్తి అభివృద్ధిలో భాగంగా అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ కాంస్య విగ్రహాలతో మండల కేంద్రానికి కొత్త అందాలు.



"పిల్లలకు చదువు చెప్పించడం కంటే గొప్ప సేవ లేదు" --- తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పిలుపు.

చదువు జీవితాలను మారుస్తుందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలోని మూడున్నర లక్షల మంది ఇంటర్ విద్యార్థులకు ఈ అకాడమిక్ విద్యా సంవత్సరం నుండే ఉదయం అల్పాహారంతో పాటు, మధ్యాహ్న భోజనం అందించనున్నట్లు వెల్లడించారు.

బుధవారం ఆయన నల్గొండ జిల్లా, తిప్పర్తి మండల కేంద్రంలో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు. జూలై 1న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో అన్ని వసతులు కల్పించాలని, ఎక్కడైనా చిన్న చిన్న మరమ్మతులు ఉంటే వాటిని కూడా పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అంతేకాక 6 కోట్ల రూపాయలతో తిప్పర్తి మండల కేంద్రంలో మంజూరైన జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులను తనిఖీ చేశారు.

అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ గత సంవత్సరం జిల్లాలోని తిప్పర్తి, కనగల్ మండలాలలో ఒక్కొక్కటి 6 కోట్ల రూపాయలతో అధునాతన సౌకర్యాలు కల్పించేలా జూనియర్ కళాశాల భవనాలను మంజూరు చేయడం జరిగిందని, పూర్తి నాణ్యతతో ఈ భవనాలను నిర్మించి నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని,పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని, చదువు జీవితాలను మారుస్తుందని,విద్యాభివృద్ధిలో భాగంగా నల్గొండ జిల్లా కేంద్రంలో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయాన్ని తీసుకురావడమే కాకుండా, బీఫార్మసీ, లా కోర్సులను తీసుకురావడం జరిగిందన్నారు.తిప్పర్తి జూనియర్ కళాశాల భవన నిర్మాణాన్ని 6 నెలల్లో పూర్తి చేయాలని ఆయన అధికారులను, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం మూడు లక్షల 50 వేల మంది ఇంటర్ విద్యార్థులకు అల్పాహారంతో పాటు భోజనాన్ని ఈ విద్యా సంవత్సరం నుండి ఇవ్వనున్నదని అందువల్ల విద్యార్థులు ఎక్కడికి వెళ్ళనవసరం లేకుండా ఉన్నచోటనే ఉన్నత విద్యను అభ్యసించవచ్చని తెలిపారు.

భవిష్యత్తులో ఇంటర్ కళాశాలలో కంప్యూటర్ విద్యతోపాటు, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అందించనున్నామని, ప్రతీక్ ఫౌండేషన్ సహకారంతో బొట్టుగూడా ప్రతీక్ పాఠశాలలో ఏ ఐ అందిస్తున్నట్లు తెలిపారు. తిప్పర్తి మండల కేంద్రంలో నిర్మించిన 100 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను జూలై 1 నాటికి అన్ని వసతులతో పూర్తిచేసి గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని, అన్ని ఒకేరోజు ప్రారంభించే విధంగా తీసుకోవాలని అధికారుల ఆదేశించామని, అంతేగాక తన వంతుగా ఒక్కో ఇంటికి 25వేల రూపాయలను గృహప్రవేశాల సందర్భంగా లబ్ధిదారులకు ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. అలాగే నల్గొండ పట్టణంలో కలెక్టర్ కార్యాలయం వెనక నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తిప్పర్తి మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఏర్పాటు చేశామని, మహిళల అభివృద్ధిలో భాగంగా స్వయం సహాయక మహిళలకు ప్రతి మండలంలో రైస్ మిల్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని, మహిళలు ఆర్థికంగా పైకి వస్తే కుటుంబానికి తోడుగా ఉంటారని అన్నారు.

ఇటీవలే రాష్ట్రంలో మహిళా స్వయం సహాయక సంఘాలకు 500 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు 10 తర్వాత ఎట్టి పరిస్థితులలో చదువును ఆపరాదని ఆయన కోరారు. చదువుకుంటే టెక్నికల్ కోర్సుల ద్వారా ఉద్యోగాలు పొందవచ్చని దీన్ని దృష్టిలో ఉంచుకొని నల్గొండలో న్యాక్, సెట్విన్ సంస్థలు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు.

జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్, ఆర్ అండ్ బి ఎస్ ఈ శ్రీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, సంపత్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ )టి వై జె ఎఫ్ )ఆధ్వర్యంలో జరగనున్న కార్యక్రమానికి ఆహ్వానం పలికిన నాయకులు



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 10 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** టి వై జె ఎఫ్, ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీ ఆదివారం జరగనున్న ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన కార్యక్రమం కొనసాగుతుంది, ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు, ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జగత్ కృష్ణ, కలిసి అందోల్ జోగిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ చిట్టిబాబును మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా జూన్ 14న సంగారెడ్డి బైపాస్ రోడ్ లోని, నేటివ్ ఇండియా టీవీ ఛానల్ కార్యాలయంలో, నిర్వహించనున్న ఆత్మీయ సమ్మేళనఓ ఐడి కార్డుల పంపిణీ కార్యక్రమానికి, హాజరై, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, కోరుతూ ఆహ్వాన పత్రిక అందజేశారు

# ముఖ్యమంత్రి వచ్చాడు..వెళ్ళాడు ఉప్పల్ ప్రజలకు ఒరిగింది శూన్యం

**ప్రభుత్వం పై నిప్పులు చెరిగిన ఉప్పల్ మాజీ శాసన సభ్యుడు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ఉప్పల్ రింగ్ రోడ్ లో భారీ ధర్నా**



హైద్రాబాద్ జూన్ 10 : ముఖ్యమంత్రి వచ్చాడు..వెళ్ళాడుకానీ ఉప్పల్ ప్రజలకు ఒరిగింది మాత్రం శూన్యం అని ప్రభుత్వం పై నిప్పులు చెరిగిన ఉప్పల్ మాజీ శాసన సభ్యుడు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ అన్నారు.ఉప్పల్ ప్రాంత ప్రజల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉప్పల్ రింగ్ రోడ్ లో భారీ ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ

ఇటీవల ముఖ్యమంత్రి ఉప్పల్‌కు వచ్చి వెళ్లారు. గతంలో ఈ ప్రాంతానికి పార్లమెంట్ సభ్యుడిగా కూడా ప్రాతినిధ్యం వహించిన ఆయన, ముఖ్యమంత్రిగా ఉప్పల్‌కు వస్తున్న నేపథ్యంలో ఈ ప్రాంత ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలకు పరిష్కారాలు లభిస్తాయని, అభివృద్ధి పనులకు నిధులు ప్రకటిస్తారని, ఉప్పల్‌కు కొన్ని కీలక వరాలు అందిస్తారని భావించారు. కానీ ముఖ్యమంత్రి పర్యటన ముగిసిన తర్వాత ఉప్పల్ నియోజకవర్గానికి ఒరిగిందేమిటనే ప్రశ్నకు సమాధానం లేకుండా పోయింది. ప్రజల ఆశలను కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి నిరాశపరిచిందన్నారు.

ఉప్పల్ ప్రాంత ప్రజలు దశాబ్దాలుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల కోసం పోరాటం చేస్తున్నారు. అనేక ఉద్యమాలు, వినతిపత్రాలు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ అంశాన్ని నిర్లక్ష్యం చేసింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రెండు సంవత్సరాల పాలన పూర్తవుతున్నా ఉప్పల్‌కు ప్రభుత్వ జూనియర్ కళాశాలను ప్రకటించకపోవడం తీవ్ర నిరాశ కలిగిస్తోంది. ముఖ్యమంత్రి స్వయంగా ఈ ప్రాంతానికి వచ్చినా ఈ అత్యంత కీలకమైన విద్యా అవసరంపై ఎలాంటి హామీ ఇవ్వకపోవడం యువత, విద్యార్థుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోందని దుయ్యబట్టారు.

అదేవిధంగా ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇప్పటికీ అద్దె భవనాల్లో, పరిమిత వసతులతో కొనసాగుతోంది. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా కొత్త భవనాల నిర్మాణానికి నిధులు ప్రకటిస్తారని, భూమి కేటాయిస్తారని, కనీసం శంకుస్థాపన అయినా చేస్తారని విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు ఆశించారు. కానీ ఆ దిశగా ఎలాంటి ప్రకటన లేకపోవడం బాధాకరం. విద్యారంగ అభివృద్ధిపై ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తే ఉప్పల్ డిగ్రీ కళాశాలకు శాశ్వత భవనం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు.

ఉప్పల్ నియోజకవర్గం లక్షలాది మంది ప్రజలు నివసిస్తున్న, వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం. ఇక్కడి ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆధునిక బస్ టెర్మినల్ ఏర్పాటు చేయాలని చాలా కాలంగా ప్రజలు కోరుతున్నారు. గతంలో ఈ ప్రాంతానికి ఎంపీగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి, ఇప్పుడు ముఖ్యమంత్రిగా వచ్చిన సందర్భంలో అయినా బస్ టెర్మినల్‌కు నిధులు ప్రకటిస్తారని ఆశించాం. కానీ ఆ అంశంపై కూడా ప్రభుత్వం ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. ప్రజా రవాణా సౌకర్యాల విస్తరణ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.

చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఉప్పల్ బాగాయత్ భూముల సమస్య కూడా ఇప్పటికీ పూర్తిస్థాయిలో పరిష్కారం కాలేదు. భూ యజమానులు ఎన్నో సంవత్సరాలుగా పోరాటాలు చేయడంతో కొంత పురోగతి సాధించినప్పటికీ, అక్కడ మౌలిక వసతుల కల్పన, రహదారులు, డ్రైనేజీ, శ్మశాన వాటికలు, ఇతర ప్రజా సదుపాయాల ఏర్పాటులో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైంది. అదే నిర్లక్ష్య ధోరణిని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగిస్తోంది. ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించకుండా కాలయాపన చేయడం సరైన విధానం కాదు.

ఉప్పల్ బాగాయత్ ప్రాంత ప్రజల హక్కులను పరిరక్షించాల్సిన ప్రభుత్వాలు, వారి సమస్యలను పరిష్కరించాల్సిన నాయకులు ప్రజల ఆకాంక్షలను పక్కనబెట్టి వ్యవహరిస్తున్నారు. భూములకు సంబంధించిన అంశాల్లో స్పష్టత లేకపోవడం, అభివృద్ధి పనులు ముందుకు సాగకపోవడం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# ఘనపూర్ 57 సర్వే నంబర్లు మట్టి అమ్ముతున్న సర్పంచ్, ఆపేయాలని ఎమ్మార్వో కు, ఎస్ ఐ కి,పిటిషన్ ఇచ్చిన గ్రామ ప్రజలు





**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 10 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం ఘనపూర్ గ్రామంలో 57 సర్వే నంబర్లో గల మట్టిని పట్లూర్ ఫామ్హౌస్ యజమానికి రోడ్డు వేయడానికి ఘనపూర్ 57 సర్వే నంబర్లు గల భూమి నుండి మట్టి తీసి అమ్మ వేయడం జరుగుతుందని గ్రామ ప్రజలు సర్పంచ్ గారిని సంప్రదించగా నా ఇష్టం వచ్చిన వారికి అమ్ముకుంటాను అని తెలుపగా వెంటనే స్పందించిన గ్రామ ప్రజలు మర్పల్లి మండల తాసిల్దార్ గారికి పిటిషన్ ఇవ్వడం జరిగింది మరియు మర్పల్లి సబ్ ఇన్స్పెక్టర్ గారికి పిటిషన్ ఇవ్వడం జరిగింది కావున గ్రామ ప్రజలకు ఇవ్వడానికి నిరాకరించిన సర్పంచ్ వేరే గ్రామాల వారికి మట్టి విక్రయిస్తున్నారు కాబట్టి గ్రామ ప్రజల ఆవేదన అర్థం చేసుకుని జెసిబి ట్రాక్టర్ ఓనర్లకు చట్టపరమైన నిబంధన చర్యలు తీసుకోవాలనిఎమ్మార్వో పురుషోత్తం, మరియు సబ్ ఇన్స్పెక్టర్ రవుఫ్, లకు పిటిషన్ ఇవ్వడం జరిగింది కావున ఇటు పిటిషన్ పై చట్టపరమైన యాక్షన్ తీసుకోగలరని గ్రామ ప్రజలు అధికారులకు పిటిషన్ ద్వారా తెలియపరచడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో నాగయ్య, సంగమేష్, పిచ్చయ్య, రాజు, రామచంద్రయ్య, శివయ్య, సంతోష్, సందీప్, సుదర్శన్, సర్వర్, అధికారులకు పిటిషన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు

# రాష్ట్రపతి నిలయం అందాలకు ముగ్ధులైన గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా దంపతులు - గవర్నర్ గా బాధ్యతలు చేపట్టాక తొలిసారి సందర్శన



హైదరాబాద్, జూన్ 10, 2026: చరిత్ర, సంస్కృతి, ప్రకృతి సోయగాల సమ్మేళనంగా నిలిచిన బొల్లారంలోని రాష్ట్రపతి నిలయాన్ని రాష్ట్ర గవర్నర్ శ్రీ శివప్రతాప్ శుక్లా, ఆయన సతీమణి శ్రీమతి జానకి శుక్లా బుధవారం సాయంత్రం సందర్శించారు.

తెలంగాణ గవర్నర్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి శ్రీ శివప్రతాప్, వారి సతీమణితో కలిసి రాష్ట్రపతి నిలయాన్ని సందర్శించారు.

విశాలమైన పచ్చిక బయళ్లు, అపురూపమైన ఉద్యానవనాలు, కళాత్మక నిర్మాణాలు, చారిత్రక విశేషాలతో కూడిన ప్రదేశాలను తిలకించిన గవర్నర్ దంపతులు రాష్ట్రపతి నిలయం అందాలకు ముగ్ధులయ్యారు.

సందర్శన సందర్భంగా ప్రధాన భవనంలోని ప్రెసిడెంట్ వింగ్, హెర్బల్ గార్డెన్, చారిత్రాత్మక జెండా స్తంభం ప్రతిరూపం, జై హింద్ స్టెప్ వెల్, చెరియల్ ఆర్ట్ టన్నెల్, మ్యూజికల్ ఫౌంటెన్, నక్షత్ర గార్డెన్, రాక్ గార్డెన్, మేజ్ గార్డెన్‌లను వారు ఆసక్తిగా పరిశీలించారు. అలాగే రాతి శిలలపై చెక్కిన కళాఖండాలు, మహనీయుల జీవిత విశేషాలను ప్రతిబింబించే ఆర్ట్ గ్యాలరీ, ప్రకృతి ఒడిలో విరాజిల్లుతున్న వివిధ నిర్మాణాలు వారిని విశేషంగా ఆకట్టుకున్నాయి.

రాష్ట్రపతి నిలయం మేనేజర్ శ్రీమతి కె. రజనీ ప్రియ గవర్నర్ దంపతులకు వివిధ ప్రదేశాలను చూపిస్తూ వాటి చారిత్రక, సాంస్కృతిక, పర్యావరణ ప్రాధాన్యాన్ని వివరించారు. ప్రతి విభాగాన్ని ఆసక్తిగా పరిశీలించిన గవర్నర్ దంపతులు రాష్ట్రపతి నిలయం నిర్వహణ, అభివృద్ధి, పరిరక్షణ చర్యలను అభినందించారు.

సందర్శనలో గవర్నర్ వెంట గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. దాన కిషోర్, సంయుక్త కార్యదర్శి శ్రీ కె. శశికిరణాచారి ఉన్నారు.

## తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సమావేశం



**ములుగు జిల్లా ప్రజలను ప్రతినిధి జూన్ 10** ములుగు99 రోజుల కార్యాచరణ ప్రణాళిక "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" లో భాగంగా, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి రైస్ మిల్లర్ అసోసియేషన్ కాటన్ అసోసియేషన్

సంయుక్త సమావేశానికి ముఖ్య అతిథిగా కాలుష్య నియంత్రణ మండలి అధికారి శ్రీమతి వి. అరుణ దేవి, అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ సైంటిస్ట్ ఒ నోడల్ అధికారి, సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్ (ఎస్ యు పి ఎస్) నిషేధం గురించి వివరించారు. రోజువారీ జీవితంలో ఎస్ యు పి లకు పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలను స్వీకరించడం, ఎస్ డబ్ల్యు ఎం 2026 నిబంధనలు, సుస్థిర అభివృద్ధి కోసం సివిఆర్ ఒ సి ఎస్ ఆర్ అమలు, అలాగే 'జీరో లిక్విడ్ డిశ్చార్జ్' కోసం సాంకేతికతలను స్వీకరించడం గురించి తెలియజేశారు. సౌర శక్తి, వర్షపు నీటి సంరక్షణ, మొక్కల పెంపకం మరియు గ్రీన్ మోడలింగ్ టెక్నాలజీస్ వంటి సహజ వనరుల పరిరక్షణపై ఒక ఇంటరాక్టివ్ సెషన్ కూడా నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ( ఎండిఆర్ఎంఏ) అధ్యక్షులు శ్రీ ప్రవీణ్ కుమార్ బాదం, ములుగు జిల్లా సమావేశ మందిరంలో ఆతిథ్యమిచ్చారు.రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మరియు కాటన్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాల్గొన్నవారు కార్యక్రమంపై ఆసక్తి చూపించి, సెషన్‌లో చురుగ్గా చర్చలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి లేఖలు పంపిన నిమ్జ్ భూ బాధిత రైతులు

**జహీరాబాద్, జూన్ 10 ప్రజాబలం ప్రతినిధి:** జహీరాబాద్ నియోజకవర్గం లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిమ్జ్ లో తమ భూములు తీసుకోవద్దంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి లేఖలు పంపారు. జహీరాబాద్ పోస్ట్ ఆఫీస్ లో లేఖలను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రామచందర్ ఆధ్వర్యంలో స్పీడ్ పోస్ట్ చేసి రైతులు మాట్లాడారు.నిమ్జ్ ప్రాజెక్టులో ఎలుగోయి గ్రామంలో తొలి విడతలో 2000 ఎకరాలు సేకరించారని, రెండవ విడత లో 195 ఎకరాలకు నోటిఫికేషన్ విడుదల చేసి



భూములను సేకరిస్తున్నారన్నారు. రైతుల అనుమతి లేకుండా భూములను బలవంతంగా స్వాధీనం చేసుకోవడం అన్యాయం అన్నారు. గ్రామంలో రైతులు అనేక సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూములను తీసుకునే ముందు రైతుల అభిప్రాయాలను తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంటలు పండే సారవంతమైన భూములను పరిశ్రమలకు మళ్లించడం సరైంది కాదన్నారు. సమస్యను పరిష్కరించేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖలు రాసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతులు గోపాల్, యూనుస్, అంజన్న, కైరత్ అలీ, సంఘన్న, మునప్ప, శివన్న, నారాయణ, పెంటన్న, లక్ష్మి, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధి వినాయక ఆలయంలో ప్రధాని పేరు పై మాజీ ఎంపీ బీబీ పాటిల్ ప్రత్యేక పూజలు



**జహీరాబాద్, జూన్ 10 ప్రజాబలం ప్రతినిధి:** దేశ ప్రధాని నరేంద్ర మోడీ తన పదవీ కాలాన్ని 12 ఏళ్లు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా రేజింతల్ సిద్ధి వినాయక స్వామి ఆలయంలో మాజీ ఎంపీ బీబీ పాటిల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం రేజింతల్ ఆలయంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి తో కలిసి ప్రధాని నరేంద్ర మోడీ పేరుపై ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుంటూ ప్రధాని మోడీ ముందుకు వెళు_న్నారని, ప్రధానిగా 12 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం సంతోషకరమన్నారు. దేశ ప్రజలకు మరింత సేవ చేసుకునేందుకు భగవంతుడు ప్రధానికి ఆయురారోగ్యాలు



శక్తినిప్రసాదించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్నాథ్, మాజీ జెడ్పిటిసి శివాజీ పాటిల్, నాయకులు సుభాష్ రెడ్డి, పూల సంతోష్, గొల్ల భాస్కర్, మల్లేష్, సిద్ధపురం అరుణ్ కుమార్, నరేష్ పటేల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ గోల్కొండ జిల్లా



నేడు 10 జూన్ 2026 సందర్భంగా భారతదేశ ప్రధానమంత్రి, భారతీయ జనతా పార్టీ ప్రజాదరణ పొందిన నాయకులు శ్రీ నరేంద్ర మోదీ గారి ప్రధానమంత్రి పదవీకాలం 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, అలాగే భారతదేశ చరిత్రలో అత్యధిక కాలం సేవలందించిన ప్రధానమంత్రిగా నిలిచిన చారిత్రాత్మక ఘట్టాన్ని పురస్కరించుకుని, బీజేపీ గోల్కొండ జిల్లా ఆధ్వర్యంలో చార్మినార్‌లోని శ్రీ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు మరియు ప్రార్థనలు నిర్వహించారు.

ఈ సందర్భంగా మోదీ గారి ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు, అలాగే దేశాన్ని వికసిత భారత్ దిశగా ముందుకు నడిపించే నాయకత్వం మరింత కాలం కొనసాగాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ గోల్కొండ జిల్లా అధ్యక్షులు శ్రీ టి. ఉమా మహేందర్ గారు, శ్రీ చంద్రశేఖర్ గారు, శ్రీ శ్రీధర్ గారు, జిల్లా కమిటీ సభ్యులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ చారిత్రాత్మక సందర్భంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారికి బీజేపీ గోల్కొండ జిల్లా తరఫున హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ముంబై - హైదరాబాద్ బుల్లెట్ ట్రైన్ మార్గాన్ని మళ్ళించడం తగదు

## రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్షం నాయకులు



**జహీరాబాద్, జూన్ 10 ప్రజాబలం ప్రతినిధి:** ముంబై – హైదరాబాద్ బుల్లెట్ ట్రైన్ మార్గాన్ని జహీరాబాద్ మీదుగా కాకుండా వికారాబాద్ మీదుగా మార్చడం పట్ల జహీరాబాద్ అఖిలపక్ష నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలో బుధవారం ఎమ్మెల్యే మాణిక్ రావు, మాజీ ఎంపీ బీబీ పాటిల్ ఆధ్వర్యంలో అఖిలపక్ష రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార వర్ధక సంఘాలు, ఉద్యోగ ఉపాధ్యాయ విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జహీరాబాద్ ప్రాంతంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గుర్తించబడిన అనేక భారీ పరిశ్రమలు ఉన్నాయని, వీటితోపాటు నియోజకవర్గంలో నిమ్జ్ ప్రాజెక్టు ద్వారా 12 వేల ఐదు వందల ఎకరాల భూమిని సేకరించి అనేక భారీ పరిశ్రమలు రానుండడంతో పాటు, 2000 ఎకరాల్లో స్మార్ట్ సిటీ ఏర్పాటు అవుతుందన్నారు. ఈ ప్రాంతంలో రైతులు వేల ఎకరాల భూమిని త్యాగం చేశారని, ఈ ప్రాంతం రాష్ట్రానికి ఆర్థిక దిక్సూచిగా మారనున్న నేపథ్యంలో పారిశ్రామిక రంగానికి రవాణా సౌకర్యాలు ఎంత అవసరమన్నారు. బుల్లెట్ ట్రైన్ వంటి హై స్పీడ్ కనెక్టివిటీ జహీరాబాద్ కు రావడం వల్ల దేశ ఆర్థిక రాజధాని ముంబైతో వ్యాపార పారిశ్రామిక సంబంధాలు మరింత బలోపేతం అవుతాయన్నారు. పరిశ్రమల పురోగతికి ఎంతో కీలకమైన బుల్లెట్ ట్రైన్ ను జహీరాబాద్ నుండి వికారాబాద్ కు మళ్లించి డిపిఆర్ తయారు చేయడం సరైనది కాదన్నారు.హైదరాబాద్ వయ జహీరాబాద్ మీదుగా బుల్లెట్ ట్రైన్ వెళ్లేలా సమగ్ర నివేదిక డి పి ఆర్ రూపొందించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేనియెడల ఉద్యమాన్ని ఉధృతం చేసి ప్రత్యక్ష ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థల నాయకులు, వ్యాపార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పరిధిలోని ఎనిమిదో వార్డులో వార్డు సభ



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జూన్ 10**జమ్మికుంట మున్సిపల్ పరిధి లోని 8వ వార్డ్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా వార్డు సభ వార్డు కౌన్సిలర్ కోలుగూరి సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు. ప్రశాంత్ (దిలీప్)పాల్గొన్నారు. కౌన్సిలర్ సురేష్ మాట్లాడుతూ వార్డు లో ఎదురయ్యే సమస్యలను చైర్మన్ దృష్టి కి తీసుకువెళ్లారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందే విధంగా వార్డు ప్రజలకు పని చేస్తానని తెలియజేశారు. 8 వార్డులోని ప్రభుత్వ పల్లె దావఖానాలు మున్సిపల్ చైర్మన్ వార్డ్ కౌన్సిలర్ పల్లె దవఖాన డాక్టర్ మొక్కలు నాటారుఈ కార్యక్రమానికి వార్డు ఆఫీసర్ గజ్జెల క్రాంతి కుమార్, వార్డు అధ్యక్షులు శ్రీకాంత్, జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రమేష్ బాబు జమ్మికుంట విద్యుత్ ఏ ఈ ఏఎన్ఎంలు ప్రజా ప్రతినిధులు వార్డు ప్రజలు పాల్గొనడం జరిగింది.



## పెట్రోల్ డీజిల్ త్వరలో నిరసిస్తూ సిపి ఆధ్వర్యంలో ధర్నా




**ములుగు కలెక్టరేట్ ప్రజాబలం ప్రతినిధి** ఐ టి డి ఏబుధవారం జూన్ 10అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు పెరగకపోయినా ,పెట్రోల్,డీజిల్,గ్యాస్ పై, ధరలు పెంచడం కేంద్ర ప్రభుత్వం దివాళ కోరు విధానాలకు నిదర్శనం,

ఈరోజు కేంద్ర ప్రభుత్వం గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు పెంచినందున దానికి నిరసనగా సిపిఐ రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా,ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెంచిన ధరలను వెంటనే తగ్గించాలనే నినాదంతో ధర్నా నిర్వహించడం జరిగినది,కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఒక మాట ఎన్నికల తరువాత మరొక మాట అమలు చేస్తూ ఎన్నికల హామీలను విస్మరించి దేశం మొత్తం ప్రభుత్వ రంగ సంస్థలు ఆదానీ, అంబానీలకు కట్టబెట్టి దేశ సంపదను లూటీ చేస్తుంది అన్నారు, అందులో భాగంగా అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు ఏమాత్రం పెరుగక పోయినా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను ఒకే నెలలో మూడు సార్లు పెంచితే ధాని మూలాన మార్కెట్ లో ప్రతీ వస్తువు ధర పెరిగి బడుగు, బలహీన వర్గాల ప్రజలు కొనలేని పరస్తితులు ఉన్నందున పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని, డిమాండ్ చేసారు, అలాగే పెంచిన ఎరువులు,పురుగు మందులు, విత్తనాల ధరలు తగ్గించాలని డిమాండ్ చేసారు,

ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న వారు పాల్గొన్నవారు సిపిఐ ములుగు, వెంకటాపూర్, మల్లంపల్లి, గోవిందరావుపేట కార్యదర్శులు, ముత్యాల రాజు, బండి నర్సయ్య,ఇంజం కొమురయ్య,వడి సారయ్య,అయిలయ్య, ఏఐటీయూసీ కార్యధర్శులు గుంజె శ్రీనివాస్, పోలం కొండయ్య, కొక్కుల రాజేందర్, గుండ్రెడ్డి శ్రీనివాస్, మరియు కార్మికులు గున్నాల రాజకుమారి, జనగాం శోభ, మాలగాని కమలక్క, సంగు పోశమ్మ, పొన్నాల లలిత, భూక్యా రజిత, అజ్మీర కవిత, సరిత, అనూష, కమల,,గున్నాల లక్ష్మి, ఏ సుమలత, ఆసరి లక్ష్మి, కొత్త పూ,, కమల, నార్లగిరి సరిత, అనూష, మునిగాల రమ, చీకుర్తి ప్రమీల, బొచ్చు నరేష్, మారపాక రాకేష్, రొంటాల రమేష్, ఇనుముల సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు

## బేస్తవారిపేటలో విషాదం

## ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య!

బేస్తవారిపేట మార్కాపురం జిల్లా (మార్కాపురం డివిజన్) బేస్తవారిపేట పట్టణంలో ఒక విషాదకర ఘటన చోటుచేసుకుంది. పట్టణంలోని పాత స్టేట్ బ్యాంక్ ఎదురుగా ఉన్న ఓ ఇంట్లో సిందే మోష అనే వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. బుధవారం ఉదయం ఈ ఘటన వెలుగులోకి రావడంతో స్థానికంగా కలకలం రేగింది.ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులుస్థానికుల ద్వారా సమాచారం అందుకున్న బేస్తవారిపేట పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, ప్రాథమిక పరిశీలన జరిపారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com